మే 12, ప్రజాపాలన ప్రతినిధి:

జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాపాలన

NEWS IS RIGHT

Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*

https://prajapalana.com/epaper.php

చదవండి... చదివించండి... చందాదారులుగా చేరండి...
జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాపాలన
న్యూస్ ఈజ్ రైట్
6-2-29/3/12, 3వ అంతస్థు,
దౌలత్ ప్లాజా, లక్డీకాపూల్, హైదరాబాద్ - 004
వివరాలకు సంప్రదించండి : 8886022523

సంపుటి 12 సంచిక 236 విశాఖపట్నం | గురువారం 13 మే 2021 | 8 పేజీలు | వెల : 5.00

# కార్యాచరణ రూపొందించండి:జగన్



## ఉన్నత విద్యపై సీఎం జగన్ సమీక్ష

తాడేపల్లి ,మే 12, ప్రజాపాలన ప్రతినిధి: విద్య, వైద్య రంగాలకు ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తోందని, ఇందులో భాగంగా పెద్ద ఎత్తున నాడు-నేడు కార్యక్రమం కొనసాగుతోందని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. యూనివర్సిటీలలో అన్ని ప్రమాణాలు పెరగాలని, ఆమేరకు కార్యాచరణ రూపొందించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఉన్నత విద్యపై సీఎం జగన్ తన క్యాంపు కార్యాలయంలో బుధవారం సమీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... విద్యార్థులకు మేలు చేసేలా ప్రమాణాలు పెంచాలని, దేశంలో టాప్ టెన్‌లో రాష్ట్రంలోని యూనివర్సిటీలు నిలవాలని పేర్కొన్నారు. అదే విధంగా.. నేషనల్ ఇన్‌స్టిట్యూషనల్ ర్యాంకింగ్ ఫ్రేమ్‌వర్క్ (ఎన్ఐఆర్ఎఫ్)లో యూనివర్శిటీలను ఉన్నత స్థానానికి తీసుకెళ్లడంపై అధికారులతో చర్చించారు.

**కార్యాచరణ రూపొందించండి: సీఎం జగన్**

జేఎన్టీయూ రెండు యూనివర్సిటీలు (కాకినాడ, అనంతపురం), ఆంధ్రా యూనివర్సిటీ, ఎస్వీ యూనివర్సిటీ, పద్మావతి మహిళా యూనివర్సిటీతో పాటు, ట్రిపుల్ ఐటీలను ఇప్పుడున్న పరిస్థితి నుంచి మెరుగైన పరిస్థితిలోకి తీసుకువెళ్లడంపై కార్యాచరణ రూపొందించండి. ఆ మేరకు ప్రతిపాదనలు సిద్ధం చేసి ఎన్ని నిధులు అవసరమో చెప్పండి. కడపలో రానున్న ఆర్కిటెక్చర్ యూనివర్శిటీపైన కూడా ప్రత్యేక దృష్టి పెట్టండి. ఎన్ఐఆర్ఎఫ్ ర్యాంకింగ్‌లో ఏయూ ప్రస్తుతం 19వ స్థానంలోనూ, ఎస్వీ యూనివర్సిటీ 38వ స్థానంలోనూ ఉన్నాయి. రెండేళ్లలో వీటి స్థానాలు గణనీయంగా మెరుగుపడడానికి తీసుకోవాల్సిన చర్యలపై దృష్టి పెట్టండి.

**ప్రతిభావంతులను ఎంపిక చేయండి**

ఎన్ఐఆర్ఎఫ్ ర్యాంకింగ్‌లో ఉత్తమ స్థానాల్లో ఉన్న యూనివర్సిటీలలో పద్ధతులను అధ్యయనం చేయండి. మౌలిక సదుపాయాలు, బోధనా పద్ధతులు, బోధనా సిబ్బంది తదితర అంశాల్లో తీసుకోవాల్సిన పద్ధతులపై దృష్టి పెట్టండి. ప్రతిభ ఉన్న వారినే యూనివర్సిటీల్లో బోధనా సిబ్బందిగా నియమించాలి. ఇందుకు తగిన చర్యలు తీసుకోండి. రిక్రూట్‌మెంట్ కోసం పటిష్టమైన పద్ధతులను రూపొందించండి

**విదేశీ వర్సిటీలతో భాగస్వామ్యం**

విదేశాల్లోని అత్యుత్తమ యూనివర్సిటీల పద్ధతులను, విధానాలను కూడా అధ్యయనం చేసి వాటిని మన యూనిర్సిటీల్లోకి తీసుకొచ్చే ప్రయత్నం చేయాలి. వారి పాఠ్య ప్రణాళికలను ఇక్కడ అనుసంధానం చేసుకోవడంపైనా దృష్టి పెట్టాలి. బోధనతో పాటు, కోర్సులకు సంబంధించి విదేశీ వర్సిటీలతో భాగస్వామ్యం ఏర్పాటు చేసుకోండి.

**ట్రిపుల్ ఐటీలపైనా సీఎం సమీక్ష**

ట్రిపుల్ ఐటీల్లో ప్రస్తుతం 22,946 మంది విద్యార్థులు ఉన్నారు. శ్రీకాకుళం, ఒంగోలులో ట్రిపుల్ ఐటీల నిర్మాణాన్ని వీలైనంత త్వరగా పూర్తి చేయాలి. గత ప్రభుత్వ హయాంలో ట్రిపుల్ ఐటీలను పూర్తిగా నిర్లక్ష్యం చేశారు. ట్రిపుల్ ఐటీలకు సంబంధించి రూ.180 కోట్లకు పైగా నిధులను మళ్లించారు.

(మిగతా 2లో..)




## నా అక్కచెల్లమ్మలైన నర్సులందరికీ కృతజ్ఞతలు:జగన్

అమరావతి,మే 12, ప్రజాపాలన ప్రతినిధి: బుధవారం అంతర్జాతీయ నర్సుల దినోత్సవం సందర్భంగా ప్రపంచ వ్యాప్తంగా నిస్వార్థంగా సేవ చేస్తూ ప్రతి వారిని తమ సొంతవారిలా చూసే నర్సులకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కృతజతలు తెలియజేశారు. ఈమేరకు ట్విటర్ ద్వారా స్పందించారు. “ప్రపంచ వ్యాప్తంగా, ముఖ్యంగా ఏపీలో కరోనా మహమ్మారిని ఎదుర్కొంటూ ఎంతోమందికి నిస్వార్థంగా సేవలందిస్తున్నారు నా అక్క చెల్లమ్మలైన నర్సులు. వారందరికీ మనస్ఫూర్తిగా అభినందనలు, కృతజ్ఞతలు తెలియజేస్తున్నా.” అంటూ ట్వీట్ చేశారు.కరోనా అనగానే అల్లంత దూరం పారిపోయే కుటుంబ సభ్యులున్న నేటి రోజుల్లో కరోనా రక్కసి చేతిలో విలవిలలాడుతున్న వారికి నర్సులు అందిస్తున్న సేవలు ఎనలేనివి. మానవ సేవే మాధవ సేవ అంటారు. అలా మానవ సేవ ద్వారానే తమ జీవితాన్ని సార్థకం చేసుకుంటున్న వారు నర్సులు. అయిన వారు కూడా ముట్టుకోవటానికి ఇబ్బంది పడినా, ఏ మాత్రం సంబంధం లేని నర్సులు రోగులకు సేవలు అందిస్తున్నారు.



## ఏపీలో 9 ఆస్పత్రులపై క్రిమినల్ కేసులు

అమరావతి,మే 12, ప్రజాపాలన ప్రతినిధి: ఏపీలో 9 ఆస్పత్రులపై క్రిమినల్ కేసులు నమోదయ్యాయి. పలు ఆస్పత్రులపై విజిలెన్స్ అండ్ ఎన్ ఫోర్స్ మెంట్ సోదాలు చేసింది. పలు ఆస్పత్రుల్లో అవకతవకలను గుర్తించినట్లు అధికారులు తెలిపారు. అధిక చార్జీలు, పేషెంట్ల సంఖ్యపై తప్పుడు సమాచారం, రెమ్ డెసివిర్ ఇంజక్షన్ల దుర్వినియోగం, అనుమతి లేకుండా కోవిడ్ చికిత్స వంటి అవకతవకలను గుర్తించినట్లు విజిలెన్స్

(మిగతా 2లో..)

## ‘బాబు.. భారత్ బయోటెక్‌ని ఒప్పించి నీ ప్రేమను నిరూపించుకో’

**చంద్రబాబుపై ఘాటు వ్యాఖ్యలు చేసిన వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే జోగి రమేష్**



తాడేపల్లి, మే 12, ప్రజాపాలన ప్రతినిధి: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నిన్న ప్రధానికి రాసిన లేఖపై చంద్రబాబు తప్పుడు ప్రచారం చేస్తున్నారని వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే జోగి రమేష్ మండిపడ్డారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. “సీఎం జగన్ కోవాగ్జిన్ పేటెంట్ ఫార్ములాని అందరికి ఇవ్వాలన్నారు. దాని వల్ల వాక్సిన్ త్వరితగతిన అందుబాటులోకి తీసుకురావచ్చు.. ఈ ముప్పు నుంచి కాపాడవచ్చిన సీఎం జగన్, మోదీకి లేఖ రాశారు. కానీ చంద్రబాబు మాత్రం భారత్ బయోటెక్ ఏ విధంగా పెటేంట్ వదులుకుంటుందని ప్రశ్నిస్తూ.. ఆ కంపెనీకి బ్రోకర్‌లా వ్యవహరిస్తున్నారు. ఆ కంపెనీ మీ బంధువుది అయినంత మాత్రాన ఇవ్వకూడదా” అని జోగి రమేష్ ప్రశ్నించారు. “పెన్సిలిన్ లాంటి సుబ్బామిసైన్ అనే ఔషదాన్ని తయారు చేసిన ఎల్లాప్రగడ సుబ్బారావు వ్యాపారం చేయలేదు. కేంద్రం ప్రభుత్వ ఆధీనంలోనే మెడిసిన్, ఆక్సీజన్, వాక్సిన్ అంతా ఉంది. ప్రజలు చనిపోతుంటే చంద్రబాబు పైశాచిక ఆనందం పొందుతున్నారు. బీజేపీ వాళ్లకు వాక్సిన్ కేంద్రం పరిధిలో ఉందని తెలియదా. సీఎం జగన్ మనసుపెట్టి విశాల హృదయంతో అందరికీ వాక్సిన్ ఇవ్వాలని తాపత్రయం పడుతున్నారు. కానీ చంద్రబాబు మాత్రం నా బంధువులకు సంబంధించిన భారత్ బయోటెక్‌కే పేటెంట్ ఉండాలని ఆలోచిస్తున్నాడు. ప్రజలు ఈ తేడాని గుర్తించాలి. ఎంతమంది మరణిస్తున్నా వాళ్లకు పేటెంటే” ముఖ్యం అంటూ జోగి రమేష్ విరుచుకుపడ్డారు.

## ఈ నెల 20 నుంచి ఏపీ అసెంబ్లీ సమావేశాలు!

అమరావతి: ఏపీ అసెంబ్లీ సమావేశాలకు ముహూర్తం ఫిక్స్ అయ్యింది. ఈ నెల 20 నుంచి సమావేశాలు నిర్వహించనున్నారు. బుధవారం సాయంత్రానికి నోటిఫికేషన్ విడుదలయ్యే అవకాశం ఉంది. 2021-22కు పూర్తిస్థాయి బడ్జెట్ ప్రవేశపెట్టనున్నారు. సమావేశాలు ఎన్ని రోజులు నిర్వహించాలో బీఏసీ భేటీలో నిర్ణయించనున్నారు. తొలి రోజు గవర్నర్ ప్రసంగముండగా.. అనంతరం ప్రసంగానికి ఉభయ సభలు ధన్యవాదాలు తెలపనున్నాయి. అసెంబ్లీలో బద్వేల్ ఎమ్మెల్యే వెంకట సుబ్బయ్య, మండలిలో చల్లా రామకృష్ణ రెడ్డిలకు సంతాపం ప్రకటించనున్నారు.

## కోవిడ్‌తో అనాథలైన పిల్లల కోసం ఏపీ ప్రభుత్వం కీలక నిర్ణయం

### 13 జిల్లాల్లో సంరక్షణ కేంద్రాల ఏర్పాటు

విజయవాడ: కోవిడ్ కట్టడి కోసం పటిష్ట చర్యలు తీసుకుంటున్న ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తాజాగా మరో కీలక నిర్ణయం తీసుకుంది. కరోనా బారిన పడి ఆస్పత్రులలో చికిత్స పొందుతున్న వారి పిల్లలకు ప్రత్యేక సంరక్షణ కేంద్రాల ఏర్పాటు చేయాలని నిర్ణయించుకుంది. కోవిడ్ బారిన పడి తల్లిదండ్రులు మరణించి అనాథలైన పిల్లలకు ఈ సంరక్షణ కేంద్రాల్లో వసతి కల్పించనున్నారు. రాష్ట్రంలోని మొత్తం 13 జిల్లాల్లో సంరక్షణ కేంద్రాలు ఏర్పాటు చేసి.. వాటికి ప్రత్యేక అధికారులను ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఇప్పటికే రాష్ట్రంలో కోవిడ్ కట్టడి కోసం పగటి పూట కర్ఫ్యూని పటిష్టంగా అమలు చేస్తున్నప్రభుత్వం.. కరోనా పేషెంట్లకు ఇబ్బంది కలగకుండా అన్ని చర్యలు తీసుకుంటుంది. అలానే మహమ్మారి కట్టడి కోసం రాష్ట్రవ్యాప్తంగా వ్యాక్సినేషన్ కార్యక్రమం కొనసాగతున్న సంగతి తెలిసిందే.

## అన్నదాతలకు ఏపీ ప్రభుత్వం గుడ్ న్యూస్




అమరావతి,మే 12, ప్రజాపాలన ప్రతినిధి: ఈ కరోనా కష్టకాలంలో అన్నదాతలకు ఏపీ ప్రభుత్వం గుడ్ న్యూస్ చెప్పింది. ఖరీఫ్ పంటకాలానికి చెందిన వైఎస్సార్ రైతు భరోసా-పీఎం కిసాన్ ఈ ఆర్థిక సంవత్సరానికి చెందిన తొలి విడత సాయాన్ని రేపు రైతుల ఖాతాల్లోకి జమ చేయనున్నారు. క్యాంప్ కార్యాలయం నుంచి ‘వైఎస్సార్ రైతు భరోసా - పీఎం కిసాన్ పథకం’ కింద అందించే ఈ ఏడాది మొదటి విడత సొమ్ము రూ.7,500లను రైతుల ఖాతాల్లో సీఎం జగన్ లాంఛనంగా విడుదల చేయనున్నారు. తొలి విడతగా రూ.3,882.23 కోట్లను 52.38 లక్షల రైతుల ఖాతాల్లో జమ చేయనుంది ఏపీ ప్రభుత్వం. కోవిడ్ కష్టకాలంలోనూ ఖరీఫ్ సీజన్ ప్రారంభంలో అన్నదాతలకు అండగా ఉండాలని సీఎం జగన్ ముందుకు వెళ్తున్నారు. ఈ పథకానికి సంబంధించి అర్హులైన రైతుల జాబితాలను రైతు భరోసా కేంద్రాల వద్ద ప్రదర్శించనున్నారు. 2019-20 సంవత్సరం నుంచి సీఎం జగన్ ప్రభుత్వం రైతు భరోసా పథకాన్ని అమలు చేస్తుంది. తొలి విడత మేలో రూ.7,500, రెండో విడత అక్టోబర్‌లో రూ.4 వేలు, మూడో విడత జనవరిలో రూ.2 వేల చొప్పున అన్నదాతల ఖాతాల్లో జమ చేస్తున్నారు. గత ఏడాదితో పోల్చితే ఈ ఏడాది అదనంగా మరికొంతమంది రైతులకు ప్రయోజనం కలగనుంది. ఇప్పటివరకు రైతు భరోసా కింద రూ.13,101 కోట్ల సీఎం జగన్ ప్రభుత్వం అందించింది. రేపు విడుదల చేసే నిధులతో కలిపి ఈ మొత్తం రూ.16,983.23 కోట్లు కానుంది. జగన్ ప్రభుత్వం వచ్చినప్పటి నుంచి వివిధ పథకాల ద్వారా రైతులకు ఇప్పటివరకు రూ.67,953.76 కోట్ల సాయం అందించారు. అలాగే, ఈ నెలలోనే వైఎస్ఆర్ ఉచిత పంటల బీమా కింద 2వేల కోట్ల రూపాయలను ప్రభుత్వం అందించనుంది.

## ఏపీలో కొత్తగా 21,452 కరోనా కేసులు

అమరావతి: గత 24 గంటల్లో ఆంధ్రప్రదేశ్‌లో 90,750 మందికి కరోనా పరీక్షలు నిర్వహించగా 21,452 మందికి కరోనా పాజిటివ్‌గా నిర్ధారణ అయ్యింది. ఇప్పటివరకు రాష్ట్రంలో 13,44,386 మందికి కరోనా వైరస్ సోకింది. నిన్న ఒక్కరోజే కరోనా బారిన పడి 89 మంది మృత్యువాతపడ్డారు. దీంతో మొత్తం మరణాల సంఖ్య 8,988కు చేరింది. గడిచిన 24 గంటల్లో 19,095 మంది కోవిడ్ నుంచి కోలుకుని క్షేమంగా డిశ్చార్జ్ అవ్వగా, ఇప్పటివరకు 11 లక్షల 35 వేల 133 మంది డిశ్చార్జ్ అయ్యారు. ఈ మేరకు రాష్ట్ర వైద్యారోగ్య శాఖ బుధవారం కరోనాపై హెల్త్ బులెటిన్ విడుదల చేసింది. ఏపీలో ప్రస్తుతం 1,97,370 యాక్టివ్ కేసులు ఉన్నాయి. రాష్ట్రంలో నేటి వరకు 1,76,05,687 కరోనా నిర్ధారణ పరీక్షలు నిర్వహించారు.

| S.No | District | Positives Last 24 Hrs | Total Positives | Total Active Cases | Total Recovered | Total Deceased |
|---|---|---|---|---|---|---|
| 1 | Anantapur | 2185 | 103593 | 14544 | 88306 | 743 |
| 2 | Chittoor | 1908 | 145814 | 21262 | 123493 | 1059 |
| 3 | East Godavari | 2927 | 169999 | 25804 | 143395 | 800 |
| 4 | Guntur | 1836 | 125852 | 17959 | 107084 | 809 |
| 5 | YSR Kadapa | 1746 | 76786 | 9067 | 67212 | 507 |
| 6 | Krishna | 997 | 72569 | 9195 | 62540 | 834 |
| 7 | Kurnool | 1524 | 95877 | 9412 | 85854 | 611 |
| 8 | Nellore | 1689 | 97691 | 16558 | 80453 | 680 |
| 9 | Prakasam | 1192 | 85929 | 15967 | 69274 | 688 |
| 10 | Srikakulam | 1285 | 89396 | 16881 | 72066 | 449 |
| 11 | Visakhapatnam | 2238 | 104046 | 20370 | 82918 | 758 |
| 12 | Vizianagaram | 693 | 60347 | 8438 | 51514 | 395 |
| 13 | West Godavari | 1232 | 113592 | 11913 | 101024 | 655 |
|  | **Total AP Cases** | **21452** | **1341491** | **197370** | **1135133** | **8988** |
| 14 | Other States | 0 | 2461 | 0 | 2461 | 0 |
| 15 | Other Countries | 0 | 434 | 0 | 434 | 0 |
|  | **Total** | **21452** | **1344386** | **197370** | **1138028** | **8988** |



## ఏపీలో 9 ఆస్పత్రులపై క్రిమినల్ కేసులు

(మొదటి పేజీ తరువాయి)

అండ్ ఎన్ ఫోర్స్ మెంట్ అధికారులు పేర్కొన్నారు. చరిత్ర ఆస్పత్రి (ఏలూరు), ఆశా ఆస్పత్రి (అనంతపురం), ఎస్.ఆర్.ఆస్పత్రి (విశాఖపట్నం), ఎన్ఆర్ఐ ఆస్పత్రి (బీమిలి), రమ్య ఆస్పత్రి (విశాఖపట్నం), అచ్యుత ఎన్ క్లేవ్ (విజయవాడ), శ్రీరామ్ ఆస్పత్రి (విజయవాడ), విశ్వాస్ ఆస్పత్రి (గుంటూరు), డాక్టర్ ప్రసాద్ ఆస్పత్రి (పీలేరు)లపై క్రిమినల్ కేసులు నమోదు చేసినట్లు అధికారులు పేర్కొన్నారు.

## 'బాబు.. భారత్ బయోటెక్‌ని ఒప్పించి నీ ప్రేమను నిరూపించుకో'

(మొదటి పేజీ తరువాయి)

"చంద్రబాబు నువ్వేమన్నా శాస్త్రవేత్తవా.. ఎన్440కే వైరస్ అక్కడ పుట్టింది.. ఇక్కడ పుట్టింది అని చెప్పడానికి. కోవిడ్ ఉంది కదా అని మేము.. నువ్వు, నీ కొడుకు లోకేష్‌లా ఇళ్లలో పడుకోవట్లేదు. మా ఎమ్మెల్యేలు, మంత్రులు సైతం కోవిడ్ రోగుల వద్దకు వెళుతున్నారు. మేము కేవలం జూమ్ మీటింగులకు, ట్విట్టర్‌కే పరిమితం కాలేదు" అని ఎద్దేవా చేశారు.

## నర్సింగ్ ఆఫీసర్స్ గా జివో ఇచ్చిన ముఖ్యమంత్రి జగన్ కి, ఆరోగ్యా శాఖ మంత్రి ఆళ్ళ నానికి కృతజ్ఞతలు:మంజుల దేవి



విజయవాడ, ప్రజాపాలన ప్రతినిధి మే 12:స్టాఫ్ నర్సుల పేరును నర్సింగ్ ఆఫీసర్స్ గా మార్చిన ఆరోగ్యా శాఖా మంత్రి ఆళ్ళ నానికి ఎపి గవర్నమెంట్ నర్సెస్ ఆసోసియేషన్ హర్షం వ్యక్తం చేస్తుందని ఆసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షురాలు మంజులాదేవి పేర్కొన్నారు.బుధవారం ఏపీ గవర్నమెంట్ నర్సింగ్ అసోసియేషన్ నుండి ప్రకటన విడుదల చేశారు అధ్యక్షురాలు మంజులాదేవి గత సంవత్సరం ఆరోగ్య శాఖా మంత్రి కి డిమాండ్లకు వినతి పత్రాన్ని అందించామని అందులో ఒక డిమాండ్ స్టాఫ్ నర్సుల అనే హెూదాను నర్సింగ్ ఆఫీసర్స్ గా మార్చమని చేసిన డిమాండ్ ను మన్నించి నెరవేర్చినందుకు ఎపి నర్సెస్ ఆసోసియేషన్ కృతజ్ఞతలు తెలిపుతుందని అన్నారు.ఈ ప్రకటన ప్రపంచ నర్సుల దినోత్సవం సందర్భంగా నర్సులకు ఆరోగ్యా శాఖామంత్రి ఇచ్చిన బహుమతి అని అన్నారు.అదే విధంగా మిగిలిన డిమాండ్లను పరిశీలించాలని ఆమే కోరారు.ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి , డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ డి ఎం ఈ డాక్టర్ రాఘవేంద్ర రావు, గవర్నమెంట్ నర్సింగ్ అసోసియేషన్ ప్రెసిడెంట్ మంజుల దేవి, సెక్రటరీ శివ కుమారి కృతజ్ఞతలు తెలిపారు.

## అయోధ్య రాజకీయాలకు గుడ్ బై

గుంటూరు, మే 12, :రాజ్యసభ పదవి అనేది అందరికీ దక్కదు. ఆ అరుదైన అవకాశం కొందరికే దక్కుతుంది. అలాంటి వారు పార్టీకి ఎంతో కొంత ఉపయోగపడాల్సి ఉంటుంది. అయితే రాజ్యసభ సభ్యులు ప్రజల్లో ఉండే అవకాశాలు తక్కువగా ఉంటాయి. ప్రజాప్రతినిధులతోనూ వారికి పెద్దగా అవసరం ఉండదు. అందుకే పార్టీని గురించి పట్టించుకోరు. తమకు చేతనైనంత ఆర్థిక సాయం మాత్రమే చేస్తారు. ఏ పార్టీలోనైనా కొందరు రాజ్యసభ సభ్యులు మాత్రమే యాక్టివ్ గా ఉంటారు.వైసీ?పీ విషయానికి తీసుకుంటే ప్రస్తుతం రాజ్యసభ లో ఆరుగురు రాజ్యసభ సభ్యులున్నారు. వీరిలో విజయసాయిరెడ్డి ఒక్కరే రాజకీయంగా యాక్టివ్ గా ఉంటారు. రాజ్యసభ లోనూ వీరి పాత్ర పెద్దగా కన్పించదు. వైసీపీ?కి విజయసాయిరెడ్డి, అయోధ్య రామిరెడ్డి, వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, పిల్లి సుభాష్ చంద్రబోస్, మోపిదేవి వెంకటరమణ, పరిమళ్ నత్వానిలు రాజ్యసభ సభ్యులుగా ఉన్నారు. వీరిలో మోపిదేవి, పిల్లి కిందిస్థాయి రాజకీయాల నుంచి వచ్చిన వారే.వారు స్థానిక సంస్థల ఎన్నికల్లో కొంత ప్రచారం చేశారు. పరిమళ్ నత్వాని ఇక మన రాష్ట్రానికి చెందిన వారు కాకపోవడంతో ఆయన గురించి చర్చ అనవసరం. ఇక వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ప్రజాసేవ చేస్తూ రాజ్యసభ లోకి అడుగుపెట్టారు. ఆయన పార్టీలో అంతర్గత విభేదాలను పరిష్కరించడం, ఎన్నికల్లో ఆర్థిక సాయం అందించడమే పనిగా పెట్టుకున్నారు. ఇక రోజు వారీ రాజకీయాల జోలికి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి రారు.మరో రాజ్యసభ సభ్యుడు అయోధ్య రామిరెడ్డి మాత్రం అన్నింటికి దూరంగా ఉంటున్నారు. ఆయన రాజ్యసభ పదవి పొంది దాదాపు ఏడాది కావస్తుంది. అయినా పార్టీ కార్యాక్రమాల్లో పెద్దగా పాల్గొనింది లేదు. తన వ్యాపారాలకే అయోధ్య రామిరెడ్డి పరిమితమయ్యారు. కనీసం స్థానిక సంస్థల ఎన్నికలను కూడా అయోధ్య రామిరెడ్డి పట్టించుకోకపోవడం పట్ల గుంటూరు జిల్లాకు చెందిన వైసీపీ నేతలే తప్పుపడుతున్నారు. మొత్తం మీద అయోధ్య రామిరెడ్డికి పదవి ఇచ్చిన కారణం వేరే అయి ఉండవచ్చు కాని ఆయన వల్ల పార్టీకి ఏం ఉపయోగం అన్న ప్రశ్న మాత్రం పార్టీ నేతల నుంచే వస్తుండటం విశేషం



# అన్ని సౌకర్యాలతో కోవిడ్ కేర్ సెంటర్



నందిగామమే12ప్రజాపాలన:కోవిడ్ కేర్ సెంటర్ ను జిల్లా ఎస్పీ రవీంద్ర బాబు ,వైసిపి రాష్ట్ర నాయకులు డాక్టర్ మొండితోక అరుణ్ కుమార్ పరిశీలించిచారు. నందిగామ ప్రభుత్వ ఆసుపత్రిలోని కోవిడ్ కేర్ సెంటర్ లో 50 ఆక్సిజన్ బెడ్ లు ఏర్పాటుచేశారుఈ సంద ర్భంగా డాక్టర్ మొండితోక అరుణ్ కుమార్ మాట్లాడు తూ రాష్ట్రంలో కరోనా కట్టడికి ప్రభుత్వం అన్ని రకాల చర్యలు తీసుకుందని తెలిపారు ,నందిగామ కోవిడ్ కేర్ సెంటర్ లో అన్ని సౌకర్యాలు కల్పించేలా చర్యలు తీసుకుంటున్నామని ,శాసనసభ్యుడు డాక్టర్ మొండి తోక జగన్ మోహన్ రావు సూచన మేరకు తమ సొంత నిధులతో కోవిడ్ కేర్ సెంటర్ లో మరిన్ని బెడ్లు ,వైద్య పరికరాలు ఏర్పాటు చేయడంతో పాటు కోవిడ్ కేర్ సెంటర్లో రోగులకు ఎటువంటి ఇబ్బందులు కలగ కుండా అవసరమైన అన్ని రకాల పనులను తమ సొంత నిధులతోనే చేస్తున్నామన్నారు. ప్రభుత్వ ఆస్ప త్రిలోని కోవిడ్ కేర్ సెంటర్ లో ఏర్పాటు చేస్తున్న 50 ఆక్సిజన్ బెడ్ లలో 25 బెడ్స్ పురుషులకు ,25 బెడ్స్ మహిళలకు వేరువేరుగా ఏర్పాటు చేస్తున్నామని ,ఆ గదులలో ఆహ్లాదకరమైన వాతావరణం ఉండేలా పెయింటింగ్ లతో పాటు ,వాల్ స్టిక్కరింగ్ ,సీసీ కెమెరా లు ,టీవీలు, మానిటర్ లు ఏర్పాటు చేయడంతో పా టు ఆక్సిజన్ సరఫరా పై కూడా ప్రత్యేక దృష్టి పెట్టామ న్నారు ,ఈ వారం చివరిలోనే కోవిడ్ కేర్ సెంటర్ ను ప్రారంభించనునట్లు తెలిపారు ,ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ రవీంద్రబాబు మాట్లాడుతూ జిల్లాలో కోవిడ్ చికిత్స అందిస్తున్న ప్రభుత్వ ,ప్రైవేటు ఆసుపత్రులతో పాటు ప్రభుత్వం కొత్తగా ఏర్పాటు చేస్తున్న కోవిడ్ కేర్ సెంటర్లపై ప్రత్యేక దృష్టి సారించామని ,ఎక్కడా కూడా ఇబ్బందులు తలెత్తకుండా అన్నిరకాల చర్యలు తీసుకుంటున్నామని ,ప్రత్యేకించి ఆక్సిజన్ సరఫరా పై కూ డా ప్రత్యేక దృష్టి పెట్టామన్నారు ,నందిగామలో ప్రభు త్వం ఏర్పాటు చేస్తున్న బెడ్ లకు తోడుగా స్థానిక ఎ మ్మెల్యే డా"మొండితోక జగన్ మోహన్ రావు సోదరు లు తమ సొంత నిధులతో మరిన్ని బెడ్లు ఏర్పాటు చే యడంతో పాటు ,కోవిడ్ కేర్ సెంటర్ కు అవ సరమైన అన్ని పనులను దగ్గరుండి పర్యవేక్షించడం అభినం ద నీయమ న్నారు ,ఈ కార్యక్రమంలో డి.ఎస్.పి ,సీఐ ,ఎ స్సై లు, వైద్య ఆరోగ్య సిబ్బంది ,వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు ..

# కంచికచర్ల మండలం లో పుట్టగొడుగుల్లా బెల్ట్ షాపులు

**మండలంలో 100 కు పైగా బెల్ట్ షాపులు**
**లాక్ డౌన్ సమయంలో లివిచ్చలవిడిగా మద్యం అమ్మకాలు**
**పట్టించుకోని ఎక్సైజ్, ఎన్ఫోర్స్మెంట్ అధికారులు**

కంచికచర్ల మే 12, ప్రజాపాలన ప్రతినిధి: మండలం లో మద్యం బెల్టు షాపులు రోజురోజుకు పుట్టగొడుగుల్లా వెలుస్తు న్నాయి. కంచికచర్ల పట్టణంతోపాటు మండలంలోని అన్ని గ్రామాలలో వందకు పైగా బెల్టుషాపులు నడు స్తున్నాయి. పగలు రాత్రి తేడా లేకుండా బెల్టు షాపు ల్లో తెలంగాణ మద్యంతో పాటు స్థానికంగా షాపుల్లో కొనుగోలు చేసిన పద్యాన్ని అధిక ధరకు అమ్మి సొ మ్ము చేసుకుంటున్నారు. కరోనా వైరస్ సెకండ్ వే విజృంభిస్తున్న తరుణంలో ప్రభుత్వం రోజు మధ్యా హ్నం 12 గంటల తర్వాత తెల్లవారుజామున 6 గం టల వరకు లాక్ డౌన్ విధించడంతో లాక్ డౌన్ సమ యంలో కూడా బెల్టు షాపుల్లో మద్యం అమ్మకాలు మూడు పువ్వులు ఆరు కాయలుగా సాగుతున్నాయి. కంచికచర్ల గొట్టుముక్కల రోడ్డు వసంత కాలనీ ఇంది రా కాలనీ మోడల్ కాలనీ అంబేద్కర్ కాలనీ లలో ఇ ళ్ల మధ్యలో పలువురు ఇళ్లలోనే మద్య సీసాలు దా చి అవసరమైన వారికి ఒక్కొక్కటి గా తీసుకువచ్చి ఇస్తున్నారు. తెలంగాణ నుంచి గుట్టుచప్పుడు కాకుం డా రోడ్డు మార్గాన కాకుండా డొంక రోడ్లు పొలాల గుం డా మద్యం సీసాలు తీసుకువచ్చి అధిక రేట్లకు విక్ర యించి సొమ్ము చేసుకుంటున్నారు. స్థానికంగా ఉన్న మద్యం షాపుల్లో కూడా షాపులో పనిచేసే సిబ్బంది చేతివాటానికి అలవాటు పడటం వల్ల బెల్టు షాపుల నిర్వహకులకు ఎక్కువ మొత్తంలో మద్యం సీసాలు నిల్వ చేయడం వల్ల ఈ వ్యాపారం మూడు పువ్వులు ఆరు కాయలుగా సాగుతుందని పలువురు అంటు న్నారు. లాక్ డౌన్ సమయంలో కార్మికులు రిక్షా కార్మి కులు యువకులు ఖాళీగా ఉండటం వల్ల బెల్ట్ షాప్ నిర్వాహకులే మద్యం సేవించే వారికి ఫోన్ చేసి మా దగ్గర తెలంగాణ మద్యం కానీ స్థానికంగా ఉన్న మ ద్యం కానీ ఉన్నదని మీరు ఎక్కడ ఉన్నారో చెబితే అక్కడికి తీసుకు వచ్చి ఇస్తామని చెప్పి అవసరమైన వారికి ద్విచక్ర వాహనాలు లేదా సైకిల్ ద్వారా తీసు కువెళ్లి మద్యం సిసాలను అందజేస్తున్నారు. అలాగే పలుచోట్ల ఇళ్ళ ముందు బడ్డీ కొట్లు ఉండటం వల్ల ఎవరికీ అనుమానం రాకుండా ఆ షాపులో ఉంచి మద్యం సేవించే వారికి అప్పుడప్పుడు ఒక్కొక్కటి గా తీసి ఇస్తున్నారు. లాక్ డౌన్ సమయంలో రాత్రి పది గంటల వరకు కంచికచర్ల లోని పలు ప్రాంతాల్లో ఆ యా వీధుల్లో ఈ వ్యాపారం యథేచ్ఛగా సాగుతోంది. ఇంత జరుగుతున్నా మద్యం బెల్టాపులు వైపు ఎక్సైజ్ అధికారులు గాని ఎన్ఫోర్స్మెంట్ అధికారులు గాని కన్నెత్తి చూడటం లేదని పలువురు అంటున్నారు. అసలు లాక్ డౌన్ సమయంలో పనులు లేక చిన్న చి న్న కుటుంబాలు ఇబ్బందులు పడుతూ ఉండగా గ్రా మాల్లో ఇళ్ల మధ్య బడ్డీకొట్టు లోనూ ఇళ్ళలోనూ బెల్టు షాపులు నిర్వహించటం వల్ల మద్యానికి బానిసలైన వారు జేబులో ఉన్న కొద్దిపాటి సొమ్మును మద్యానికి ఖర్చు చేయటం వల్ల



కుటుంబ పోషణ తమకు బారం అయిందని పలువురు మహిళలు వాపోతున్నారు. తక్షణమే సంబంధిత శాఖ అధికారులు మాటు వేసి బెల్టుషాపులు నిర్వహించే వారిపై చర్యలు తీసుకొని ఇళ్ళ మధ్య బెల్టుషాపులు నిరోధించాలని మహిళలు విజ్ఞప్తి చేస్తున్నారు

# కార్యాచరణ రూపొందించండి:జగన్

(మొదటి పేజీ తరువాయి)

కాబట్టి వాటిని ప్రక్షాళన చేయాల్సి ఉంది. ఇప్పుడున్న మౌలిక సదుపాయాలను మెరుగుపరచాలి. ఇందుకోసం కార్యాచరణ రూపొందించండి. ట్రిపుల్ ఐటీల్లో మంచి బిజినెస్ కోర్సులను ప్రవేశపెట్టడంపైనా దృష్టి పెట్టండి. ఈ కోర్సులు అత్యుత్తమంగా ఉండాలి.ఇంజినీరింగ్ కోర్సులు కూడా మంచి నైపుణ్యం ఉన్న మానవవనరులను అందించేలా చూడాలి

**వైద్య విద్య**

రాష్ట్రంలో ఇప్పటివరకూ 11 మెడికల్ కాలేజీలు మాత్రమే ఉన్నాయి. కొత్తగా మరో 16 మెడికల్ కాలేజీలను తీసుకువస్తున్నాం. మెడికల్ సీట్ల సంఖ్య గణనీయంగా పెరగబోతోంది. ఆ కాలేజీలను మెరుగ్గా నిర్వహించడానికి చక్కటి విధానాలు పాటించాలి. ఆ కాలేజీల్లో 70 శాతం సీట్ల కన్వీనర్ కోటాలోనూ, మిగిలిన 30 శాతం సీట్లు పేమెంటు కోటాలో ఉండేలా ఆలోచన చేయండి. సీట్ల సంఖ్య పెరుగుతుండడంతో పేద విద్యార్థులకు మరిన్ని సీట్లు అందుబాటులోకి వస్తాయి. అంతే కాకుండా ప్రతి కాలేజీ కూడా స్వయం సమృద్ధితో నడుస్తుంది. దీంతో నిర్వహణకు ఇబ్బంది లేకుండా ఉంటుంది.

**ఈ వ్యవస్థలు బాగుండాలి**

విద్యా వ్యవస్థ, ఆరోగ్య వ్యవస్థ బాగు పడాలనే తపనతో వేల కోట్లు ఖర్చు చేస్తున్నాం. అందు కోసం పెద్ద ఎత్తున నాడు-నేడు కార్యక్రమం అమలు చేస్తున్నాం. ఈ సంస్థలన్నింటినీ అత్యుత్తమంగా నడుపుకునేలా చక్కటి విధానాలను తీసుకురావాలి. వీటన్నింటిపైనా అధికారులు మూడు, నాలుగు సార్లు సమావేశమై విధానాలు రూపొందించాలి. అదే విధంగా సంస్కరణలు తీసుకు రావాలి. ఆ మేరకు అవసరమైన బిల్లులను ఈ అసెంబ్లీ సమావేశాల్లో ప్రవేశపెట్టాలి. ఇంకా గ్రామ సచివాలయాల సిబ్బందికి ఇచ్చే శిక్షణను ట్రిపుల్ ఐటీలతో కలిసి నిర్వహించాలి. ఉపాధ్యాయులకు శిక్షణ కార్యాక్రమాలను కూడా ట్రిపుల్ ఐటీలు నిర్వహించాలి అని సమీక్షా సమావేశంలో సీఎం జగన్ నిర్దేశించారు. కాగా, విద్యా శాఖ మంత్రి ఆదిమూలపు సురేష్, ఉన్నత విద్యా శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ సతీష్‌చంద్ర, ఆర్థిక శాఖ కార్యదర్శి ఎన్.గుల్జార్, రాష్ట్ర ఉన్నత విద్యా మండలి (ఏపీఎస్‌సీహెచ్‌ఈ) ఛైర్మన్ కె.హేమచంద్రారెడ్డి, ఆర్‌జీయూకేటీ ఛాన్సలర్ ప్రొఫెసర్ కెసి రెడ్డి తదితరులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

## నాని...నాని...నాని...

# ప్రభుత్వంలో కీలకం

విజయవాడ, మే 12,:వైసీపీలో నానిలు ఎక్కువే మరి. గోదావరి జిల్లాలో ఆళ్ల నాని ఉంటే కృష్ణా జిల్లాలో ఇద్దరు నానీలు ఉన్నారు. ఒకరు కొడాలి నాని, మరొకరు పేర్ని నాని. ఈ ముగ్గురూ జగన్ కి తెగ నచ్చి ఆయన మంత్రి వర్గంలో కీలకంగా మారిపోయారు. ఏ మాటకు ఆ మాటే చెప్పుకోవాలి. గోదావరి జిల్లాల నానికి అంతగా మాటల మనిషి కాదు. కానీ కృష్ణా నీళ్ళు తాగిన ఈ ఇద్దరు నానీలు నోరు విప్పితే చాలు విపక్ష నేతలకు మూడిందనే లెక్క వేసుకోవాలి. జగన్ మీద చంద్రబాబు ఏ చిన్న మాట అన్నా కూడా కొడాలి నాని అసలు సహించరు. దానికి పదింతలుగా నోరు చేస్తారు. ఇక చంద్రబాబు ఎందుకు అన్నానురా బాబూ అని చెవులు రెండూ మూసుకునేలా కొడాలి నాని విమర్శల పర్వం కొనసాగుతుంది. ఒక విధంగా చంద్రబాబు జగన్ ని అనడానికి కొంత తగ్గాలి అనుకుంటే మాత్రం అది కొడాలి నానిని చూసే అని అంటారంతా. తనకు జగన్ అంటే ఇష్టం. ఆయన మీద బాబు ఒక్క మాట అన్నా నేను అసలు ఊరుకోను అంతే అంటూ ఎపుడో కుండబద్ధలు కొట్టేశారు కొడాలి నాని. ఇక బాబు సామాజికవర్గం కూడా కావడంతో నాని వేసే పంచ్ లకు అటు నుంచి కూడా పెద్దగా రియాక్షన్ రావడంలేదు. ఇది జగన్ కి కూడా బాగానే ఉంది మరి.సినీ రంగాన పవర్ పవర్ స్టార్ అయితే రాజకీయ రంగాన పేర్ని నాని పవర్ ఫుల్ స్టార్ గా ఉన్నారు. ఆయన అంటే కూడా జగన్ కి విపరీతమైన అభిమానం. అందుకే ఆయనను ఏరి కోరి మంత్రిని చేసుకున్నాడు. ఇక ఈ నాని పవర్ స్టార్ మీద బాణాలు వేస్తారు. పవన్ కళ్యాణ్ జగన్ ని ఒక్క మాట అంటే దానికి బదులు తీర్చే పనిలో పేర్ని నాని యమ బిజీగా ఉంటారు. నిజానికి పవన్ని పేర్ని నాని అన్న మాటలు మరే నేత అనలేదు. పవన్ కూడా అది వినలేదు అనుకోవాలి. పవన్ నాయుడూ అంటూ సెటైర్లు వేసినా ప్యాకేజి స్టార్ అంటూ కౌంటర్లేసినా పేర్ని నానికే చెల్లు. ఈయన కూడా పవన్ సామాజికవర్గం కావడంతో ఆ వైపు నుంచి గట్టిగా ఎవరూ నోరు చేయలేకపోతున్నారు.నిజానికి ఇదంతా జగన్ కి తెలిసి జరుగుతుందో ఏమో తెలియదు కానీ ఏ సామాజికవర్గం నేతలు ఆ వర్గం నేతను పెట్టించి తిట్టించడం బాబు మార్క్ పాలిటిక్స్. దాని వల్ల ఆ సామాజికవర్గంలో చెడ్డ పేరు రాదు. పార్టీకి రాజకీయ ఇబ్బందులు కూడా ఉండవు. అందుకే బాబు అలా చేసేవారు. ఇపుడు జగన్ కూడా ఇద్దరు నానిలను ముందు పెట్టి అటు బాబుని, ఇటు పవన్ని బాగానే కంట్రోల్ చేస్తున్నారు అన్న మాట వినిపిస్తోంది. ఏది ఏమైనా మంచి మాటకారులుగా ఈ ఇద్దరు నానీలు జగన్ సర్కార్ కి బాగానే కొమ్ము కాస్తున్నారు.

## ఇక ఉప ఎన్నికలు లేనట్టే

కడప, మే 12,:ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ లో ఎక్కువగా ఉప ఎన్నికలు జరిగిన సమయం 2004 నుంచి 2014 అని చెబుతారు. ఆ పదేళ్ల కాలంలో అటు తెలంగాణా ఉద్యమం, మరో వైపు జగన్ వైసీపీ ఆవిర్భావంతో తొడగొట్టి మరీ ఉప ఎన్నికలు తెచ్చేవారు. దాంతో అటు టీయారెస్ ఎమ్మెల్యేలు, ఎంపీల రాజీనామాలు చేస్తూ ఉద్యమాన్ని వేడెక్కిస్తే ఇటు సీమాంధ్రలో జగన్ కాంగ్రెస్ నుంచి ఎమ్మెల్యేలను చేర్చుకుని రాజీనామాలు చేయించి మరీ ఉప ఎన్నికలు తెచ్చి పెట్టేవారు. ఇక 2014 నుంచి 2019 మధ్యన చూస్తే ఏపీలో ఒకే ఒక ఉప ఎన్నిక నంద్యాలలో మాత్రమే జరిగింది. తెలంగాణాలో కూడా పెద్దగా ఉప ఎన్నికలు నాడు జరగలేదు.ఇక 2019 నుంచి చూస్తే సీన్ మొత్తం రివర్స్ అయినట్లుగా ఉంది. అనూహ్యంగా కరోనా వైరస్ ప్రపంచాన్ని చుట్టుముట్టడంతో దానికి బలి అయిన వారిలో ఎక్కువగా ప్రజా ప్రతినిధులు ఉంటున్నారు. ఆ విధంగా చూసుకుంటే ఏపీలో తిరుపతి లోక్ సభ సభ్యుడు బల్లి దుర్గాప్రసాద్ గత ఏడాది కరోనాతో మరణించారు. దానికి తాజాగా ఉప ఎన్నిక జరిగింది. ఇక తెలంగాణాలో ఇద్దరు టీయారెస్ ఎమ్మెల్యేలు కరోనా కాటుకు బలి అయ్యారు. అలా దుబ్బాక, నాగార్జునసాగర్ ఉప ఎన్నికలు జరిగాయి. ఈలోగా ఏపీలో కడప జిల్లా బద్వేల్ వైసీపీ ఎమ్మెల్యే వెంకట సుబ్బయ్య కూడా కరోనా తోనే మరణించారు. దానికి ఇపుడు ఉప ఎన్నిక అనివార్యం అయింది.ఇక లోకల్ బాడీస్ కి రెండు నెలల క్రితం ఎన్నికలు జరిగితే చాలా మంది గెలిచారు. అందులో కూడా ఇపుడు పలువురు కరోనాతో తనువులు చాలిస్తున్నారు. మహా విశాఖ నగరపాలక సంస్థ 31వ వార్డుకు చెందిన కార్పొరేటర్ వానపల్లి రవికుమార్ కరోనాతో మరణించడంతో ఇక్కడ ఉప ఎన్నిక అనివార్యం అయింది. మరో వైపు వైసీపీకి చెందిన 61వ వార్డుకు చెందిన కార్పొరేటర్ దాడి సూర్యకుమారి అకాల మరణంతో అక్కడ కూడా ఉప ఎన్నిక జరగనుంది. అలాగే గుంటూరు నగర పాలకసంస్థకు చెందిన వైసీపీ కార్పొరేటర్ కూడా ఈ మధ్యన కరోనాతో బలి అయ్యారు. అక్కడా ఉప ఎన్నిక జరిగే వీలుంది. ఇక ఏపీలో పలు జిల్లాల్లో పంచాయతీల వార్డు సభ్యులు, ఇతర ప్రజా ప్రతినిధులు కూడా కరోనా తో మృతి చెందిన చోట్ల కూడా ఉప ఎన్నికలు తప్పనిసరిగా జరగనున్నాయి.

# “”కోవిడ్ పేషెంట్లకు పండ్లు పంపిణీ “”చల్లా రామయ్య



బాపట్ల, మే 12, ప్రజాపాలన ప్రతినిధి: బాపట్లలోని ఏపీహెచ్ఆర్డీ ఏ క్వారెంటైన్ లో ఆంధ్రప్రదేశ్ వికలాంగుల హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు మరియు వైయస్సార్సీపీ నాయకులు చల్లా రామయ్య ఆధ్వర్యంలో బాపట్ల తహశీల్దార్ కె శ్రీనివాస్ మరియు మునిసిపల్ కమీషనర్ భానుప్రతాప్ ల చేతులమీదుగా కోవిడ్ పేషెంట్లకు పండ్లు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.తన వికలాంగుల పెన్షన్ డబ్బులతో కరోనా తో బాధపడుతున్న పేదప్రజలకు సహాయం చేయటానికి మానవత్వం తో ముందుకు వచ్చిన చల్లా రామయ్య ను బాపట్ల తహశీల్దార్ కె శ్రీనివాస్ మరియు మునిసిపల్ కమీషనర్ భానుప్రతాప్ లు అభినందించారు.ఈ సందర్భంగా చల్లారామయ్య మాట్లాడుతూ ఈ రోజు తన వికలాంగుల పెన్షన్ డబ్బులతో కరోనా తో బాధపడుతున్న పేద ప్రజల కోసం ఈ రోజు బాపట్ల లోని ఏపీహెచ్ఆర్డీఏ క్వారెంటైన్ లో చికిత్స పొందుతున్న 150 మంది పేదప్రజలకు బాపట్ల తహసీల్ధారు కె శ్రీనివాస్ మరియు మునిసిపల్ కమీషనర్ భానుప్రతాప్ చేతులమీదుగా వారికి అరటిపండ్లు మరియు సపోటాలు పంపిణీ చేయటం జరిగిందని అన్నారు.ఏపీహెచ్ఆర్డీఏ లో కరోనా చికిత్స పొందుతున్న వారందరూ కూడా ధైర్యంతో త్వరగా కోలుకొని పూర్తి ఆరోగ్యంతో సంతోషంతో బయటికి రావాలని కోరుకుంటున్నానని అన్నారు.కరోనా సెకెండ్ వేవ్ సమయంలో మన బాపట్ల శాసనసభ్యులు మరియు డిప్యూటీ స్పీకర్ కోన రఘుపతి ఎంతో పకడ్బందిగా కరోనా తో బాధపడుతున్న ప్రజలకు మెరుగైన వైద్య సదుపాయాలు,భోజన వసతులను కల్పించటం జరిగిందని, వారికి వైద్య చికిత్సలు అందించేందుకు ప్రత్యేత శ్రద్ధ తీసుకొని అన్ని విధాలుగా ఏపీహెచ్ఆర్డీఏ క్వారెంటైన్ లో ఏర్పాట్లు చేసన్తా బాపట్ల నియోజకవర్గం ప్రజలకందరికీ 24 గంటలు అందుబాటులో వుంటూ ఈ కరోనా సెకెండ్ వేవ్ సమయంలో విశేషమైన కృషితో సేవలను అందిస్తున్న డిప్యూటీ స్పీకర్ కోన రఘుపతి కి ప్రత్యేక కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలుపుతున్నాను అని అన్నారు.అలాగే ఎంతో చొరవ తీసుకుని కరోనా తో బాధపడుతున్న వారికి ధైర్యాన్ని అందిస్తూ ఇక్కడ వైద్యచికిత్స లను అందిస్తున్న తీరును ఎప్పటికప్పుడు ప్రత్యేక శ్రద్ధ తో ఎంతో బాధ్యతగా పర్యవేక్షిస్తున్న మన బాపట్ల తహశీల్దార్ కె శ్రీనివాస్ కి మరియు అలాగే మన మునిసిపల్ కమీషనర్ భానుప్రతాప్ కి ప్రత్యేక అభినందనలు తెలుపుతున్నానని ఈ సందర్భంగా చల్లా రామయ్య మాట్లాడారు.ఈ కార్యక్రమంలో నాయకులు సొంగా వీరయ్య, చల్లా ఏడుకొండలు, పసుపులేటి సాంబయ్య, కత్తుల వెంకటేశ్వర్లు, పులి నారాయణ, షేక్ బుజ్జి తదితరులు పాల్గొన్నారు.



## గజేంద్రబాబుకు నివాళులు

సత్తెనపల్లి, మే 12, ప్రజాపాలన ప్రతినిధి: మాజీ కౌన్సిలర్ ప్రస్తుత 31 వ వార్డు కౌన్సిలర్ మేరీ గ్రేస్ గారి భర్త మామిడి గజేంద్ర బాబు గారి అకాల మరణానికి చింతిస్తూ డాక్టర్ కోడెల శివప్రసాదరావు గారి కార్యాలయంలో గజేంద్ర బాబు గారి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించి తమ ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు ఈ సందర్భంగా గజేంద్ర బాబు 1995 లో ఒకటవ వార్డు కౌన్సిలర్ గా ఉన్నప్పుడు నారా చంద్రబాబునాయుడు గారు ప్రవేశపెట్టిన జన్మభూమి కార్యక్రమాన్ని ని ఆదర్శంగా తీసుకుని ఆనాడు అభివృద్ధికి దూరంగా ఉన్నా ఒకటో వార్డు లో జన్మభూమి కార్యక్రమం ద్వారా ఆ వార్డులో అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపట్టి వార్డు రూపురేఖలు మార్చిన నాయకుడు గజేంద్ర బాబు అని వారి మరణం తెలుగుదేశం పార్టీకి వారి కుటుంబానికి తీర్చలేని లోటని వారి కుటుంబానికి భగవంతుడు ధైర్యాన్ని ఇవ్వాలని కోరారు ఈ సంతాప కార్యక్రమం లో మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ సయ్యద్ పెద కరిముల్లా . మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ ఆతుకూరి నాగేశ్వరరావు. పట్టణ పార్టీ ప్రధాన కార్యదర్శి షేక్ మస్తాన్ వలీ. ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి కమిటీ మాజీ చైర్మన్ కంబాల కోటేశ్వరరావు. పార్టీ నాయకులు గుర్రం వెంకటేశ్వరరావు. పోతుగంటి నరసింహారావు. పసుపులేటి లింగేశ్వరరావు. కొల్లి రామ మల్లేశ్వరరావు. బండారు నాగరాజు. షేక్ నిజాముద్దీన్ తదితరులు ఉన్నారు

## సేవకు ప్రతిరూపాలు నర్సులు:ఇ.పోలీస్ రావు



బాపట్ల ప్రజాపాలన ప్రతినిధి :-సేవకు ప్రతిరూపాలు నర్సులు.. సేవకు ప్రతిరూపాలు నర్సులు అని కర్లపాలెం ఎంపీడీఓ శ్రీమతి టి .ఉషారాణి అన్నారు. అంతర్జాతీయ నర్సుల దినోత్సవాన్ని స్థానిక ఎంపీడీఓ కార్యాలయము వద్ద రెడ్ క్రాస్ నిర్వహించింది.ఈ కార్యక్రమాని ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ కర్లపాలెం బ్రాంచ్ చైర్మన్ ఇనకొల్లు పోలీస్ రావు నిర్వహించగా ఎంపీడీఓ, ముఖ్య అతిధులుగా పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో ఉత్తమ సేవలు అందించిన తుమ్మలపల్లి నర్స్ శ్రీమతి సి హెచ్ . సుశీలను ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా ఎంపీడీఓ మాట్లాడుతూ కరోనా ని అంతమొందించడానికి అందరూ కృషి చేయాలి అని అన్నారు.ఈ కార్యక్రమంలో ఇ.పోలీస్ రావు మాట్లాడుతూ కరోనా కష్టకాలంలో ప్రాణాలకు తెగించి సేవలందిస్తున్న నర్సులందరికి శతకోటి వందనాలు అన్నారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ సాంబశివరావు,ఈ ఓ పి ఆర్ డి శరత్ బాబు, ఇ. పోలీస్ రావు తదితరులు పాల్గొనరు.

## ప్రస్తుత రోజులలో మనుషులలోని మానవత్వం మంట కలసిపోతుంది

రాజుపాలెం, మే 12, ప్రజాపాలన ప్రతినిధి: గుంటూరు జిల్లా రాజుపాలెం మండలంలోని అనుపాలెం గ్రామంలో స్థాపించినా మదర్ ఫాదర్ మెమోరియల్ ఫౌండేషన్ చైర్మన్ వేముల ధనుంజయ గోపి బుధవారం రోజు మీడియా తో మాట్లాడుతూ ప్రస్తుతం రోజులలో భారతదేశంలో కరోనా కాదు అవినీతి పరులే భారతదేశాన్ని చంపేసేది అని అన్నారు. అదేవిధంగా వారు మాట్లాడుతూ గతంలో 700 రూపాయలు ఉన్న పల్స్ ఆక్సిమెటర్ ఇప్పుడు 3000 వేలకు అమ్మేది తోటి భారతీయుడేగా కరోనా పేషెంట్ ని రెండుగంటల దూరం ఉన్న హాస్పిటల్లో చేర్చడానికి అంబులెన్సు కి వేల రూపాయలు అడిగింది మన భారతీయుడేగా 800 రూపాయల రేమిడిసివిర్ ఇప్పుడు 40 వేలు కి అమ్మేది మన భారతీయుడేగా 40 వేలు చేసే తొలసిజుమాబ్ ఇంజక్షన్ 10 లక్షలకు బ్లాక్ మార్కెట్ చేసేది మన భారతీయుడేగా రోగుల అస్సహాయ స్థితిని ఆదాయవనరుగా చూస్తున్న కొన్ని కార్పొరేట్ హాస్పిటల్స్ నడిపేది మన భారతీయులే కదా ప్రపంచంలో ఈ టైంలో ఇంత అరాచకం ఎక్కడన్నా ఉందా మన దగ్గర ఇంత కుళ్ళు పెట్టుకొని గవర్నమెంట్ ఏదో చెయ్యలేదు డబ్బులు ఉన్న పెద్దవాళ్ళు సాయం చెయ్యటం లేదు అని వాపోవటం ఎందుకు దేశమంటే మట్టికాదోయ్ దేశమంటే మనుషులోయ్ అని చెప్పిన గురజాడ వారు చెప్పిన భూమి మనిషిలో మార్పు రానంత వరకు వ్యవస్థల్లో మార్పురాదు అని అన్నారు. కరోనా విపత్కర పరిస్థితుల్లో కొన్ని స్వచ్ఛంద సంస్థ సేవలు మరియు కొంత మంది యూవత ప్రజలకు ఎన్నో సేవలు చేస్తున్నారని అలాంటి వారికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియచేస్తున్నాను అని ఫౌండేషన్ చైర్మన్ వేముల ధనుంజయ గోపి అన్నారు.

## రంజాన్ ప్రార్థనలకు మార్గదర్శకాలు

రాజుపాలెం, మే 12, ప్రజాపాలన ప్రతినిధి: రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకొని ముస్లింలు కొవిడ్ నిబంధనలు పాటిస్తూ నమాజకు హాజరుకావాలని ప్రభుత్వం మంగళవారం ఉత్తర్వులు జారీ చేసింది. కొవిడ్ నియంత్రణ కోసం రాష్ట్రంలో అమల్లో ఉన్న కర్ఫ్యూ, 144వ సెక్షన్లను దృష్టిలో ఉంచుకోవాలని పేర్కొంది. ఈద్గా, బహిరంగ ప్రదేశాల్లో సామూహిక నమాల నిర్వహణపై నిషేధం. ఇళ్లలోనే ప్రార్థనలు నిర్వహించాలి. 50 మంది మాత్రమే మసీదుల్లో నమాజు నిర్వహణకు అనుమతి. భౌతిక దూరం పాటించాలి. ఉదయం 6 నుంచి మధ్యాహ్నం 12 గంటల మధ్య ఒకటి రెండు సార్లు బృందాలుగా వెళ్లి ప్రార్థనలు నిర్వహించాలి. మాస్కు లేని వారిని అనుమతించకూడదు. నమాజు నిర్వహణకు అవసరమైన ప్రేయర్ మ్యాట్ను ఇంటి నుంచే తీసుకెళ్లాలి. కరచాలనం, బంధువుల ఇంటికి వెళ్లటం, ఒకరినొకరు ఆలింగనం చేసుకోవటం చేయకూడదు. సాధ్యమైన మేరకు రంజాన్ ప్రార్థనలను ఇంటి నుంచే నిర్వహించాలి.

## పేదవాడికి పేదవాడే సాయం



కారంపూడి, మే 12, ప్రజాపాలన ప్రతినిధి: పేదరికాన్ని పతాకస్థాయిలో అనుభవించి ప్రస్తుతం భార్య భర్తలు ఇద్దరు చిన్న ఉద్యోగాలు చేస్తూ ఆర్థికంగా నిలదొక్కున్న సాగర్, మధురికలు కుటుంబం పేదవారికి సహాయం చేయాలన్న సంకల్ప గుణం వారిది. చేసేది పరిశ్రమలో సెక్యూరిటీ గాడ్, కస్తూరిబా స్కూల్లో వంట మనిషిగా ఉద్యోగం చేస్తూ కరోనా సమయంలో పేదవాళ్లకు సహాయం చేయాలన్న ఆలోచన ఆయన మనసులో తట్టింది. కారంపూడి ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో కరోనా సమయంలో నిరుపేదలను ఆదుకునేందుకు ఏర్పాటు చేసిన కార్యక్రమానికి తమ వంతు సాయంగా పేద ప్రజలకు భోజనం పంపిణీ చేశారు కరోన వారికె కాకుండా నిరుపేద అయినా వృద్ధులకు కు భోజనం పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు ఒక చిరుద్యోగి పేద వర్గాలకు పేద ఇప్పటికీ సాయం చేయడం మంచి గుణంగా చేపవచ్చు. చిన్న ఉద్యోగాలు చేస్తున్న బెరెనేడి సాగర్ బాబు ఆలోచనకు భార్య అయిన మధురికలు తమ వంతు సాయంగా కారంపూడి ప్రెస్ క్లబ్ కార్యక్రమానికి నేను సైతం అంటూ పేద వర్గాలకు భోజనం మందు పంపిణీ కార్యక్రమం చేపట్టారు...

## కరోనా వల్ల మృతి చెందిన వారికి నివాళులర్పించిన టీడీపీ నేత



కర్నూలు: రాష్ట్రంలో ఆక్సిజన్ అందక చనిపోయిన వారి ఆత్మకు శాంతి కలగాలని కర్నూలు పార్లమెంట్ టీడీపీ అధ్యక్షుడు సోమిశెట్టి వెంకటేశ్వర్లు నివాళులు అర్పించారు. కర్నూలు జిల్లా టీడీపీ ఆఫీసులో సోమిశెట్టి వెంకటేశ్వర్లు కొవ్వొత్తులతో నివాళులు అర్పించారు. మరో వైపు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కరోనా వైరస్ విలయతాండం చేస్తోంది. రోజురోజుకూ కోవిడ్ పాజిటివ్ కేసులు భారీ సంఖ్యలో పెరుగుతున్నాయి. ఏపీలో కోవిడ్ వల్ల మరణాలు కూడా రోజురోజుకూ పెరుగుతుండడంతో ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మరో వైపు కరోనా నియంత్రణకు ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుంటున్నట్లు మంత్రులు చెబుతున్నారు.

## పొన్నూరులో మరో కోవిడ్ క్వారెంటైన్ సెంటర్ ప్రారంభం





పొన్నూరు, ప్రజా పాలన ప్రతినిధి: పొన్నూరు పట్టణం లోని జిల్లా పరిషత్ హైస్కూల్ లో కొత్తగా ఏర్పాటు చేసిన కోవిడ్ కేర్ సెంటర్ ( క్వారంటైన్ సెంటర్ )ను పొన్నూరు శాసనసభ్యులు కిలారి వెంకట రోశయ్య బుధవారం ప్రారంభించారు. ఈ క్వారంటైన్ సెంటర్ లో కేవలం హోమ్ ఐసోలేషన్ అనగా పాజిటివ్ నిర్ధారణ కాబడిన పేషెంట్లను మాత్రమే చేర్చు కొనుటకు వీలుగా వసతి కల్పించడమయినదని, ఈ క్వారంటైన్ సెంటర్ లో డాక్టర్లు, వైద్య సిబ్బంది, నోడల్ ఆఫీసర్ లు ఆశా వర్కర్లు తదితర సిబ్బందితో పాటు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ తరపున కోవిడ్ కమాండ్ కంట్రోల్ టీం కూడా అందరికీ అందుబాటులో ఉంటుందని ఎమ్మెల్యే కిలారి రోశయ్య చెప్పారు. అత్యవసర పరిస్థితికి సంబంధించిన ఆక్సిజన్ బెడ్స్ గాని, మరి ఏ ఇతర అత్యవసర పరిస్థితిలో ఉన్న పేషెంట్లకు గానీ అక్కడగల డాక్టర్లు,నోడల్ ఆఫీసర్ ల ద్వారా తగు జాగ్రత్త సలహాలతో మెరుగైన వైద్యం కొరకు సంబంధిత హాస్పిటల్స్ కు రికమండ్ చేయడం జరుగుతుందని చెప్పారు. కావున ఈ కోవిడ్ కేర్ సెంటర్ ద్వారా తగు నియమ నిబంధనలతో ఈ అవకాశమును అందరూ వినియోగించు కో వలసినదిగా ఆయన కోరారు. అదేవిధంగా ఎమ్మెల్యే కిలారి రోశయ్య పొన్నూరు రూరల్ గ్రామమైన పచ్చలతాడిపర్రు గ్రామం లో కొత్తగా ఏర్పాటు చేసిన కోవిడ్ కేర్ సెంటర్ ను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ పద్మనాభుడు, డాక్టర్ రత్న బాబు, నోడల్ ఆఫీసర్ ఆర్. నాగవేణి తదితర కోవిడ్ వైద్యసిబ్బంది, వై ఎస్ ఆర్ సి పి కోవిడ్ కమాండ్ కంట్రోల్ టీం సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.


పూలే - అంబేడ్కర్ రాజ్యాధికార సమితి (PARS)
అంబేడ్కర్ రాజనీతి మూవ్‌మెంట్ (ARM)
(A Unit of JAC Regn. No. 1047 of 2016)
Central Office: # 6-2-29/3/12, 3rd Floor, Doublat Plaza, Lakdi-Ka-Pool, Hyderabad - 500 004
https://ambedkarrajaneethi.com E-mail : ambedkarrajaneethimovement@gmail.com

ఆత్మ గౌరవ పరిరక్షణే మన లక్ష్యం - రండి కదలిరండి

బహుజన మిత్రులారా !
జై భీమ్

భారత దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 74 సంవత్సరాలు అయినప్పటికీ 85% బహుజనుల సమస్యలు సమస్యలుగానే ఉంటున్నాయి.

అత్యధిక జనాభా కలిగి ఉన్న బహుజనులు కూడా, బహుజన సమస్యలను మెమోరాండం ద్వారానే ప్రభుత్వాలను అడుక్కుంటున్నాం. సమస్యలు అర్థం కాని అల్పసంఖ్యాకులు ఈ దేశాన్ని ఏలుతున్నారు. మన దేశాభివృద్ధి జరగాలంటే సమస్యలకు పరిష్కారం తెలిసిన బహుజనులు, పూలే పోరాట పటిమతో బాబాసాహెబ్ డా॥ అంబేడ్కర్‌గారు రాజ్యాంగం ద్వారా కల్పించిన హక్కులతో ఒకరి సమస్యను ఒకరు సమర్ధించు కుంటూ చేయి చేయి కలిపి సాదిద్దాం. బహుజన కులాల మధ్య అంతరాలను తొలిగించి సభ్యత్వాలను పెంపొందిస్తూ బహుజనుల ఆత్మ గౌరవాన్ని కాపాడుకొందాం.

సమ సమాజ స్థాపనకు ఈ సామాజిక ఉద్యమంలో లక్షలాది మంది మెంబర్స్‌గా చేరడం వల్ల మన సమస్యలను మనమే సాధించుకొవడమే కాకుండా బహుజన రాజ్యాధికారం వైపు నడిపించగలము.

సమసమాజ స్థాపనకు పూలే అంబేడ్కర్ రాజ్యాధికార సమితి (PARS) ఆశయాల పట్ల అవగాహన కల్పించడానికి రండి కదలి రండి.

1. రిజర్వేషన్ల వల్ల రాష్ట్రం నాశనం అవుతుందని కొంతమంది అల్ప సంఖ్యాకులయిన పాలక కులాల వారు బాధపడుతున్నారు. అందువల్ల భారత రత్న బాబా సాహెబ్ డా॥ బి.ఆర్. అంబేడ్కర్ గారు భారత రాజ్యాంగ పీఠికలో ప్రతిపాదించిన సమానత్వ సిద్ధాంతం ప్రకారం రిజర్వేషన్లను జనాభా ప్రాతిపదికన అన్ని రంగాల్లో అవకాశాలు కల్పిస్తూ మీరెంతో మీకంత (మీ జనాభా ఎంతో మీకంత రిజర్వేషన్) అని ప్రతిపాదిస్తుంది.
2. మహిళలను అబలలుగా ఈ సమాజం చిత్రీకరిస్తుంది. కాబట్టి అబల కాదు సబల అని నిరూపించడానికి అన్ని రంగాల్లో మహిళలకు 50% రిజర్వేషన్లు కల్పించాలని ప్రతిపాదిస్తుంది.
3. ఏ కులం సమస్యలు ఆ కులం వారికే తెలుస్తాయి. కానీ 40 లక్షల జనాభా ఉన్న కులాలు ఇంకా అసెంబ్లీ మెట్లు ఎక్కలేదు. కాబట్ట 5 లక్షల జనాభా ఉన్న ప్రతి కులం నుండి నాయకులను అసెంబ్లీకి ఎమ్మెల్యేలుగా పంపాలని ప్రతిపాదన.
4. బహుజన సమస్యలను సంవత్సరాల తరబడి పరిష్కారం కాకుండా పేద వాడిని ఇంకా పేదవాడుగా.... గుడిసెలను ఇంకా పూరిగుడిసెలుగా... మురికి వాడలను ఇంకా మురికి కుపాలుగా చేస్తూ.. అల్ప సంఖ్యాక వర్గం పరిపాలిస్తున్నారు. అందువల్ల దేశాభివృద్ధి కావాలంటే సమస్యలను పరిష్కరించే సత్తా ఉన్న అత్యధిక జనాభా కలిగిన బీసీలను ముఖ్యమంత్రిగా ఎన్నుకోవాలనేది ప్రతిపాదన.

ఈ ప్రతిపాదలను అంగీకరించే ప్రతి ఒక్కరూ వారి వారి కుటుంబ సభ్యులతో సహా www.ambedkarrajaneethi.com వెబ్సైట్ ద్వారా పూలే అంబేడ్కర్ రాజ్యాధికార సమితి (PARS) లో సభ్యులుగా చేరి సమాజంలోని అందరికి అవగాహన కల్పించి, బహుజన ఆత్మగౌరవాన్ని పరిరక్షించుకునేందుకు రండి.. కదలి రండి...

రెండు తెలుగు రాష్ట్రాలలో రాష్ట్ర, జోనల్, పార్లమెంట్, అసెంబ్లీ, మండల స్థాయిలలో కమిటీల నిర్మాణం జరుగుతుంది.
ఈ కమిటీలలో కనీసం 21 మంది లేదా అంతకంటే ఎక్కువమంది సభ్యులుగా ఉంటారు.
అ కమిటీలలో కనీసం ఏడు కులాలనుండి లేదా అంతకంటే ఎక్కువ కులాల నుండి ప్రాతినిధ్యం కలిగివుంటుంది
అసక్తి ఉన్నవారు సంప్రదించగలరు

ఆంధ్రప్రదేశ్
డా॥ ప్రత్యూష సుబ్బారావు కన్వీనర్, 9030644440
డా॥ పి. పరమ శివన్, 9440077239
యం. కమలాకర్ రావు, 9393921011
సొంటి నాగరాజు, 9959488555
హనుమంత్‌రావు

తెలంగాణ
అరెపల్లి రాజేందర్, స్టేట్ వర్కింగ్ కన్వీనర్, 9440918371
ఉప్పు సత్యనారాయణ, 8688300704
మల్లెల రామనాథం, 9346939481
డి. గోవర్ధన్, 9963300551

Central Working Committee Members :
జె.బి. రాజు బహుజన IIS-vrs, నిశాంత్ బహుజన
డా॥ గూడూరు సీతామహాలక్ష్మీ 8008840506
దూలపల్లి వాణి
గుంజి నరసింహా రావు 7995914086
నేషనల్ కన్వీనర్ డా॥ కె. శివభాగ్యారావు బహుజన IRS-vrs
జై భీమ్... జై ఫూలే... జై భారత్

# ప్రజాపాలన

**సంపాదకీయం**

**గురువారం 13, మే 2021**


## మౌనమేల మోదీ, ఈ విషాద వేళ..

గడచిన కొద్ది రోజులుగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ గంభీరమైన మౌనాన్ని పాటిస్తున్నారు. పిఐబిలో కొన్ని సందర్భాల్లో రోజుకు నాలుగైదు ఉపన్యాసాలు చేస్తూ కనపడిన మోదీ ఇప్పుడు ట్వీట్లు, సంతాప సందేశాలకే పరిమితమవుతున్నారు. మోదీకి సన్నిహితులు, వారణాసిలో ఆయన విజయానికి దోహదం చేసిన వారు కూడా కరోనాకు గురై మరణిస్తుండడం ఆయనకు అత్యంత బాధాకరంగానే ఉంటుంది. "మా నాయకుడు మౌనంగా ఉన్నారంటే ఏదో ఒక గొప్ప వ్యూహాన్ని రచిస్తూనే ఉండాలి. అన్ని వైపులా విమర్శలు ఎదురవుతున్న ఈ సమయంలో ఆయన ఆత్మరక్షణలో పడిఉండవచ్చుకాని ఆత్మస్థైర్యం మాత్రం కోల్పోలేదు" అని ఒక సీనియర్ బిజెపి నాయకుడు ప్రధానమంత్రి నరేంద్రమోదీ మౌనంపై వ్యాఖ్యానించారు. కరోనాకు గురై వేలాది మంది కుప్పలు తెప్పలుగా మరణిస్తున్నారు. వైద్య, ఆరోగ్య వ్యవస్థలు కుప్పకూలాయి. ఆర్థికవ్యవస్థ తీవ్ర సంక్షోభంలో ఉన్నది. ఈ సమయంలో ప్రధానమంత్రి 2014 తొలి రోజుల్లో కలిగించినంత ఆత్మవిశ్వాసాన్ని ఎలా కలిగించగలరు? అని అడిగితే "అదీ మేము కూడా ఆలోచిస్తున్నాము.. కాని ఆయన పై మేము నమ్మకం కోల్పోలేదు" అని ఆయన జవాబిచ్చారు. ఒక రాజకీయ నాయకుడు పరిపాలనలో వైఫల్యాన్ని ఎదుర్కొన్నప్పుడల్లా ఎన్నికల్లో విజయానికి శాయశక్తులా కృషిచేస్తారు. తనపై వస్తున్న విమర్శలన్నిటికీ పశ్చిమ బెంగాల్?లో ఘన విజయంతో సమాధానం చెప్పాలని మోదీ ఆశించినందువల్లే అన్ని ఆయుధాలను ఆ రాష్ట్రంలో ప్రయోగించారు. ఎన్నికల కమిషన్‌ను జేబు సంస్థగా ఉపయోగించుకున్నారు. కాని ఆ విజయం కూడా లభించకపోవడంతో మోదీ హతాశుడైనట్లు కనిపిస్తోంది. బెంగాల్?లో పరాజయం కన్నా మోదీకి ప్రజల ముందు కేవలం బూటకపు ప్రచారం చేసుకునే నేతగా మిగిలిపోవడం ఎక్కువ బాధిస్తున్నట్లు కనిపిస్తోంది. పెద్ద నోట్ల రద్దు, పుల్వామా–బాలాకోట్?లు, అయోధ్యలో రామమందిరం శంకుస్థాపన, కశ్మీర్లో 370 అధికరణ రద్దు మొదలైనవి చరిత్రపుటల్లో నిలిచిపోయినా అవేవీ కష్టకాలంలో బీజేపీని ఆదుకునేవిగా కనపడడం లేదు. ఎడా పెడా విదేశీ పర్యటనలు, అమెరికా అధ్యక్షుడిని ఆలింగనం చేసుకోవడం, ఆత్మనిర్భర్ ప్యాకేజీలు, ప్రభుత్వ రంగ సంస్థల్ని అమ్మేయాలన్న నిర్ణయాలు, వాక్సిన్ కోసం ప్రదర్శించిన హడావిడి వంటివి విఫల ప్రయోగాలుగా మిగిలిపోయాయి. ఒకప్పుడు ఆసక్తి కలిగించి, చర్చను రేకెత్తించిన ప్రసంగాలు ఇప్పుడు చాలా పేలవంగా కనిపిస్తున్నాయి. విదేశీ మీడియా, స్వదేశీ మీడియా, ఆఖరుకు సోషల్ మీడియా కూడా మోదీని గతంలో కంటే ఎక్కువ విమర్శిస్తున్నాయి. ఆయన హావభావాలు, వేష ధారణ, నాటకీయ చర్యలు ప్రజలకు బాగా అర్థమైనట్లు కనిపిస్తున్నాయి. ఒక్క మాటలో చెప్పాలంటే ప్రధానమంత్రి ఇప్పుడు అమ్ముల పొదిలో అన్ని ఆయుధాలూ ఖర్చు చేసుకుని పాశుపతాస్త్రం కోసమో, బ్రహ్మాస్త్రం కోసమో ధ్యానిస్తున్నట్లు కనిపిస్తోంది. బహుశా మోదీ మౌనానికి ఇదే కారణమేమో. కాలం అన్ని ప్రశ్నలకు సమాధానం చెబుతుందని అంటారు కాని మౌనం అన్ని ప్రశ్నలకు సమాధానం చెప్పదు. శ్మశానాల్లో శవాలకు కూడా స్థానం దొరకని సమయంలో, గ్రామాల నుంచి నగరాల వరకు రోదనలు వినపడని రోజులు లేనప్పుడు, ప్రభుత్వ అసమర్థత కొట్టొచ్చినట్లు కనపడుతుండగా, రాష్ట్రాల నుంచి ప్రశ్నలు తలెత్తుతుండగా, న్యాయస్థానాల ముందు ప్రభుత్వ న్యాయవాదులు తలదించుకుంటుండగా మౌనం పాటించడం వ్యూహం కాదు, సమాధానం చెప్పుకోలేని నిస్సహాయతే అవుతుంది. నిజానికి ఈ సమాధానాలు చెప్పుకోవాల్సిన అవసరం లేని పరిస్థితిని మోదీయే కల్పించారు. దేవెగౌడ లాంటి మైనారిటీ పార్టీ నేత ప్రధాని అయినప్పుడు కూడా రాష్ట్రాల వారీగా ప్రధానమంత్రి కార్యాలయానికి సీనియర్ విలేకరులను పిలిచి తనను పరిచయం చేసుకుని సలహాలు ఇవ్వమని కోరారు. కాని గడచిన ఏడేళ్లలో మోదీ ఒక్కసారి కూడా విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేయలేదు. ప్రజల మధ్యకు వెళ్లి కరచాలనం చేసి వారితో ఆహ్లాదంగా ముచ్చటించలేదు. అసలు సంభాషణ, చర్చ అన్న పదాలకే తాను వ్యతిరేకం అన్న భావనను కల్పించారు. ప్రశ్నించినవారికి ఊపిరాడని పరిస్థితి కల్పించారు. తనకు వ్యతిరేకంగా ఉన్న ప్రతి వాతావరణాన్నీ వాస్తవాలతో నిమిత్తం లేకుండా భక్తుల అండతో, భావోద్వేగాలతో తిప్పిగొట్టే ప్రయత్నం చేశారు. ఆఖరుకు పార్లమెంటులో కూడా ఆరోగ్యకరమైన, విస్తృతమైన చర్చలకు ఆస్కారం లేకుండా చేసి ఏకపక్షంగా దేశ భవిష్యత్తుపై తీవ్ర ప్రభావం చూపే బిల్లులను ఆమోదింపచేశారు. 2014లో అఖండమైన మెజారిటీ వచ్చిన తర్వాత ప్రజల మధ్య తిరుగుతూ, పార్లమెంటులో ఆరోగ్యకరమైన చర్చలను ప్రోత్సహిస్తూ, మంత్రివర్గంలో ప్రజాస్వామిక వాతావరణాన్ని కల్పిస్తూ, ప్రతి ఆరునెలలకోసారి విలేకరులను పిలిచి వారి వాగ్బాణాలకు ప్రతిబాణాలు సంధిస్తూ ఉంటే ఇవాళ నరేంద్ర మోదీ ఇంత ఆత్మరక్షణలో పడాల్సిన పరిస్థితి ఉండేది కాదేమో. కాని రాజకీయాల్లో వ్యూహాత్మక మౌనం అనేక సందర్భాల్లో అవసరం అవుతుందని, మోదీ మౌనాన్ని తక్కువ అంచనా వేయడానికి వీలు లేదని ఆయన సన్నిహితులు అంటున్నారు. వారి ప్రకారం మోదీ గతంలో అనేక అవమానాలకు, సంక్షోభాలకు గురైనప్పుడల్లా మౌనం పాటించారు. ప్రత్యర్థుల ఎత్తులకుపై ఎత్తులు వేశారు. అనుకున్నది సాధించేవరకూ ఓపికగా నిరీక్షించారు. ముఖ్యమంత్రి పదవీ, చివరకు ప్రధానమంత్రి పదవీ ఆయనకు అదే ఓపిక ఫలితంగా లభించింది. ఢిల్లీలో పార్టీలో ఎదురు లేకుండా చేసుకుని పార్టీని పూర్తిగా హస్తగతం చేసుకున్నారు. అద్వాణీ లాంటి వారు తెరవెనుకకు జారిపోగా, ఒకప్పటి అద్వాణీ సన్నిహితులను అడ్డులేకుండా చేసుకున్నారు. గతానికి ప్రతీక అయిన అశోకా రోడ్ బీజేపీ కార్యాలయాన్నివదిలేసి దీనదయాళ్ రోడ్డులో అద్భుతమైన, ఆధునికమైన భవన్?ను నిర్మించుకున్నారు. ఒకరకంగా అది ఇప్పుడు మోదీ భవన్. ఇప్పుడు గత వ్యవస్థల్ని కుప్పకూల్చే క్రమంలో కొత్త పార్లమెంటు, కొత్త ప్రధానమంత్రి కార్యాలయంతో సెంట్రల్ విస్తాను రూపుదిద్దుకునే పనిలో ఉన్నారు. మోదీ ప్రధాని అయిన తర్వాత ప్రతిపక్షాలు నిర్వీర్యం అయ్యాయి. వ్యవస్థలు దాసోహం అయ్యాయి. ఎప్పుడు ఏ దాడి జరుగుతుందో అని ప్రత్యర్థులు భయపడాల్సిన పరిస్థితి నెలకొన్నది. ఇవన్నీ ప్రశ్నలకు ఆస్కారం లేని మౌనం వల్ల లభించిన ఫలితాలే. ఈ నేపథ్యంలో మోదీ మౌనం ప్రమాదకరం అని భావించేవారు కూడా లేకపోలేదు. ఆయనది అపజయాన్ని అంత తేలికగా ఆమోదించే మనస్తత్వం కాదు. కనుక ఈ మౌనం ఆయనకు ఒక ఆయుధంలా ఉపయోగపడుతుందా, లేక ఆయన మౌనంపై జనం ఆగ్రహం ఆయుధంలా మారుతుందా అన్నది ఇప్పుడే చెప్పడానికి వీల్లేదు. వాస్తవం ఏమంటే దేశంలో మోదీ బలహీనపడ్డా ప్రతిపక్షాలు జాతీయస్థాయిలో బలోపేతం అయ్యే పరిస్థితి అంతగా కనపడడం లేదు. ఇటీవల అయిదు రాష్ట్రాల్లో కాంగ్రెస్ పేలవమైన పనితీరు కనిపించడానికి– ప్రజలతో పార్టీకి బలమైన సంబంధాలు లేకపోవడం, ముఠా తగాదాలు కారణమని వర్కింగ్ కమిటీ సమావేశంలో నివేదిక సమర్పించారు. కనీసం బెంగాల్ ఎన్నికల తర్వాతైనా కాంగ్రెస్ పుంజుకునేందుకు బలమైన కార్యాచరణ ప్రణాళిక రూపొందిస్తారనుకుంటే వర్కింగ్ కమిటీ కేవలం శవపరీక్ష చేసేందుకు జరిగిన సమావేశంగా ముగిసింది. నిజానికి దేశంలో మూడు రాష్ట్రాలలో (పంజాబ్, ఛత్తీస్ ఘడ్, రాజస్థాన్) కాంగ్రెస్ అధికారంలో ఉన్నది. పది రాష్ట్రాల్లో (మధ్యప్రదేశ్, కర్ణాటక, గుజరాత్, ఉత్తరాఖండ్, తెలంగాణ, అస్సాం, హర్యానా, హిమాచల్ ప్రదేశ్, సిక్కిం, కేరళ) కాంగ్రెస్ ప్రతిపక్షంలో ఉన్నది. కనీసం పది రాష్ట్రాల్లో బీజేపీతో ముఖాముఖి తలపడే పరిస్థితి కాంగ్రెస్?కు ఉన్నది. పశ్చిమ బెంగాల్, తమిళనాడు, మహారాష్ట్ర, బీహార్, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ వంటి రాష్ట్రాల్లో బలమైన ప్రాంతీయ పార్టీలున్నాయి. వివిధ రాష్ట్రాల్లోని దాదాపు 200 స్థానాల్లో కాంగ్రెస్ గట్టి పోటీనీయగలిగిన పరిస్థితి ఉన్నది. అయినప్పటికీ జాతీయ స్థాయి లోను, వివిధ రాష్ట్రాల్లోనూ కాంగ్రెస్ ఒక రక్తం చల్లారిన సంస్థగా మిగిలిపోయింది. బ్రహ్మాండమైన మెజారిటీతో అధికారంలోకి వచ్చిన ఒక దేశ ప్రధానమంత్రి ఇవాళ అత్యంత సంక్షోభంలో చిక్కుకుపోయి, మౌనం పాటించాల్సిన స్థితిలో ఉన్న సమయంలో కూడా ప్రకటనలకూ, ట్వీట్లకూ పరిమితమై ఒక ప్రజాసంస్థగా తన్ను తాను నిరూపించుకోలేకపోతున్నది. ప్రతిపక్షంలో ఒక జాతీయ పార్టీ అన్నది లేకపోతే ప్రాంతీయ పార్టీలు తమ రాష్ట్రం దాటి బయటకు రావడం అంత సులభం కాదు. పశ్చిమబెంగాల్?లో మమతా బెనర్జీ అఖండమైన మెజారిటీతో గెలిచారో లేరో బెంగాల్?లో హింసాకాండ ప్రజ్వరిల్లి ఆత్మరక్షణలో పడిపోవాల్సిన పరిస్థితి ఏర్పడింది.

ఇక రానున్న అయిదేళ్ళూ ఆమెను బెంగాల్ దాటకుండా ఎలా అడ్డుకోవాలో, మిగతా ప్రాంతీయ నేతలను ఎలా చెప్పుచేతల్లో ఎలా ఉంచుకోవాలో మోదీకి బాగా తెలుసు. మోదీ ఇవాళ ఆత్మరక్షణలో పడ్డందువల్ల మౌనం పాటిస్తున్నారని, ఆయన తిరిగి బలం పుంజుకునే అవకాశాలు లేవని ప్రతిపక్షాలు సంబరపడితే వారికి ఒరిగేదేమీ లేదు. మోదీ మౌనం పాటించినా, మాట్లాడినా దానివెనుక ఒక బలమైన భావజాలం ఉన్నది, ఆ భావజాలాన్ని ఢీకొనేందుకు వారు సంసిద్ధం కావాలి. తాను ఎక్కువకాలం మౌనం పాటించలేనని మోదీకి కూడా తెలుసు.

## హౌస్‌ఫుల్ బోర్డ్

ఒకటి తర్వాత ఒకటి
క్రమశిక్షణతోజి
గాలి తీసిన దేహాల వరుసలు
శ్వాసతో పనిలేదని
శాశ్వత నిష్క్రమణానికి
వాంగ్మూలం రాసిన శరీరాలు
ఇక్కడ హౌస్‌ఫుల్ బోర్డు
గేటు మెడకు వేలాడుతోంది
ఆర్తనాదాలన్నీ
శూన్యంలో కలుస్తున్నాయి
కన్నీళ్ళన్నీజి
కనురెప్పల మాటున దాగున్నాయి
ఊపిరి పిడికిలిలో బంధించి
గట్టిగా ఊదిన
కృత్రిమ గాలి బుడగకై
పడిగాపులు కాస్తున్నాయి
ఇక్కడ హౌస్‌ఫుల్ బోర్డు
కొత్తగా దర్శనమిస్తోంది
ఆశ్చర్యానికి తొడుగులేసి
ఆలోచనకు సానబట్టాలి
ఇక్కడ శవాలు కూడా
ఒక క్రమ పద్ధతి పాటిస్తున్నాయి
సమాధానాలు ఉండవు
ప్రశ్నలకు తలూపే ప్రశ్నే ఉండదు
తొలి చూపులు
కడసారి చూపులనే
తారతమ్యాలు ఉండవు
కంచమైనా మంచమైన
గేటుకు అవతలి పక్కనే
ఇప్పుడు ఎక్కడ చూసినా
హౌస్‌ఫుల్ బోర్డులే
ఏమైందని అడిగే తీరికలేదు
ఏమైనావని తొంగి చూసే
సమయం అసలే లేదు
ఎవరి ఏడుపులు వారివే
లోపల ఖాళీ లేదు
చావైనా రేవైనా
అంతా వీధి గుమ్మంలోనే.

## కరోనా కష్టకాలంలో ఇదీ తక్షణ కర్తవ్యం!

తెలంగాణలో కరోనా కరాళ నృత్యం చేస్తోంది. అనధికారికంగా రోజుకి వందల మంది ఈ రోగం బారినపడి చనిపోతున్నారు. తగినన్ని ఆసుపత్రులు, బెడ్స్, మందులు, అంబులెన్సులు, వెంటిలేటర్స్, డాక్టర్లు, నర్సులు, సహాయ సిబ్బంది, తగినంత ఆక్సిజన్ లేకపోవడం కొవిడ్ మరణాలకు కారణమవుతున్నాయి. ఇందులో అతి పెద్ద సమస్య ఆక్సిజన్ బెడ్స్. ప్రస్తుతం రాష్ట్రంలో ఆక్సిజన్ బెడ్స్ సంబంధించిన వివరాలు తీసుకున్నట్లయితే ప్రభుత్వ ఆస్పత్రులలో 12000, ప్రైవేటు టీచింగ్ ఆసుపత్రులలో 4500, కార్పొరేట్ ఆసుపత్రులలో 22,000, మొత్తం 38,500 ఆక్సిజన్ బెడ్స్ అందుబాటులో ఉన్నాయి. ఇందులో రకరకాల కారణాల వలన 32 వేల బెడ్స్ మాత్రమే నికరంగా అందుబాటులో ఉంటాయి. మన రాష్ట్ర జనాభా నాలుగు కోట్లు. ఒక అంచనా ప్రకారం ప్రతి 100 మందిని టెస్ట్ చేస్తే 20 మందికి కొవిడ్ ఉన్నట్లు తెలుస్తోంది. అంటే రాష్ట్రంలో ప్రస్తుతం సుమారు 80 లక్షల మందికి కొవిడ్ ఉన్నట్లు అంచనా. ఈ రేటు ఇంకా పెరగడానికి అవకాశం ఉంది. ప్రతి 100 మంది రోగులలో తక్కువలో తక్కువ రెండు శాతం మందికైనా ఆక్సిజన్ అందించాల్సిన అవసరం ఉంటుంది. ఈ లెక్కన ఏరోజైనా ఈ 80 లక్షల మంది రోగులలో రెండు శాతం అంటే ఒక లక్షా అరవై వేల మందికి ఆక్సిజన్ బెడ్స్ అవసరం ఉంటాయి. అంటే రాష్ట్రంలో ఇంకా లక్షా 30వేల ఆక్సిజన్ బెడ్స్‌ని సిద్ధం చేయాల్సిన అవసరం ఉంది. దురదృష్టం ఏంటంటే రాష్ట్రంలో ఒక్క ఆక్సిజన్ జనరేషన్ యూనిట్ కూడా లేకపోవడం. ఇప్పుడిప్పుడే గాంధీ ఆసుపత్రిలో ఒక యూనిట్‌ను నిర్మిస్తున్నారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వం చురుకుగా కదలాల్సిన అవసరం ఉంది. విపత్తు నిర్వహణ చట్టం%--%2005 ప్రకారం ప్రభుత్వానికి సంక్రమించిన అన్ని రకాల అధికారాలు ఉపయోగించి రాష్ట్రంలో ప్రభుత్వ, ప్రైవేటు సంస్థలలో అందుబాటులో ఉన్న అన్ని రకాల వనరులను కొవిడ్ కట్టడికి సమర్థంగా ఉపయోగించాలి. తక్షణమే ముఖ్యమంత్రి ఆధ్వర్యంలో వార్‌రూమ్ ఏర్పాటు చేసి కొవిడ్ ఆస్పత్రులను, మానవ వనరులను, ఆక్సిజన్, మందులు, టీకాలు, బెడ్లు, వెంటిలేటర్లు, అంబులెన్స్‌లు మొదలైన అవసరాలన్నీ గుర్తించి జిల్లా వారీగా హైదరాబాద్‌తో సమన్వయంతో కృషి చేయాలి. ముఖ్యమంత్రి, ఆరోగ్యశాఖ మంత్రి, ఆరోగ్యశాఖ సెక్రెటరీ, ముఖ్య అధికారులు ప్రతిరోజూ ఈ వార్‌రూమ్‌లో రెండుపూటలా హాజరై, అన్ని రకాల నిర్ణయాలను ఎప్పటికప్పుడు తీసుకోవాలి. ఉదాహరణకు ఆక్సిజన్ సరఫరాదారులు ఎవరూ టెండర్లలో పాల్గొనరు. ఎందుకంటే ఈ సమయంలో దేశంలో ఆక్సిజన్ కొనే రాష్ట్రాలు కార్పొరేట్లు చాలా మంది లైన్‌లో ఉన్నారు కాబట్టి. దేశంలో, అంతర్జాతీయంగా ఎక్కడ ఆక్సిజన్ దొరికితే అక్కడి నుండి అదే రోజు కొనుక్కోవాలి. ఇలాంటి నిర్ణయాలు వార్‌రూమ్‌లోనే తీసుకోవాల్సి ఉంటుంది. తక్షణమే రాష్ట్రానికి ఆరోగ్య శాఖ మంత్రిని నియమిస్తే నిర్ణయాలు తీసుకోవడానికి అధికా రులకు అవకాశం కలుగుతుంది. రాష్ట్రంలోని అన్ని పబ్లిక్ హెల్త్ సెంటర్‌లు, కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌లు, ఏరియా హాస్పిటల్‌లు, డిస్ట్రిక్ట్ హాస్పిటల్‌లను కొవిడ్ ఆస్పత్రులుగా మార్చి వేయాలి. ఆస్పత్రిలో ఉన్న 70 శాతం బెడ్‌లను ఆక్సిజన్ బెడ్‌ల కింద మార్చాలి. మండల స్థాయిలో ఉన్న పబ్లిక్ హెల్త్ సెంటర్‌లో కనీసం కొత్తగా పది ఆక్సిజన్ బెడ్స్‌ను ఏర్పాటు చేయాలి. ఢిల్లీలో ఏర్పాటు చేసినట్లు 10,000 బెడ్ల ఆస్పత్రి కనీసం పాత జిల్లాకు ఒకటి చొప్పున ఏర్పాటు చేయవలెను. వీటిలో 20 శాతం బెడ్స్ ఆక్సిజన్ బెడ్స్‌గా ఉండాలి. ప్రతి కొవిడ్ ఆసుపత్రి ముందు సమస్త వివరాలూ తెలియచెప్పే సమాచార బోర్డు ఏర్పాటు చేయాలి. అలాగే ప్రైవేటు ఆసుపత్రులకు సంబంధించి కొవిడ్ చికిత్సకు ఫీజు వివరాలు ప్రజలకు తెలిసేటట్లుగా ఆన్‌లైన్‌లో ఉంచాలి. ముప్పై మూడు జిల్లాల కలెక్టర్లకు ప్రత్యేక నిధులు, జిల్లాకు కనీసం పది కోట్ల చొప్పున తక్షణమే మంజూరు చేయాలి. ప్రతి రెండు జిల్లాలకు ఒక సీనియర్ ఐఏఎస్ ఆఫీసర్‌ను కొవిడ్ ప్రత్యేక అధికారిగా నియమించాలి. ఆంధ్రలో గత సంవత్సరం నుండి ఇలాంటి అధికారులు కొవిడ్ మీద ప్రత్యేకంగా పని చేస్తున్నారు. గాంధీ ఆస్పత్రికి, టిమ్స్ ఆస్పత్రికి ప్రత్యేకంగా ఐఏఎస్ ఆఫీసర్లను అపాయింట్ చేయాలి. కొవిడ్ మహమ్మారి ఇంకా ఎన్ని నెలలు, సంవత్సరాలు ఉంటుందో తెలియదు. ఇప్పటికైనా ప్రతి జిల్లాకు ఒకటి చొప్పున, హైదరాబాదులో ఐదు ఆక్సిజన్ ఉత్పత్తి కేంద్రాలను నెలకొల్పాలి. ఈ కేంద్రాలు ఎప్పటికైనా అవసరమే. కొవిడ్ ఆస్పత్రిలో తగినంత మంది డాక్టర్‌లు, నర్సులు, సిబ్బంది లేకపోవడం మూలాన రోగులు చనిపోతున్నారు. తక్షణమే ఎక్కువ జీతం ఇచ్చి కొత్త డాక్టర్లను, సిబ్బందిని సమకూర్చుకోవాలి. గ్రామీణ స్థాయి ఆరోగ్య కేంద్రాల్లోని పి.జి డాక్టర్లను ఆస్పత్రులకు వాడుకోవచ్చు. డాక్టర్లు, నర్సులు ఇతర వైద్య సిబ్బందికి ప్రస్తుతం ఇచ్చే జీతం కంటే రెండు రెట్లు ఎక్కువగా ఇవ్వాల్సిన అవసరం ఉంది. ఎందుకంటే వారు తమ ప్రాణాలను లెక్కచేయకుండా సేవలు అందిస్తున్నారు కాబట్టి. కొవిడ్ పరీక్షలు చేయించుకోవడానికి తగినన్ని ప్రభుత్వ పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేయాలి. ప్రభుత్వ బడులు, కార్యాలయాలు, భవనాలను ఈ కేంద్రాలకు ఉపయోగించుకోవచ్చు. చనిపోయిన కొవిడ్ రోగుల శవాలను వారి బంధువుల సమక్షంలో వారి గ్రామ శ్మశాన వాటిక వరకూ రవాణా చేసే బాధ్యత ప్రభుత్వం తీసుకోవాలి. రోగుల బంధువులు నుంచి మాఫియా ఒక్క రూపాయి కూడా తీసుకోకుండా కట్టుదిట్టమైన వ్యవస్థను ప్రభుత్వం ఏర్పాటు చేయాలి. రోగుల శవాలను రవాణా చేయడానికి మారుతి ఓమ్ని వంటి మామూలు వ్యాన్లను చిన్న మార్పులతో అవసరానికి ఉపయోగించుకోవచ్చు. ప్రతి కొవిడ్ ఆసుపత్రి దగ్గర రోగులకు, బంధువులకు ఉపయోగపడే సమాచార బోర్డులతో పాటు, సమస్య వచ్చినప్పుడు ఆస్పత్రి అధికారితో మాట్లాడే ఫోన్ నెంబర్ అందుబాటులో ఉంచాలి. చిన్నపాటి లక్షణాలు ఉన్నవాళ్లు, కరోనా రోగులు సంప్రదించడానికి కౌన్సిలింగ్ సెంటర్లు చాలా అవసరం. రాష్ట్రంలోని అన్ని వైద్య విద్యాసంస్థలలో చదువుతున్న విద్యార్థులతో ఈ సెంటర్లను ఏర్పాటు చేయవచ్చు. కాల్ సెంటర్ వ్యవస్థ ద్వారా కూడా ఇలాంటి సెంటర్లను నడపవచ్చు. తద్వారా వ్యాప్తినీ, మరణాలను కూడా తగ్గించవచ్చు. రాష్ట్రంలో అనేక స్వచ్ఛంద సంస్థలు ప్రభుత్వంతో కలిసి పనిచేయడానికి ముందుకు రావడం మంచి విషయం. కానీ ప్రభుత్వం ఈ దిశగా ఎలాంటి నిర్ణయం తీసుకోకపోవడం బాధాకరం. ఈ విపత్కర పరిస్థితుల్లో ప్రభుత్వం కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ విధానంలో వివిధ కంపెనీల నుంచి ఆర్థిక వనరులను సమకూర్చుకోవచ్చు. ఈ దిశగా కూడా ప్రభుత్వం ఆలోచించినట్లు కనబడటం లేదు. తెలంగాణ ముఖ్యమంత్రి సహాయ నిధికి పెద్ద మొత్తంలో దాతలు సహాయం చేస్తున్నట్లు వార్తలు వస్తున్నాయి. దీనికి సంబంధించిన వివరాలు ఆన్‌లైన్‌లో ఉంచితే బాగుంటుంది. లాక్‌డౌన్ కాలంలో పేదలకు నెలకు ఐదు వేల రూపాయలు చొప్పున ప్రభుత్వం సహాయం చేయాలి. రైతు భరోసా పేరు మీద ధనిక రైతులకు డబ్బులు వెదజల్లడం కంటే ఇలా పేదలను ఆదుకోవడం ప్రభుత్వానికి మంచిది. దీర్ఘకాలిక ప్రణాళికలో భాగంగా ప్రజా ఆరోగ్య వ్యవస్థను పటిష్ఠ పరిచే విధంగా ప్రతి మండలంలో కనీసం ఒక 30 పడకల ఆసుపత్రి, ప్రతి అసెంబ్లీ నియోజకవర్గానికి ఒక వంద పడకల ఆసుపత్రి, ప్రతి జిల్లాకు ఒక 500 పడకల ఆసుపత్రి నిర్మించాలి. ప్రతి ఐదు వేల జనాభాకు ఒక ఆరోగ్య కేంద్రాన్ని, ఒక డయాగ్నొస్టిక్ సెంటర్ ఏర్పాటు చేయడం కూడా అవసరం. గ్రామ స్థాయి ఆరోగ్య కేంద్రాలకు అవసరమైన మేరకు మందులు, వైద్యులు, పరికరాలు సమకూర్చి వాటిని కార్పొరేట్ ఆస్పత్రి లాగా నడిపించాల్సిన బాధ్యత ప్రభుత్వానిదే. అవసరమయ్యే బడ్జెట్టు ఇచ్చుకోవడానికి తెలంగాణకు ఆర్థిక సత్తా ఉంది. చాలా పథకాలు, ప్రాజెక్టుల కంటే ప్రజారోగ్య వ్యవస్థ మీద పెట్టుబడి అత్యావశ్యకం. తెలంగాణ ప్రభుత్వం తక్షణమే సమస్య తీవ్రతను అర్థం చేసుకొని, పైన తెలిపిన పరిష్కార మార్గాలను ఆలోచించి, చర్యలను తీసుకున్నట్లయితే మహమ్మారిని గట్టిగా ఎదుర్కొనవచ్చు. ఇంత పెద్ద సమస్యను ఏ ఒక్క అధికారికో వదిలివేసి ఉదాసీనతతో వ్యవహరిస్తే చరిత్రలో అది ఒక మాయని మచ్చగా మిగిలిపోతుంది.



## కర్ఫ్యూ నిబంధనలు ఉల్లంఘించిన వాహనదారులపై జరిమానా:ఎస్ ఐ రాజశేఖర్

బెల్లంకొండ: (ప్రజా పాలన) కోవిడ్ దృష్ట్యా కర్ఫ్యూ నిబంధనలను ఉల్లంఘించిన వాహనదారులకు జరిమానా విధించడం జరిగిందని బెల్లంకొండ ఎస్ఐ. కే. రాజశేఖర్ తెలిపారు ఎస్సై మాట్లాడుతూ కర్ఫ్యూ అమలులో భాగంగా ప్రభుత్వం అనుమతించిన సంస్థలు తప్ప మిగిలిన వారు అందరూ మధ్యాహ్నం 12 గంటల తర్వాత ఉదయం 6 గంటల వరకు షాపులు మూసి వేయాలని ఈ సమయంలో కర్ఫ్యూ అమలులో ఉంటుందని ప్రజలు ఎవరైనా సరైన కారణం లేకుండా బయట తిరిగితే కేసు నమోదు చేయడం జరుగుతుందని ప్రభుత్వ ఉత్తర్వులు యొక్క ప్రాముఖ్యతను గుర్తించి ప్రజలందరూ ఇంట్లోనే ఉంటే మిమ్మలను మీరు కాపాడుకున్న వారు అవుతారని మీ చుట్టుపక్కల వారిని కూడా కాపాడిన వాళ్లు అవుతారని తెలిపారు చాలా పకడ్బందీగా అమలు జరుగుతుందని అనవసరంగా బయటకు తిరిగేవారు ఎంతటి వారైనా సరే ఉపేక్షించేది లేదని అలాంటి వాహనాలను సీజ్ చేసి వారిపై కేసులు నమోదు చేసి చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని వారు హెచ్చరించారు ఈ కార్యక్రమంలో ట్రైనింగ్ ఎస్ ఐ సత్యనారాయణ ఏ ఎస్ ఐ ముసలా రావు హెడ్ కానిస్టేబుల్ హుస్సేన్ కానిస్టేబుల్ హనుమంతరావు హోంగార్డులు షేక్ షరీఫ్. రామారావు నాయక్ ప్రసాద్ నాయక్ పాల్గొన్నారు.

## ప్రజలందరూ జాగ్రత్తలు పాటిస్తూ ఇండ్ల లోనే ఉండండి:టూ టౌన్ సిఐ కృష్ణయ్య



నరసరావుపేట, మే 12, ప్రజాపాలన ప్రతినిధి: ప్రజలందరూ ఈ జాగ్రత్తలు పాటిస్తూ లోనే ఉండాలని టూ టౌన్ సిఐ కృష్ణాయ తాసిల్దార్ రమణ నాయక్ అన్నారు.నరసరావుపేట పట్టణం నందు బుధవారం సాయంత్రం 5 గంటలకు బత్తుల మురళి స్వగృహమునందు 40 మంది ఆర్యవైశ్యులకు కరోనా ఇమ్యూనిటీపవర్ పెంచేందుకు 17 రకాల కలిగిన 1200 రూపాయల విలువగల కిట్లను పశ్చిమగోదావరి జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు కోన శ్రీనివాసరావు మరియు హనుమాన్ బాబు సోదరుల సహకారంతో శ్రీ వాసవి మిత్రమండలి ఆధ్వర్యంలో టూ టౌన్ సిఐ కృష్ణయ్య మరియు నరసరావుపేట తాసిల్దార్ రమణ నాయక్ చేతుల మీదుగా పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి బత్తుల మురళి, చేగు వెంకటేశ్వరరావు, వి ఎస్ పి సాంబశివరావు, కాకుమాను శ్రీనివాసరావు, పి కృష్ణ కుమారి, మండవ వెంకట రత్నం తదితరులు పాల్గొన్నారు .ఈ సందర్భంగా తాసిల్దార్ రమణ నాయక్ మాట్లాడుతూ కరోనా నిబంధనలు పాటిస్తూ తమ ఇండ్లలో ఉండి కిట్స్ లలో ఉండే వస్తువులను ఉపయోగించుకోవాలని అన్నారు. దాత కోన శ్రీనివాస రావు ని అభినందించారు అనంతరం శ్రీ వాసవి మిత్ర మండలి అధ్యక్షులు చేగు వెంకటేశ్వరరావు పట్టణ మాజీ అధ్యక్షులు బత్తుల మురళి పాల్గొన్నారు.

## ప్రజలు స్వచ్ఛందంగా కర్ఫ్యూ నిబంధనలు పాటించాలి:పట్టణ సీఐ సాంబశివరావు



రేపల్లె, మే 12, ప్రజాపాలన ప్రతినిధి: పట్టణంలోని ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా అత్యవసర సేవలు మినహ కర్ఫ్యూ కఠినతరంగా అమలవడంతో రహదారులు నిర్మాణుషంగా మారాయి. 12 గంటల నుండి రేపల్లె పట్టణ సీఐ సాంబశివరావు సిబ్బందితో షాపులను దగ్గరుండి మూయిస్తూ పకడ్బందీ గా అమలు చేశారు. వ్యాపారస్తులు కూడా కరోనా మహమ్మారి పై భయంతో స్వచ్ఛందంగా షాపులు మూయటానికి సిద్ధమైన పరిస్థితి నెలకొంది. పట్టణమంతా కర్ఫ్యూ వాతావరణం ఏర్పడింది. పోలీస్ సిబ్బంది 28 వార్డుల్లో తిరుగుతూ షాపులను దగ్గరుండి మూయించారు. రేపల్లె పట్టణంలో కర్ఫ్యూ అమలు కావడంతో ప్రజలు ఇళ్ళకే పరిమితం అయ్యారు. కర్ఫ్యూ అమలు కావడంతో ఆర్టీసీ బస్సులు డిపోలకే పరిమితమయ్యాయి, రహదారులు కర్ఫ్యూ సందర్భంగా నిర్మాణుషంగా మారాయి. ప్రభుత్వ ఉద్యోగులు ప్రతి ఒక్కరు కూడా ఐడి కార్డులు ధరించి విధులు నిర్వహించవలసిందిగా సీఐ సూచించారు.పట్టణంలో బారిగేడ్లు నిర్మించి కట్టుదిట్టమైన భద్రతా చర్యలు చేపట్టారు. మధ్యాహ్నం 12 నుండి మరుసటి రోజు ఉదయం ఆరు గంటల వరకు కర్ఫ్యూ జరుగుతుందని ఇళ్లల్లో నుంచి బయటకు రావద్దని పోలీసులు హెచ్చరికలు జారీ చేశారు.

## జగ్గయ్యపేట కోవిడ్ కేర్ సెంటర్ కు దాతల విరాళాలు



జగ్గయ్యపేటమే12(ప్రజాపాలన) జగ్గయ్యపేట పట్ట ణంలోని బాలికల సాంఘిక సంక్షేమ గురుకుల పాఠ శాలలో 100 పడకలతో ఏర్పాటు చేసిన కోవిడ్ కేర్ సెంటర్ కు దాతలు విరాళాలు అందజేస్తున్నారు. బు ధవారం జగ్గయ్యపేట పట్టణానికి చెందిన ఆశా ఛారి టబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో షేక్ ఖాసీం సైదా రూ. 15 వేలు, అదేవిధంగా ఆక్సిజన్ ప్లాంట్ ఏర్పాటు కు రూ. 25 వేల రూపాయల చెక్కులను కృష్ణాజిల్లా కలెక్టర్ మహమ్మద్ ఇంతియాజ్, జిల్లా ఎస్పీ రవీంద్రనాథ్ బా బు, రాష్ట్ర ప్రభుత్వ విప్, జగ్గయ్యపేటశాసనసభ్యులు సామినేని ఉదయభాను కు అందజేశారు. అదేవిధం గా పెనుగంచిప్రోలు గ్రామ సర్పంచ్ వేల్పుల పద్మకు మారి రూ. 50 వేలు, జగ్గయ్యపేట మండల వైఎస్ఆర్ సీపీ అధ్యక్షుడు చిలుకూరి శ్రీనివాసరావు రూ. 20 వే లు, దుర్గ అండ్ కో రామ్ కో గ్రూప్ కాంట్రాక్టర్ చల్లా వై కుంఠరావు రూ. 25 వేలు, జగ్గయ్యపేట నేషనల్ మా జ్దూర్ యూనియన్ అధ్యక్షులు కసరగడ్డ వెంకటేశ్వరరా వు రూ. 10 వేలు, ప్రముఖ వ్యాపార వేత్త షేక్ అబ్దుల్ రజాక్ రూ. 10 వేల రూపాయలను అందజేశారు.

## కరోన వచ్చిన వారు మనో ధైర్యంగా ఉంటే కరోనా వంటి మహమ్మారి ని పారదోళదాం:మున్సిపల్ కమిషనర్ రామచంద్రారెడ్డి





నరసరావుపేట, మే 12, ప్రజాపాలన ప్రతినిధి: కరోనా వచ్చిన వారు మనో ధైర్యంగా ఉంటే కరోనా వంటి మహమ్మారి ని పారదోళదాం అని మునిసిపల్ కమిషనర్ రామచంద్రా రెడ్డి అన్నారు. నరసరావుపేట మున్సిపల్ కమిషనర్ కె రామచంద్ర రెడ్డి చిలకలూరిపేట రోడ్డు లో,టిడ్కో గృహాలలో ఏర్పాటుచేసినకోవిడ్ కేర్ సెంటర్ (%జజజ%) ను నోడల్ ఆఫీసర్ స్థాయిలో డైలీ విజిట్ లో భాగంగా బుధవారం విజిట్ చేశారు. అక్కడ ఉన్నటువంటి కోవిడ్ పేషెంట్ లను గూర్చి ప్రతిరోజు మూడు పూటల భోజనం మరియు స్నాక్స్ టయానికి ఏర్పాటు చేస్తున్నారా? అదేవిధంగా సప్లై చేస్తున్నటువంటి భోజనం క్వాలిటీగా ఉంటుందా లేదా? మంచినీళ్లు, మెడిసిన్ వంటి వాటిని ఇక్కడి సిబ్బంది అందిస్తున్నరా? అని స్వయంగా వారిని అడిగి తెలుసు కున్నారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ వీళ్ళు ఇస్తున్నటువంటి పౌష్టికాహారం తింటూ, ఇక్కడి సిబ్బంది చేసేటటువంటి మెడిసిన్ టయానికి వాడుతూ మీకు ఏ విధమైన చిన్న చిన్న ఆరోగ్య పరమైన సమస్యలు వచ్చిన లేదా ఎటువంటి బాడీలో మార్పు వస్తునట్టు అనుమానాలు ఉన్నా వెంటనే ఇక్కడ 24 గంటలు అన్ని విభాగాల సిబ్బంది అందుబాటులో ఉంటారు అని వారికి తెలియ చేయడం వల్ల మీ సమస్యను వెంటనే పరిష్కరించుకోవచని తెలిపారు. ఇక్కడి సిబ్బంది పట్ల మీకు ఏ విధమైన అసౌకర్యంగా ఉన్నట్లయితే ప్రతిరోజు నేను ఇక్కడికి విజిట్ కు వచ్చినప్పుడు నా దృష్టికి మీరు తెలియజేయగలరని తెలిపారు. ప్రతి ఒక్కరూ ఎటువంటి భయం లేకుండా ఒక మనోధైర్యంతో ఉన్నట్లయితే కరోనా వంటి మహమ్మారి ని మీరు ఓడించగలరాని తెలియజేశారు. ఇక్కడ డ్యూటీ లో ఉన్నటువంటి మెడికల్ సిబ్బంది, సచివాలయం సిబ్బంది మరియు మున్సిపల్ సిబ్బంది ప్రతి ఒక్కరూ అందుబాటులో ఉంటూ వారందరిని తమ కుటుంబ సభ్యులు గా భావిస్తూ తమ కుటుంబ సభ్యుల పట్ల ఏ విధమైన ప్రేమానురాగాలు చూపిస్తారో ఆ విధంగానే ఉంటూ ఒక మంచి ప్రేమ పూర్వకమైన వాతావరణం ఏర్పాటు చేసుకోవాలని , ప్రతిరోజు ఎంతమంది వస్తున్నారు వారి వివరాలను ఒక రిజిస్టర్ అదేవిధంగా డిశ్చార్జ్ అయిన సమయంలో వారికి తగిన పల్స్ ఆక్సో మీటర్ ద్వారా వారి స్థితిగతులు చూసి సలహాలు సూచనలు అందించిన తరువాతనే డిశ్చార్జ్ చేయాలని తెలియజేశారు. ప్రతి ఒక్కరూ తమ డ్యూటీ పట్ల అప్రమత్తంగా ఉండాలని ఉన్నత స్థాయి జిల్లా అధికారులు ఏ క్షణమైనా పర్యటనకు రావడం జరుగుతుంది తెలియజేశారు.

## మరోసారి ఆపన్న హస్తాన్ని అందించిన ఎం.ఎం.యూత్



పొన్నూరు, ప్రజా పాలన ప్రతినిధి: ఇటీవల పొన్నూరు మండలం నండూరు గ్రామంలో కరోనా తో మృతి చెందిన ఒక హిందూ మహిళకు అంతిమ సంస్కారాలు నిర్వహించిన పొన్నూరు కు చెందిన ముస్లిం యూత్ సభ్యులు మరోసారి తమ ఆపన్న హస్తాన్ని అందించి అత్యున్నత సేవతోపాటు మత సామరస్యాన్ని చాటి చెప్పారు. మండల కేంద్రం పిట్టలవానిపాలెం గ్రామానికి చెందిన జాలాది చంద్రం(55) కరోనా సోకడంతో మనస్తాపం చెంది మంగళవారం గ్రామములోని కాలువలో దూకి ఆత్మహత్య చేసుకున్నాడు. కుటుంబ సభ్యులు జాలాది చంద్రం ఆచూకీ కోసం వెతికిన కనపడక పోవటంతో మిన్నకుండిపోయారు. బుధవారం జాలాది చంద్రం కాలువలో మరణించి తేలడంతో గ్రామస్తులు గమనించి బంధువులకు తెలియపరిచారు. బంధువులు, గ్రామస్తులు ఎవరు మృతదేహాన్ని తీసేందుకు ముందుకు రాకపోవడంతో పిట్టలవానిపాలెం గ్రామ సర్పంచ్ సుబ్బారావు పొన్నూరు పట్టణానికి చెందిన ఎం ఎం యూత్ సభ్యులకు ఈ విషయం తెలియపరిచాడు.ఎం ఎం యూత్ సభ్యులు హుటాహుటిన వెళ్లి కాలవలో తెలియాడుతున్న చంద్రం మృతదేహాన్ని తీసి మత సాంప్రదాయబద్ధంగా దహన సంస్కారాలు చేసి వచ్చారు. ఈ కార్యక్రమంలో ఎం ఎం యూత్ సభ్యులు మాము ,ఆరిఫ్, కరిముల్లా, భాష, సుభాని, సూరజ్, మేమున్ భాష, మౌలాలి పాల్గొన్నారు.వీరిని సర్పంచ్ సుబ్బారావు గ్రామ ప్రజలు ఘనంగా అభినందించారు.

## 30 మందికి రెండవ డోస్ కరోనా వ్యాక్సినేషన్



బెల్లంకొండ,మే 12, ప్రజాపాలన ప్రతినిధి: జిల్లా యంత్రాంగం ఆదేశాలను అనుసరించి బుధవారం నాడు స్థానిక జడ్.పి.హెచ్.ఎస్ స్కూల్ నందు స్థానిక వైద్య ఆరోగ్య శాఖ అధికారులు మరియు సిబ్బంది రెండవ డోస్ కరోనా వ్యాక్సినేషన్ 30 మందికి ప్రక్రియను (టీక కార్యక్రమాన్ని) నిర్వహించారు ఈ కార్యక్రమంలో బెల్లంకొండ ఎంపీడీవో డీజే నాయక్ స్థానిక తహసీల్దార్ టి.మస్తాన్ ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యులు డాక్టర్ వి. ప్రదీప్ పాల్గొన్నారు ప్రస్తుతం కరోనా వ్యాక్సిన్ మొదటి డోస్ వేసుకున్నా వారికి మాత్రమే రెండవ విడతగా ఈ టీకా వేయ పడుతుందని వ్యాక్సిన్ ప్రక్రియలో ఎలాంటి తోపులాటలు లేకుండా భౌతిక దూరం పాటిస్తున్నారు భద్రత విభాగం వారు ప్రత్యేక చర్యలు చేపట్టారు కేవలం మొదటి విడత ధ్రువీకరణ పత్రాలను సమర్పించిన వారికి మాత్రమే వ్యాక్సినేషన్ కు అనుమతించారు ఈ సందర్భంగా బెల్లంకొండ ఎంపిడిఓ మాట్లాడుతూ వ్యాక్సినేషన్ కేంద్రములో ఎలాంటి ఇబ్బందులు లేకుండా అవసరమైన అన్ని ఏర్పాట్లు చేశామని ఆయన తెలిపారు కోవిడ్ నిబంధనలను పాటిస్తూ వ్యాక్సినేషన్ కు కొనసాగించాలన్నారు వ్యాక్సినేషన్ చేయించుకునేందుకు వచ్చిన వారందరూ ముఖానికి మాస్కు ధరించి భౌతిక దూరం పాటించి ఈ విషయంలో భద్రత విభాగం ప్రత్యేక శ్రద్ధ కనబరచాలని వారన్నారు వ్యాక్సినేషన్ ప్రక్రియ నిర్వహణకు అవసరమైన భద్రత సిబ్బంది నీ ఏర్పాటు చేశామని వారు పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో ఆరోగ్య విస్తరణ అధికారి శ్రీనివాస రావు హెల్త్ అసిస్టెంట్ శ్రీనివాసరావు బెల్లంకొండ కార్యదర్శి దుర్గారావు సచివాలయ సిబ్బంది విఆర్వో వెంకయ్య వివిధ గ్రామాల ఏఎన్ఎంలు ఆశా వర్కర్లు వివిధ గ్రామాల వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు





## ముస్లిమ్ సొదరులందరికి రంజాన్ పండుగ శుభాకంక్షలు:ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి

### ఇమామ్ మరియు మౌజమ్ లకు వరుసగా రోండో ఏడాది కూడా రంజాన్ తోఫా అందించిన నరసరావుపేట టూ టౌన్ ఎస్. ఐ రబ్బానీ ఖాన్ కీ అభినందనలు తెలిపిన ఎమ్మెల్యే గోపిరెడ్డి

నరసరావుపేట, మే 12, ప్రజాపాలన ప్రతినిధి: ముస్లిమ్ సోదరులకు ఎంతో పవిత్రమైన రంజాన్ పండుగ ఇలాంటి కరోనా కష్ట కాలంలో రావడం చాలా బాధాకరం. అయిన ముస్లిం సోదరులు ప్రభుత్వ ఆదేశాల మేరకు లాక్డౌన్ నిభందనలు పాటిస్తూ కఠిన రంజాన్ ఉపవాసాలు నెల రోజుల నుంచి ఆచరించడం చాలా గొప్ప విషయం ఆని అన్నారు.. ఇలాంటి కఠిన సమయంలో ఇమామ్, మౌజమ్ లకు రంజాన్ తొపా ఇచ్చి రంజాన్ పండుగ అసలు అర్థాన్ని ఎస్. ఐ రబ్బానీ ఖాన్ తెలియజేశారు. పవిత్ర రంజాన్ మాసంలో ఒక్కరి పై మరొకరికి దయార్ద్ర హృదయం కలిగి ఉండటం తో పాటు తమ తోటి వారికి ఉన్నదాంట్లో సహాయం చెయ్యటమే రంజాన్ పండుగ ముఖ్యఉద్దేశం అని శాసన సభ్యులు డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి అన్నారు.నరసరావుపేట టూ టౌన్ యెస్.ఐ రబ్బాని ఖాన్ ఆధ్వర్యంలో నిత్యావసర సరుకులు పంపిణీ..బుధవారం స్థానిక గుంటూరు రోడ్డులోని పెద్ద మసీదు వద్ద రంజాన్ మాసం సందర్భంగా కొంత మంది పేద ముస్లింలకు నిత్యావసర సరుకులు పంపిణి చేశారు..ఈ కార్యక్రమంలో నరసరావుపేట %ఐఖ్రా% , నరసరావుపేట టూ టౌన్ సి.ఐ కృష్ణయ్య, నరసరావుపేట రూరల్ సీఐ అచ్చయ్య, మార్కెట్ యార్డ్ ఛైర్మెన్ అబ్దుల్ హనీఫ్, మిట్టపల్లి రమేశ్, ఖాదర్ బాషా, మహబూబ్ సుభాని, ఖాజా, సిలార్ మరియు ముస్లిమ్ మత పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## నిజాంపట్నం లో కోవిడ్ కేర్ సెంటర్ ప్రారంభం:మోపిదేవి వెంకట రమణారావు

బాపట్ల మే 12, ప్రజాపాలన ప్రతినిధి: తిరుపతి రుయా హాస్పిటల్, గోవా ప్రాంతం లో ఆక్సిజన్ అందక జరిగిన దుర దృష్టకర సంఘటన ల నేపథ్యంలో కోవిడ్ వ్యాధిగ్రస్తులు పడుతున్న అవస్థలు చూసి ఇటీవల సింగపూర్ వంటి సుదూర దేశాలనుండి షిప్ ల ద్వారా ఆక్సిజన్ తెప్పించి ఏ రాష్ట్రం లో కూడా అందించని సదుపాయాలు మన గౌరవ ముఖ్యమంత్రి వర్యులు వై. యస్ జగన్ మోహన్ రెడ్డి హాస్పిటల్ లకు అందించి ప్రజలు ప్రాణాలు రక్షించ గలుగుతున్నారు. వారి సూచనలు, ఆదేశాలు మేరకు రేపల్లె నియోజకవర్గం నిజాంపట్నం గ్రామం లో 30 పడకల ప్రభుత్వ హాస్పిటల్ నందు 25 బెడ్ లతో, ఆక్సిజన్ సదుపాయాలతో,తీర ప్రాంత ప్రజలు కోవిడ్ వ్యాధి సోకి పట్టణ ప్రాంతాలలో ఉన్న ప్రైవేట్ హాస్పిటల్ లలో డబ్బులు చెల్లించలేక ప్రజలు పడుతున్న ఇబ్బందులు దృష్టిలో పెట్టుకుని రాజ్యసభ సభ్యులు, ఎంపీ శ్రీ మోపిదేవి వెంకట రమణారావు తమ సొంత ఆర్థిక వనరుల సహకారం తో కోవిడ్ కేర్ సెంటర్ ను బుధవారం నిజాంపట్నం లో ప్రారంభించారు.కోవిడ్ దశ ప్రారంభం నుండి ఎంతో మంది వ్యాధి గ్రస్తులకు, బెడ్ లు, ఆక్సిజన్ దొరకని క్లిష్ట పరిస్థితులలో సమయానికి వారిని, సరియైన హాస్పిటల్ లలో చేర్పించి సాధ్యమైనంత వరకు తక్కువ ఖర్చు లతో ప్రాణాలు నిలబెట్టిన ఘనత మోపిదేవి వెంకట రమణారావు, మోపిదేవి వెంకట హరనాథ్ బాబు దేనని ఘంటా పథం గా చెప్పవచ్చును, ఈ విషయం లో ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండితగు సూచనలు, సలహాలు ఇచ్చారు . ఈ కార్యక్రమం లో వైసిపి నాయకులు నర్రా సుబ్బయ్య, ప్రసాదం వాసుదేవ,డిప్యూటీ తహసీల్దార్ సయ్యద్ ఇక్బాల్, వైద్యాధికారులు, ఆరోగ్య సిబ్బంది,



గ్రామ రెవెన్యూ అధికారులు, కోవిడ్ సెంటర్ కు సహాయ సహకారాలు అందించిన ఏలేటి పాలెం ప్రసాద్, నాజర్ ఖాన్, నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

# ఆరోగ్య భద్రత కల్పించలేని ప్రభుత్వాలకు పాలించే అర్హత లేదు:మేకా వెంకటేశ్వరరావు



రేపల్లె,మే 12, ప్రజాపాలన ప్రతినిధి: పథకాల ముసుగులోను ఆర్థిక దోపిడి. ప్రకృతి ని కాపాడుకోకుండా జీవించటం సాధ్యమా కరోనా వైరస్ ముసుగులో లక్షల కోట్లు వ్యాపారం సాగుతుంది. అన్ని ప్రయివేట్ హాస్పిటళ్ళు ను ప్రభుత్వ ఆధీనంలో నడిపించాలని రిపబ్లిక్ పార్టీ ఆఫ్ ఇండియా రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ మేక వెంకటేశ్వర రావు అన్నారు.కార్యాలయంలో జరిగిన పార్టీ వారాంతపు సమావేశంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను కోరారు. ప్రభుత్వాలకు ఆదాయాలను సమకూర్చుకోవటంలోను, మద్యం వ్యాపారం ద్వారా లాభాలు ఆర్జించటంలోను, అధిక ధరలు ద్వారా ఎప్పటికప్పుడు ప్రజలను ఆర్థికంగా దోచుకోవటంలోను, పెట్రోల్, డీజిల్, వంటగ్యాస్ ధరలు ఇష్టాను సారం పెంచుతూ వినియోగదారులను నిత్యం దోచుకోవటంలోను, నియంత్రణ లేని విధంగా విద్యుత్ చార్జీలు పెంచుతు సామాన్యులను ఆర్థికంగా దోచుకోవడం లోను, కనీస మౌలిక సదుపాయాలు అమలు చేయకుండా ఆ ముసుగులో ఆ నిధులను ఏటా దోచుకోవటం పైన దృష్టి సారిస్తు ఈ రకమైన ఆర్థిక దోపిడీకి బానిసలుగా మారిన పాలకులు ప్రజా ఆరోగ్యానికి కనీస భద్రత కల్పించలేక పోతున్నారని ఆయన ఎద్దేవా చేసారు.ప్రజల నుండి ఏడ తెరపి లేని విధంగా ఇష్టాను సారం ధరలు పెంచుతు పన్నుల రూపంలో భారీగా ప్రజలను ఆర్థికంగా దోచుకోవటం పై ప్రణాళికలు రచించటంపైనే పాలకులు దృష్టి సారిస్తున్నారని పన్నులు చెల్లిస్తున్న ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పించటంపైన వారికి ఆరోగ్య భద్రత కల్పించటంలోను పూర్తి స్థాయిలో వైఫల్యం చెందుతున్నారని, ప్రజలకు సర్కారి వైద్యం పై నమ్మకం కోల్పోయే విధంగా విధులు నిర్వహిస్తున్నారని, ప్రభుత్వ ఆసుపత్రుల్లో వైద్య పరమైన పరికరాలు వున్నా వాటిని కమీషన్లకు కక్కుర్తిపడి ఉద్దేశ్యపూర్వకంగా నిర్వీర్యం చేస్తు ప్రయివేట్ పరీక్షా కేంద్రాలను ప్రోత్సహిస్తున్నారని, అత్యధిక శాతం నిర్లక్ష్య వైద్యం తో పాటుగా నాణ్యత లేని మందులను రోగులకు ఇచ్చి వారిని భయబ్రా0తులకు గురిచేస్తున్నారని ఆయన తీవ్ర ఆవేదన చెందారు.రాజకీయ స్వలాభాలకు రుచి మరిగిన పాలకులు ప్రజలు పన్నుల రూపంలో చెల్లిస్తున్న సొమ్మునంత ఉచిత పథకాలకు దారి మళ్లిస్తు సర్కార్ ఖజనాని ఖాళి చేస్తున్నారని, ఎక్కువ శాతం అనర్హులు కు చేరుతు అర్హులు అవస్థలకు గురైతున్నారని, ఓటర్లను రాజకీయ బానిసలుగా మార్చే కుట్రలో భాగంగానే శ్రమించే గుణాన్ని కోల్పోయే విధంగా వారిలో రోగ నిరోధక శక్తిని నన్నగిల్లే విధంగా చేస్తున్నారని, ఏటా వచ్చే ప్రకృతి కాలంలో సైతం మనిషి జీవించ లేకపోతున్నారని, ప్రకృతి వినాశకులు ఎండ, వాన, చలిని సైతం కలుషితం చేసేసారని, అకాల వినాశక ప్రకృతి కారణాలకు కారకులైతున్నారని ఆయన తీవ్ర ఆందోళన చెందారు. కరోనా వైరస్ ఖచ్చితమైన కారణాలను ప్రజలకు తెలియచేయటంలో శాస్త్రజ్ఞులు తో సహా ప్రపంచ ఆరోగ్య సంస్థ కూడా పొంతన లేని ప్రకటనలుతో ప్రజలను గందరగోళంకు గురిచేస్తున్నారని, ఆవిరి పెట్టండి అని ఒకసారి, ఆవిరి పెడితె కరోనా వైరస్ ఊపిరితిత్తుల్లోకి త్వరగా చేరుకొని ప్రమాద స్థితికి చేరుకుంటున్నారని, వేడి నీళ్లు త్రాగండి అని, త్రాగొద్దు అని మరో సారి ప్రకటిస్తు కరోనా భాదితులను భయాందోళనకు గురిచేస్తున్నారని, ఉదయాన్నే మద్యం షాపులను తెరిచి ఆరోగ్యాలను పాడుచేస్తున్న ప్రభుత్వవే ఊపిరితిత్తుల సమస్యలకు కారకులైతున్నారని ఆయన ఎద్దేవా చేసారు. ప్రపంచ వైద్య శాస్త్రం కే నేటికి అంతుపట్టని కరోనా వైరస్ మూలలను కార్పొరేట్, ప్రయివేట్ ఆసుపత్రులు పది లక్షల నుండి 50 లక్షల పై బడి రోగుల నుండి దోచుకుంటున్నా ప్రభుత్వాలు చోద్యం చూడటం విడ్డురంగా వుందని, లక్షలు కుమ్మరిస్తున్నా ప్రాణానికి భద్రత లేదని, ఎక్కువ శాతం కరోనా మరణాలు సరైన వైద్య సౌకర్యం లేకనేనని ,కరోనా మందులు మార్కెట్టులో దొరక్కుండా కుత్రిమ కొరత సృష్టిస్తున్న మాఫియా ను కట్టడి చేయలేక పోతున్నారని, నకిలీ మందులను సైతం మార్కెట్టులోకి తెచ్చి ప్రభుత్వ యంత్రాంగం కు మందుల మాఫియా ఛాలెంజ్ గానిలుస్తున్నారని, కరోనా వైరస్ ప్రభావంతో దేశ వ్యాప్తంగా ప్రజలు అల్లాడిపోతుంటుంటే అవినీతి వరులను, నకిలీ మందుల తయారీదారులు, కార్పొరేట్, ప్రయివేట్ దోపిడి ని అడ్డుకోలేకపోతున్నారని, ప్రభుత్వ అసమర్ధతను చాటుకుంటుందని ఆయన విమర్శించారు. కరోనా వైరస్ ముసుగులో లక్షల కోట్లు కార్పొరేట్ వ్యాపారం సాగుతుందని, ప్రభుత్వ ప్రకటనలు కార్పొరేట్ ప్రయివేట్ దోపిడిని అడ్డుకోలేకపోతుం దని,కరోనా వైరస్ మరణాల్లో చాలా వరకు వైద్య పరమైన నిర్లక్ష్యమే ప్రధాన కారణమని, నోటుకు ఇచ్చే ప్రాధాన్యత మనిషి ప్రాణానికి ఇవ్వటం లేదని, కొంతమంది మానవతా వాదుల శక్తి కార్పొరేట్ శక్తి ముందు పోటీపడలేకపోతుందని,పాలకులు ప్రజాస్వామ్యాన్ని కునిచేస్తు ధన ప్రజాస్వామ్యంగా మార్చేసారని ఆయన తీవ్ర ఆందోళన చెందారు. కరోనా వైరస్ విపత్తు నుండి ప్రజలను కాపాడటంలో ప్రభుత్వ భరోసా కొరవడిందని,ఏపి లో కొన్ని జిల్లాలు కరోనా తీవ్రతతో తీవ్రంగానష్టపోయిందని,ఉపాధి కూలీలు, వలన కూలీలు,వ్యవసాయ కూలీలు, కార్మికులు, చేతి వృత్తుల వారు ఆకలితో ఆర్తనాదాలు పెడుతున్నారని,పాలకులు నుండి ఎన్నికల సమయంలో ఓటుకు నోటు తీసుకున్న పాపానికి ప్రతి ఓటరు పది రెట్లు దోపిడీకి గురైతున్నారని, భాదిత ప్రజల పక్షాన అండగా నిలవాల్సిన నేతలు బాహాటం గానే ఊరకనే ఓటు వేయలేదు కదా డబ్బు తీసుకుని ఓటు వేసావు అని ఎదురు ప్రశ్నిస్తున్నారని,పేదరికం ఆకలి వున్నన్నాళ్లు ఓటర్లు ప్రశ్నించలేరని, ఉచిత పథకాలకు ఓటర్లను బానిసలుగా మార్చి అప్పులతో పాలన సాగిస్తున్నారని, ప్రజలకు కనీస అవసరాలు, మౌలిక సదుపాయాలు అందని ద్రాక్షగాఉరిస్తున్నారని,ఆంధ్రప్రదేశ్ భవిష్యత్ అగమ్యగోచరంగా కనబడుతుందని ఆయన తీవ్ర మనస్తాపానికి గురైయ్యారు.రాబోవు విపత్తులను అంచనా వేస్తు ముందస్తుగా ఏపిలో గల ప్రతి జిల్లాల్లో మల్టి సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రులను ప్రభుత్వం ఏర్పాటు చేయాలని, కరోనా వైరస్ తో తీవ్రంగా నష్టపోయిన ప్రాంతాలను గుర్తించి కరువు ప్రాంతాలుగా ప్రకటించాలని, కరోనా మృతుల కుటుంబాలకు ఉచితంగా ప్రభుత్వం రెండు లక్షల రూపాయలును ఆర్థిక సహాయంగా ప్రకటించాలని, కాలుష్య నియంత్రణ చట్టాలలో కఠినమైన మార్పులను ప్రవేశ పెట్టాలని, పర్యావరణ రక్షణకై చట్టబద్ధ మైన ఒక ప్రత్యక బృందాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేయాలని, కార్పొరేట్ ప్రయివేట్ ఆసుపత్రుల దోపిడీపై ప్రజా సంఘాల ను నియమించాలని, కరోనా కారణంగా మృతి చెందిన మరణాలపై ఉన్నత స్థాయి విచారణ కు ఆదేశించాలని, వైద్య సేవలపై నిరంతర పర్యవేక్షణ జరపాలని, ప్రజలకు ఆరోగ్య భద్రత కల్పించలేని ప్రభుత్వాలు పాలనకు అనర్హులని రిపబ్లిక్ పార్టీ ఆఫ్ ఇండియా రాష్ట్ర ఉపాధ్యక్షుడు మేకా వెంకటేశ్వరరావు ప్రభుత్వానికి డిమాండ్ చేశారు



## ప్రభుత్వ నిబంధనలు పాటించాలి:సిఐ శరత్ బాబు

పొన్నూరు,మే 12, ప్రజాపాలన ప్రతినిధి: పొన్నూరు పట్టణ పోలీస్ స్టేషన్ నందు గుంటూరు రురల్ జిల్లా ఎస్పీ శ్రీ విశాల్ గున్ని ఆదేశాల మేరకు పొన్నూరు పట్టణ సిఐ శరత్ బాబు పొన్నూరు పట్టణం నందు వున్నా మసీదు మతపెద్దలను మరియు మతగురువులను పిలిచి వారితో మైనారిటీల సంక్షేమ శాఖ - కరోనా పాండమిక్ - రంజాన్ నెల - 2021 - రంజాన్ సందర్భంగా మసీదులో ఈద్-ఉల్-ఫితర్ ప్రార్థనలు కోవిడ్ -19, ప్రోటోకాల్ - ఆర్డర్లు - జారీ చేయబడ్డాయి అని తెలియబరిచినారు .ఈద్గా, బహిరంగ ప్రదేశాల్లో నమాజ్ చేయరాదు. మసీదుల్లో 50 మందికి మించిరాదు ,వ్యక్తి వ్యక్తి మధ్య 6 అడుగుల దూరం పాటించాలి , కోవిడ్ నిబంధనలను పాటిస్తూ నమాజ్ చేయవలెను. ఉదయం 6 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు మాత్రమే మసీదు నందు ప్రార్ధన చేసుకొనుటకు అనుమతి కలదు .మసీదుకు వచ్చిన ప్రతి ఒక్కరికి శానిటైజ్ చేయవలసిన బాధ్యత మసీదు కమిటీ మెంబర్ల పైనే ఉంది. నమాజ్ కు వచ్చే ప్రతి ఒక్కరూ వదూ ఇళ్లలోనే చేసుకుని ప్రార్ధనలకు హాజరు కావా 5. ఈద్-ఉల్-ఫితర్ నమాజ్ అనంతరం ఆలింగనాలు ,కరచాలనం చేయరాదు. ఇది కోవిడ్ వ్యాప్తికి కారణభూతమైన అవకాశం ఉంది. 6. వయసు పైబడినవారు, చిన్న పిల్లలు దగ్గు జలుబు జ్వరం తదితర లక్షణాలు ఉన్నవారు ఇళ్లలోనే నమాజు చేసుకోవడం ఉత్తమం. ప్రతి ఒక్కరూ కోవిడ్ 19 నిబంధనలను పాటిస్తూ వ్యాప్తిని అరికట్టేందుకు శాయశక్తులా కృషి చేయవలసిందిగా పొన్నూరు టౌన్ పోలీస్ వారి విన్నపం. 7. రంజాన్ పండుగ సందర్భంగా ఇమాములూ మరియు ఖతీబ్స్ సాధ్యం అయినంత తక్కువ ప్రసంగం చేయాలి , విడతలవారీగా ప్రార్థనలు చేసుకోవాలి . 8. ప్రతి ఒక్కరికి మాస్కు తప్పనిసరి అని ,కరోనా వ్యాప్తి ని ?తగ్గించటానికి మీ వంతు సహకరించాలి అని తెలియబరిచినారు.రంజాన్ పండుగా సందర్భంగా పొన్నూరు పట్టణ ముస్లిం సోదరులకు పొన్నూరు పట్టణ శరత్ బాబు , హషిమ్ ,ప్రసాద్ మరియు పోలీస్ స్టాఫ్ ,పోలీస్ డిపార్ట్మెంట్ తరుపున శుభాకాంక్షలు తెలుపుచున్నాములి

## మాస్కులు ధరించండి ప్రాణాలు కాపాడుకోండి:సయ్యద్ తాహెర్



రేపల్లె,మే 12, ప్రజాపాలన ప్రతినిధి: ప్రతి ఒక్కరూ మాస్కులు ధరించండి కరోనా బారిన పడకుండా ప్రాణాలు కాపాడుకోండని అహ్మదీయ ఎడ్యుకేషనల్ అండ్ వెల్ఫేర్ సొసైటీ సెక్రెటరీ సయ్యద్ తాహెర్ అహ్మద్ ప్రజలకు పిలుపునిచ్చారు. గుంటూరు జిల్లా రేపల్లె పట్టణంలోని పలు వీధులలో మాస్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ బయటికి.వచ్చేటప్పుడు మాస్కు ధరించి జనాల్లోకి వెళ్ళినప్పుడు భౌతిక దూరం పాటిస్తూ ఎప్పటికప్పుడు శానిటైజర్ చేసుకుంటూ ఇంటికి వెళ్లిన వెంటనే బయటే ఉండి శానిటైజ్ చేసుకొని మొఖము కాళ్ళు చేతులు కడుక్కునివీలైతే స్నానం చేసి ఇంట్లో కి వెళితే తమతో పాటు తమ కుటుంబం కూడా సురక్షితంగా ఉంటుందని, అంతే కాకుండా మన ఇంటి చుట్టూ పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని, కావున ప్రతి ఒక్కరు కరోనా నిబంధనలు పాటించాలని ప్రజలకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మక్బూల్ భాష ,ఖాసీం, ఆసిఫ్,( సెల్ పాయింట్) సలీం, సయ్యద్ షాకీర్, కాలేషా, భాష, (పకోడీ) సయ్యద్ జానీ తస్లీమ్ , షమీం, పాల్గొన్నారు.

# 70ఆక్సిజన్ సిలిండర్లను రోగులకు అందించిన.. వల్లభనేని

గన్నవరం, మే12(ప్రజాపాలన ప్రతినిధి)::కరోనా వైరస్ సోకి హాస్పిటల్ లో చికిత్స పొందుతూ ఆక్సిజన్ అందుబాటులో లేక ఏఒక్కరూ ఇబ్బంది పడకూడదనే ఉద్దేశ్యంతో ఎమ్మెల్యే వల్లభనేని వంశీ తన సొంత నిధులతో పిన్నమనేని హాస్పిటల్ కు 70 ఆక్సిజన్ సిలిండర్లు అందజేయడం అభినందనీయం అని పిన్నమనేని సిద్దార్ధ కళాశాల ప్రిన్సిపాల్ డా: మూర్తి,డెంటల్ కళాశాల ప్రిన్సిపాల్ డా:రామోజీరావు అన్నారు.సెకండ్ వేవ్ కరోనా వైరస్ వల్ల దేశం మొత్తం అతలాకుతలం అవుతున్న నేపథ్యంలో కొన్ని హాస్పిటల్స్ లో ఆక్సిజన్ అందక కొందరు మృతి చెందుతున్నారని విషయాన్ని ఎమ్మెల్యే వంశీ మనసు కలచివేసింది.తన సొంత నియోజకవర్గ పరిధిలోని చిన్నఆవుటపల్లి పిన్నమనేని సిద్దార్ధ హాస్పిటల్ లో ఏర్పాటు చేసిన కోవిడ్ హాస్పిటల్ ఏఒక్క పేషెంట్ ఆక్సిజన్ అందక ఇబ్బంది పడకూడదనే ఉద్దేశ్యంతో వంశీ తన సొంత నిధులతో 70 ఆక్సిజన్ సిలిండర్లు కొనుగోలు చేసి హాస్పిటల్ కు అందజేశారు.హైదరాబాద్ నుండి తీసుకువచ్చిన ఆక్సిజన్ సిలిండర్లను స్థానిక వైఎస్సార్ సీపీ నేతలు హాస్పిటల్ యాజమాన్యానికి అందజేశారు.ఈ సందర్భంగా వైఎస్సార్ సీపీ నాయకులు తోట వెంకయ్య,అనగాని రవి మాట్లాడుతూ గన్నవరం ఎమ్మెల్యే వంశీ నియోజకవర్గ ప్రజలకు ఏకష్టం వచ్చిన తనకు వచ్చిన బాధగా భావించి ఆదుకునే మంచి వ్యక్తి వంశీ అన్నారు.అదే విధంగా కోవిడ్ సమయంలో తన నియోజకవర్గ ప్రజలతో పాటు హాస్పిటల్ చేరిన ఏఒక్కరూ ఆక్సిజన్ లేక ఇబ్బంది పడకూడదనే ఉద్దేశ్యంతో సొంతనిధులు ద్వారా 70 ఆక్సిజన్ సిలిండర్లు ఇవ్వడాన్ని నియోజకవర్గ ప్రజల తరపున ధన్యవాదాలు తెలుపుతున్నమన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ అభ్యర్ధి అన్నవరపు ఎలిజబెత్ రాణి, చిన్నఆవుటపల్లి,పెద్దఆవుటపల్లి సర్పంచ్ లు గోగులమూడి విజయలక్ష్మి, బాణావతు తిరుపతమ్మ,వైఎస్సార్ సీపీ నాయకులు గోగులమూడి దుర్గారావు,మేచినేని బాబు,గొంది పరందామయ్య,మోదుగమూడి



వెంకటేశ్వరరావు,వీరవల్లి మాజీ సర్పంచ్ కృష్ణప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## మైనర్ బాలికపై అత్యాచారం చేయబోయిన వ్యక్తిని అరెస్టు చేసి రిమాండ్ పంపించిన ఎస్.ఐ.మహాలక్ష్ముడు

వత్సవాయిమే12(ప్రజాపాలన)వత్సవాయి మండల కేంద్రంలో మైనర్ బాలికపై అత్యాచారం చేయబోయి న వ్యక్తిని కృష్ణ జిల్లా ఎస్పీ రవీంద్రనాథ్, నందిగామ డి ఎస్పీ జి.నాగేశ్వరరెడ్డి, జగ్గయ్యపేట సిఐ పి చంద్ర శేఖ ర రావు, వారి ఆదేశాల మేరకు తెలంగాణ బోర్డర్ చెక్ పోస్ట్ వద్ద అరెస్టు చేసి అనంతరం అతన్ని రిమాండ్ పంపించటం జరిగింది. ఈ సందర్భంగా ఎస్సై మహా లక్ష్ముడు మాట్లాడుతూ బాలికపై అత్యాచారం చేయ బోయిన వ్యక్తిని ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు చా కచక్యంగా పట్టుకున్నామని, మహిళల పట్ల ఎవ రైనా అసభ్యకరంగా ప్రవర్తించిన ట్లయితే ఎంతటి వా రినైనా ఉపేక్షించేది లేదని, అలాగే మండలంలో అ సాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే అటువంటి వా రిపై చట్టపరమైన చర్యలు తప్పవని, వీలైనంత వరకు అందరూ సత్ ప్రవర్తన కలిగి ఉండాలని చట్టాలకు లో బడి జీవించాలని తెలియ పరచినారు.



## కరోనా పై అప్రమత్తంగా ఉండాలి :సామినేని ఉదయభాను

జగ్గయ్యపేటమే12(ప్రజాపాలన) జగ్గయ్యపేట నియో జకవర్గ ప్రజలకు శాసన సభ్యులు మరియు ప్రభుత్వ విప్ సామినేని ఉదయభాను విజ్ఞప్తి..కరోనా రెండవ దశ వ్యాప్తి చాలా తీవ్రంగా ఉంది తగు జాగ్రత్తలతో ప్రా ణాపాయం నుంచి తప్పించుకోవచ్చు, వ్యాధి తీవ్రత నుంచి బయటపడవచ్చు, 1.జ్వరం, ఒళ్ళునొప్పులు, దగ్గు, జలుబు వంటి ఏ ఒక్క లక్షణం కనబడినా, మొ దటి రోజు నుంచే జాగ్రత్తలు తీసుకోవాలి,2. లక్షణాలు కనబడిన మొదటిరోజే కుటుంబ సభ్యులకు, ఇత రులకు దూరంగా ఉంటూ, రెండు మాస్కులు ధరించి, చేతులు సబ్బుతో గాని, శానిటైజర్ తో శుభ్రం చేసుకోవాలి,3. దయచేసి కరోనా నిర్దారణ పరిక్ష చేయిం చుకొని బయట తిరగవద్దు. కరోనా వచ్చిందని భా వించి ఇతరులకు, కుటుంబ సభ్యులకు సోకకుండా విడిగా ఉంటూ పూర్తి జాగ్రత్తలు తీసుకోవాలి,4. లక్ష ణాలు కనబడిన మొదటి రోజే మీ సమీపంలోని ఏ ఎన్ఎం ను గాని, ఆశావర్కర్ ని గాని, వాలంటీర్ ను గాని కలిసి సమీపంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పరీక్షలు చేయించుకోవాలి,5. కరోనా నివారణకు అవ సరమైన మందుల కొరకు ఎవరూ ఇబ్బంది పడకూ డదని నా సొంత నిధులతో ప్రతీ గ్రామానికి మందుల కిట్ అందుబాటులో ఉంచడం జరిగింది. వ్యాది లక్ష ణాలు కనబడిన వారు మీ ఏఎన్ఎం ద్వారా ఉచిత మందుల కిట్ తీసుకొని నివారణ పొందగలరు,6. జ్వరం ఇతర లక్షణాలు నాలుగు రోజులు పైబడి త గ్గక పోయినా, ఆయసం వస్తున్నా సమీపంలోని ప్రభు త్వ/ ప్రైవేట్ వైద్యశాలకు వెళ్లి చికిత్స పొందాలి,7. ముఖ్యంగా అందరికీ తెలియజేయునది ఏమనగా కరోనా వ్యాధి లక్షణాలు కనబడిన మొదటి రోజు నుం చే జాగ్రత్తలు వహిస్తూ మందులు వేసుకుంటూ, అవ సరమైన పరీక్షలు వైద్యులను సంప్రదించి చేయించు కుంటే, తక్కువ సమయంలో, తక్కువ



ఖర్చుతో బయ టపడవచ్చు,8. కరోనా వ్యాధి లక్షణాలు ఉన్నావారు ఎక్కువ రోజులు నిర్లక్ష్యం చేస్తే ఆస్పత్రిలో చేరాల్సి వ స్తుంది, ఆక్సిజన్, రెమ్ డీసివర్ ఇంజక్షన్లు, స్టెరాయిడ్లు వంటి మందులు వాడాల్సి వస్తుంది. కనుక ముందుగానే వ్యాధి నిర్ధారించుకొని మందు లు వేసుకోవాలి,9. నియోజకవర్గం లో ప్రజలు ఎవరూ మందులకోసం ఇబ్బంది పడకూడదని మండల కేంద్రాలలో కరోనా నివారణకు అవసరమైన మందులు ఉచితంగా ఒక కిట్ రూపంలో ఉంచడమైనది. ద్వారా లక్షణాలు కని పించిన మొదటి రోజే ఉచిత కిట్ తీసుకొని మందు లు వాడి మీ ఆరోగ్యాన్ని కాపాడుకోని కరోనా పై పోరా టం లో విజయం సాధించాలని సామినేని ఉదయభా ను కోరారు

## ఘనంగా అంతర్జాతీయ నర్సుల దినోత్సవం

జగ్గయ్యపేట12మే(ప్రజాపాలన)పట్టణంలోని బాలిక ల సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో 100 పడ కలతో ఏర్పాటు చేసిన కోవిడ్ కేర్ సెంటర్ లో బుధవా రం అంతర్జాతీయ నర్సుల దినోత్సవం ఘనంగా నిర్వ హించారు. ఈ సందర్భంగా స్టాఫ్ నర్సులను కృష్ణా జిల్లా కలెక్టర్ మహమ్మద్ ఇంతియాజ్, జిల్లా ఎస్పీ ర వీంద్రనాథ్ బాబు, రాష్ట్ర ప్రభుత్వ విప్, జగ్గయ్యపేట శాసనసభ్యులు సామినేని ఉదయభాను, జిల్లా వైద్యాధికారిణి సుహాసిని శాలువతో ఘనంగా సత్కరించా రు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ వైద్యులు వెంకటేశ్వర రావు, విజయరామన్, ఇందిరా, తహసీల్దార్ రామకృ ష్ణ, మున్సిపల్ కమీషనర్ సుభాష్ చంద్రబోస్, వైఎ స్ఆర్ సీపీ యువనాయకులు సామినేని ప్రశాంత్ బా బు, రాకేం ఫార్మా లిమిటెడ్ వైస్ ప్రెసిడెంట్ సత్యనారా యణ రెడ్డి, రాకేం ఫార్మా లిమిటెడ్ హెచ్ ఆర్ మేనేజర్ సోమయ్య, జిల్లా పంచాయతీ రాజ్ విభాగం అధ్యక్షు లు తన్నీరు నాగేశ్వరరావు, జగ్గయ్యపేట పట్టణ, మం డల పార్టీ అధ్యక్షులు చౌడవరపు జగదీష్, చిలుకూరి శ్రీనివాసరావు, వత్సవాయి మండల పార్టీ అధ్యక్షులు గాదెల రామారావు, వైఎస్ఆర్ సీపీ సీనియర్ నాయ కులు వేల్పుల రవికుమార్, పెనుగంచిప్రోలు సర్పంచ్ వేల్పుల పద్మకుమారి, జగ్గయ్యపేట పట్టణ ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు కఠారి హరిబా బు, అక్బర్ ఖాన్, పఠాన్ ఫిరోజ్ ఖాన్, మానేపల్లి బ్ర హ్మం, తుమ్మేపల్లి నరేంద్ర, సురేష్, వైద్య సిబ్బంది, ము న్సిపల్ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.



# అర్థం కాని లోకేష్ లెక్కలు..!



గుంటూరు, మే 12, ప్రజాపాలన ప్రతినిధి: తెలుగుదేశం భావి వారసుడు లోకేష్ అన్నది అందరికీ తెలిసిందే. చంద్రబాబు తరువాత పార్టీకి ఆయనే అని కూడా అంటారు. ఒక విధంగా ఉత్తరాధికారి అన్న మాట. అయితే ఇది తమ్ముళ్లకు ఇతర పార్టీ నేతలకు ఎంత వరకూ ఇష్టం అన్నది పక్కన పెడితే పార్టీలో చంద్రబాబు బలవంతుడు కాబట్టి ఆయన చెప్పిందే వేదం కాబట్టి లోకేష్ విషయంలో ఎవరూ కిక్కురుమనలేరు. ఇక తమ్ముళ్లకు జూనియర్ ఎన్టీయార్ వస్తే పార్టీ బాగుపడుతుంది అన్న ఆశ ఉంది. కానీ బాబు మాత్రం అదేం కుదరదు అని క్లారిటీగా చెప్పేస్తున్నారు. అందుకే లోకేష్ ని ఆయనే స్వయంగా మరింత ముందుకు తోస్తున్నారు. లోకేష్ టీడీపీకి నాయకత్వం వహిస్తే ఎవరికి లాభం అంటే కచ్చితంగా వైసీపీకే అన్న మాట ఉంది. ఎందుకంటే చంద్రబాబు రాజకీయ వ్యూహాలు ఎపుడూ వైసీపీని ఉక్కిరిబిక్కిరి చేస్తూంటాయి. బాబుకు అన్ని వ్యవస్థలలో ఉన్న విస్తృతమైన పరిచయాలు, ఆయన చాణక్య రాజకీయమే ఇప్పటిదాకా టీడీపీని కాపాడుకుంటూ వస్తోంది. టీడీపీకి ఏకైన చరిష్మాటిక్ లీడర్ అన్న ఎన్టీయార్ మాత్రమే. ఆయన దివంగతులు అయ్యాక పాతికేళ్లుగా పార్టీని బాబు లాక్కువచ్చారూ అంటేనే ఆయన రాజకీయం ఎంత పదునైనదో అర్థమవుతుంది. ఇక లోకేష్ ని బాబుతో ఏ విధంగానూ పోల్చడానికి లేదు. తండ్రి చాటు బిడ్డగానే ఆయన ఇప్పటికీ ఉంటారని పేరుఇక లోకేష్ చేసే సవాళ్ళను ఇన్నాళ్ళూ వైసీపీ సీరియస్ గా తీసుకోలేదు. జూనియర్ అంటూ పక్కన పెట్టేసింది. కానీ తిరుపతి ఉప ఎన్నిక నుంచీ ఒక వ్యూహం ప్రకారం వైసీపీ మంత్రులు లోకేష్ కి కౌంటర్లు ఇస్తూ వస్తున్నారు. చంద్రబాబుకు ఏ విధంగా జవాబు చెబుతారో అదే విధంగా లోకేష్ కి విపక్ష హోదాను ఇస్తూ వైసీపీ ఆడుతున్న ఈ గేమ్ వెనక పెద్ద రాజకీయంవే ఉందని అంటున్నారు. టీడీపీలో లోకేష్ పొడ గిట్టని వారు రాష్ట్ర స్థాయి నాయకుల దాకా ఎక్కువగానే ఉన్నారు. అటువంటి వేళ లోకేష్ ని ఆ పార్టీలో పెంచితే ఒక విధంగా తమకే అది కలసి వస్తుంది అన్న స్ట్రాటజీతో వైసీపీ ఉంది అంటున్నారు. లోకేష్ మాత్రమే టీడీపీకి నాయకుడిగా ఉండాలని బాబు కోరుకుంటున్నారు. ఆయనే ఉండాలని ఇపుడు వైసీపీ కూడా కోరుకుంటోందా అన్న డౌట్లు వస్తున్నాయి. లోకేష్ మాటకు మరో మాట అంటూ పొలిటికల్ గా అగ్గి రాజేస్తున్న వైసీపీ ఆయన మీద బాగానే ఫోకస్ పెట్టింది అంటున్నారు. దాంతో టీడీపీలో లోకేష్ సహజంగానే పెద్ద నాయకుడిగా ఎక్స్‌పోజ్ అవుతారు. ఆ మీదట నచ్చినా నచ్చకపోయినా మిగిలిన వారు అంతా లోకేష్ కీర్తనలు అందుకోవాల్సిందే. ఇక లోకేష్ సారధ్యంలో టీడీపీ అంగుష్ట మాత్రంగానే మిగిలిపోతుంది అన్న లెక్కలు కూడా వైసీపీకి ఉన్నాయట. మొత్తానికి శత్రు శిబిరంలో ఎవరు ఉండాలో ఒకనాడు బాబు నిర్ణయించేవారు. ఇపుడు అదే వ్యూహాన్ని జగన్ కూడా అనుసరిస్తున్నారు అంటున్నారు. లోకేష్ టీడీపీలో ఎంత ఎదిగితే అది వైసీపీకి, జగన్ కి అంత మేలు చేసేదే అన్న మాట అయితే ఇపుడు ఉంది.

## రాహుల్ పై పెరుగుతున్న నమ్మకం

న్యూఢిల్లీ, మే 12,:మోదీ ప్రభుత్వం పై స్పష్టమైన వ్యతిరేకత కన్పిస్తుంది. గత ఆరేళ్లలో ఎన్నడూ లేని వ్యతిరేకత ఇప్పుడు దేశ వ్యాప్తంగా కన్పిస్తుంది. మోదీ అవలంబిస్తున్న విధానాలు, నియంతృత్వ పోకడలతో ప్రజలు కూడా విసిగెత్తిపోయారు. మోదీ ఏ నిర్ణయం తీసుకున్నా సమర్థించిన ప్రజలు సెకండ్ వేవ్ కరోనా విపత్తుకు ఆయన వైఫల్యమే కారణమని గట్టిగా నమ్ముతున్నారు. రాజకీయాల కోసమే ప్రజల ప్రాణాలను పణంగా పెట్టారన్న విమర్శలు విన్పిస్తున్నాయి. అయితే దీనిని కాంగ్రెస్ పార్టీ ఎంత మేరకు క్యాష్ చేసుకుంటుదన్నది చూడాల్సి ఉంది.లోక్ సభ ఎన్నికలకు మరో మూడేళ్ల గడువు ఉంది. ఇప్పటికే దేశ వ్యాప్తంగా మోదీపై అసంతృప్తి పెరిగింది. మోదీ మాటలను ప్రజలు విశ్వసించే పరిస్థితుల్లో లేరు. ఎన్నికల సమయంలో పెట్రోలు, డీజిల్ ధరలను తగ్గించడం, అవి ముగిసిన వెంటనే పెంచడం ఆనవాయితీగా మారింది. గ్యాస్ ధర పెంపును పేద, మధ్యతరగతి ప్రజలు జీర్ణించుకోలేకపోతున్నారు. ఇప్పుడు మోదీకి ప్రత్యామ్నాయం కావాలని కోరుకుంటున్నారని అనేక విశ్లేషణలు వెలువడుతున్నాయి.2014లో మోదీ అధికారంలోకి వచ్చిన తర్వాత భారత్ ను అభివృద్ధి వైపు పరుగులు పెట్టిస్తారనుకున్నారు. నోట్ల రద్దు సమయంలోనూ ప్రజలు సహనంతో ఆయనకు అండగా నిలిచారు. కానీ ప్రజలకు ఒరిగేదేమీ లేదు. కార్పొరేట్ సంస్థలకు దోచి పెడుతున్నారన్న ముద్ర మోదీ పై పడిపోయింది. ఈ పరిస్థితుల్లో కాంగ్రెస్ పార్టీ ప్రత్యామ్నాయంగా నిలవాల్సి ఉంది. ఇప్పుడిప్పుడే ప్రజలు కాంగ్రెస్ వైపు చూస్తున్నారు.తొలినాళ్లలో రాహుల్ గాంధీ విమర్శలను పిల్ల చేష్టలుగా కొట్టిపారేసిన వాళ్లు సయితం ఇప్పుడు ఆయన కామెంట్స్ ను ఆసక్తికరంగా వింటున్నారు. చూస్తున్నారు. దీంతో దేవంలో మార్పు ప్రారంభమయిందనే చెప్పాలి. ఈ మూడేళ్లలో మోదీ ఎన్ని జిమ్మిక్కులు చేసినా అనేక రాష్ట్రాల్లో బీజేపీకి ఎదురుగాలి తప్పదన్న అంచనాలు ఉన్నాయి. ఇప్పటికైనా రాహుల్ గాంధీ మోదీకి ప్రత్యామ్నాయం తామే నని నిరూపించుకోగలిగితే వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ కు అవకాశాలను కొట్టిపారేయలేం.

# డబ్బులు పంచకుండా తిరుపతి ఓట్లు

తిరుపతి, మే 12, ప్రజాపాలన ప్రతినిధి: ఏపీలో రెండే రాజకీయ పార్టీలు, అటూ ఇటూ భీకరమైన పోటీ. ఆ రెండు పార్టీలు గట్టిగా ఒక నిర్ణయం తీసుకుంటే చాలు రాజకీయాల్లో ఎన్నో విప్లవాత్మకమైన మార్పులు వస్తాయి. సంస్కరణలకు కూడా వీలు పడుతుంది. అధికార వైసీపీ, విపక్ష టీడీపీ రెండూ కూడా పోటా పోటీగా సై అంటే మాత్రం ఏపీలో రాజకీయం పాతాళానికే పడిపోతుంది. ఇంతకాలం అదే జరిగింది. కానీ తిరుపతి లోక్ సభ ఉప ఎన్నికల్లో మాత్రం ఒక అద్భుతమే జరిగింది.నిజానికి ఈ నిర్ణయం మొదట జగన్ తీసుకున్నారు. ఆయన తీసుకోవడానికి కూడా కారణం ఉంది. తమ పార్టీకి ఎటూ తిరుపతి లోక్ సభ ఉప ఎన్నికల్లో విజయం ఖాయం. అందువల్ల ప్రత్యేకించి ఓట్లకు డబ్బులు పంచడం అన్నది దండుగ మారి వ్యవహారం. పైగా చెడ్డ అవుతుంది అని ఆయన ఆలోచించారు. ఇక తమ ప్రభుత్వం చేతికి ఎముక లేకుండా సంక్షేమ పంట పండిస్తోంది. వాటిని పొందిన వారు కృతజ్ఞతతో అయినా ఓటు వేయాలి కదా. మరో వైపు చూస్తే టీడీపీ కూడా రెండేళ్ళుగా చితికిపోయి ఉంది. తాము కనుక ఓట్ల కొనుగోలుకు చెక్ పెడితే ఆ పార్టీ కూడా మహదానందంగా ముందుకు వస్తుంది. వారు కూడా ఉపశమనం పొందుతారు కాబట్టి అటు నుంచి కూడా ఓట్ల కొనుగోలు ఉండదు. ఈ రకమైన లెక్కలతోనే జగన్ తమ పార్టీ నుంచే ముందుగా ఈ సంస్కరణలకు తెర తీశారు. అంతే కాదు, ఏ నేత అయినా ఓటుకు నోటు ఇచ్చారని తెలిస్తే ఏకంగా పార్టీ నుంచే పంపిస్తామని కూడా గట్టి హెచ్చరికలు చేశారు. దాంతో మొత్తం బంద్ అయింది. అపుడెపుడో ఎన్టీయార్ జమానాలో ఓటుకు నోటు అన్నది లేకుండా ఎన్నికలు జరిగాయని చెప్పుకుంటారు. ఎన్టీయార్ కేవలం ప్రచార సామగ్రి మాత్రమే తమ అభ్యర్థులకు ఇచ్చేవారు. అంతే తప్ప వేరేగా నగదు బదిలీ చేసేవారు కాదు. ఓటుకు నోటు అంటే ఆయనకు ఒళ్ళు మంట. పైగా రామారావు ప్రజాదరణ ముందు ఎవరూ నోట్లు డిమాండ్ చేసే సీనే నాడు లేదు. అయితే ఆయన స్థానంలో సీఎం అయిన చంద్రబాబు పార్టీకి ప్రెసిడెంట్ గా కూడా కుదురుకున్నాక ఎన్నికల్లో డబ్బు ప్రమేయం బాగా పెరిగింది అన్న ప్రచారం అయితే ఉంది. మొత్తానికి మొదట్లో లక్షల్లో ఉన్న ఆ ధన ప్రవాహం ఇపుడు వందల కోట్లకు పడగెత్తింది. ఇపుడు అదే టీడీపీకి కూడా గుదిబండగా మారుతోంది. పార్టీలో ఆర్థిక వనరుగా ఉండే బడా నేతలు అంతా తప్పుకున్నాక టీడీపీకి కూడా డబ్బుతో రాజకీయాలు చేయడం ఎంత కష్టమో ఒక్కసారిగా అర్థమైంది అంటారు. దాంతో తిరుపతి ఉప ఎన్నికల్లో టీడీపీ కూడా పైసా తీయకుండానే రాజకీయం సాగించింది.ఎన్నికల్లో ధన ప్రభావం ఎక్కువ అయిపోతోంది అని వామపక్షాలు ఇతర పార్టీల నేతలు పదే పదే ఆరోపిస్తూ ఉంటారు. అది కూడా వైసీపీ, టీడీపీలను ఉద్దేశించే అంటారు. ఇపుడు మంచికో మరో దానికో తిరుపతి ఉప ఎన్నికలో సంస్కరణలకు శ్రీకారం చుట్టారు. దీన్నే ఇక మీదట రెండు పార్టీలు కంటిన్యూ చేయాలని మేధావుల నుంచి వినిపిస్తున్న మాట. నిజానికి జగన్ 2014, 2019 ఎన్నికల వేళ కూడా అభ్యర్థులకు నగదు సహాయం చేయేలేదు అన్న విమర్శలు సొంత పార్టీలో ఉన్నాయి. అయితే ధనవంతులకు చాలా చోట్ల టికెట్ ఇవ్వడంతో వారు బాగానే ఖర్చు పెట్టారు. ఇపుడు జగన్ తలచుకుంటే ధన రహిత రాజకీయాలను అన్ని ఎన్నికల్లో కొనసాగించవచ్చు, ఆయన కనుక అది అమలులో పెడితే టీడీపీ కూడా అదే బాటన నడిచే అవకాశాలు ఉంటాయని అంటున్నారు. ఈ విషయంలో బాబూ జగన్ ఒట్టు పెట్టుకుని మరీ ముందుకు సాగితే ఏపీలో ఆదర్శవంతమైన రాజకీయమే చూడవచ్చు అని విద్యావంతులు మేధావులు అభిప్రాయపడుతున్నారు.

# అచ్చెన్న పై తిరుపతి ప్రభావం

తిరుపతి, మే 12, :రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడిగా అచ్చెన్నాయుడిని నియమించారు. అయితే ఆయనకు పెద్దగా పని కల్పించడం లేదు. అంతా చంద్రబాబు, లోకేష్ లు నిర్ణయం తీసుకోవడం, జిల్లా పర్యటనలకు కూడా అనుమతించకపోవడం ఇప్పుడు పార్టీలో చర్చనీయాంశంగా మారింది. అచ్చెన్నాయుడు ను టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడిగా నామమాత్రంగానే ఉంచారన్న వ్యాఖ్యలు పార్టీలో విన్పిస్తున్నాయి.చంద్రబాబు నాయుడు అచ్చెన్నాయుడిని రాష్ట్ర అధ్యక్షుడిగా ఎంపిక చేసి సరైన నిర్ణయమే తీసుకున్నారు. అచ్చెన్నాయుడు ఈఎస్ఐ స్కాంలో అరెస్ట్ అయిన తర్వాత ఆయనపై సానుభూతి పెరిగింది. పైగా బీసీ వర్గానికి చెందిన నేత. తనకు, పార్టీకి నమ్మకమైన కుటుంబంగా పేరుంది. నోరున్న నేత కావడంతో జగన్ పై విమర్శలు చేసేందుకు అచ్చెన్నాయుడును ఉపయోగించుకోవాలని చంద్రబాబు భావించారు.అందుకే తిరుపతి ఉప



ఎన్నికలో అచ్చెన్నాయుడికి కీలక బాధ్యతలను అప్పగించారు. అచ్చెన్నాయుడు కూడా నెలరోజుల పాటు తిరుపతిలోనే ఉండి రాష్ట్ర అధ్యక్షుడిగా నేతలందరిని సమన్వయం చేయగలిగారు. కానీ తిరుపతిలోనే తేడా కొట్టింది. తాను రాష్ట్ర అధ్యక్షుడిగా ఉన్నా ఎన్నికల నిధుల ఖర్చు విషయంలో పక్కన పెట్టడాన్ని అచ్చెన్నాయుడు తప్పుపట్టారంటున్నారు. చంద్రబాబు, లోకేష్ లు తమకు నమ్మకమైన నేతలకే నిధుల ఖర్చు బాధ్యతలను అప్పగించారు.ఆ కోపంతోనే అచ్చెన్నాయుడు నారా లోకేష్ పై వ్యాఖ్యలు చేశారంటున్నారు. ఇక లోకేష్ పై వ్యాఖ్యల తర్వాత చంద్రబాబు అచ్చెన్నాయుడును పెద్దగా పట్టించుకోవడం లేదని చెబుతున్నారు. హైదరాబాద్ లో ఉన్న చంద్రబాబు సీనియర్ నేతలతో మాట్లాడుతున్నా అచ్చెన్నాయుడుతో అంటీ ముట్టనట్లు వ్యవహరిస్తున్నారని అంటున్నారు. జిల్లాల పర్యటనలు తనకు తెలియకుండా ఎవరు చేయవద్దని చంద్రబాబు ఆదేశించినట్లు తెలిసింది. ఈ ఆదేశం అచ్చెన్నాయుడిని దృష్టిలో పెట్టుకుని ఇచ్చిందేనన్న కామెంట్స్ పసుపు పార్టీలో వినిపిస్తున్నాయి.

# అడ్డంగా బుక్కైన అప్పలరాజు

శ్రీకాకుళం, మే 12, :మంత్రి అయి ఏడాది కూడా కాలేదు కానీ దూకుడు విషయంలో శ్రీకాకుళం మంత్రి సీదరి అప్పలరాజు పేరునే అంతా చెప్పుకుంటారు. టీడీపీకి బలమైన ఈ జిల్లాలో అప్పలరాజు గట్టిగానే వారిని సవాల్ చేస్తూ ఎక్కడికక్కడ నిలువరిస్తున్నారు. గౌతు ఫ్యామిలీకి పట్టున్న పలాసాతో పాటు ఏపీ టీడీపీ ప్రెసిడెంట్ అచ్చెన్నాయుడు ఇలాకాలోనూ టీడీపీని ఓడించి లోకల్ బాడీ ఎన్నికల్లో వైసీపీకి ఏకపక్ష విజయం దక్కించడంతో అప్పలరాజు కీలకమైన పాత్ర పోషించారు. ఆయన మాటల తూటాలు బాగా పేలుస్తారు. అయితే రాజకీయాలకు కొత్త కావడంతో కొన్ని సార్లు దొరికేస్తూ ఉంటారు.ఏపీలో అతి భయంకరమైన కరోనా వైరస్ రకం ఎన్ 440 కె ఉందని చంద్రబాబు జూమ్ యాప్ ద్వారా గట్టిగా ప్రచారం చేశారు. కరోనా తో జనాలు చనిపోతూంటే సర్కార్ పట్టించుకోవడం లేదని కూడా బండలు వేశారు. అయితే ఆయన విపక్ష నేత కాబట్టి అలాగే మాట్లాడుతారు. మరి బాధ్యత కలిగిన మంత్రి హోదాలో ఉన్న అప్పలరాజు కూడా ఏపీలో ఎన్ 440 కె వైరస్ ఉందని ప్రచారం చేయడం ఎంతవరకూ సబబు. పైగా దాని వల్ల 15 రెట్లు ఎక్కువగా కరోనా వ్యాప్తి ఉంటుందని కూడా నోరు జారేసి అప్పలరాజు చాలా ముందుకు వెళ్ళిపోయారు. దీంతో ఆయన బాబు బాటలోనే నడిచారని వైసీపీలో చర్చ సాగుతోంది. చంద్రబాబు మీద యాక్షన్ కి దిగిన వైసీపీకి అప్పలరాజు కాళ్ళకు బంధంగా మారాడని అంటున్నారు. అతి ఉత్సాహంతో ఈ మంత్రి మీడియా ముందు మాట్లాడిన ఈ మాటలే ఇపుడు వైసీపీ పెద్ద వ్యూహానికి పెద్ద దెబ్బ కొట్టేసాయని అంటున్నారు. చంద్రబాబు ని ఏదో విధంగా బుక్ చేయాలని పడిన ఆరాటానికి అప్పలరాజు అడ్డుపడిపోయాడని అంటున్నారు. కరోనా విషయంలో సోషల్ మీడియాతో పాటు చాలా చోట్ల తలో రకంగా ప్రచారం సాగుతోంది. అయితే అవన్నీ వ్యక్తిగతమైనవి. బాధ్యత ఉన్న మంత్రిగా అప్పలరాజు లాంటి వారే జనాలను భయపెడితే ఎలా అంటున్నారు. దాంతో ఆయన మీద కూడా కర్నూల్ లో కేసులు వరస పెట్టి పడిపోయాయి. చిత్రమేంటి అంటే వైసీపీలో వైద్య మంత్రి ఎవరూ అంటే ఎవరూ ఠక్కున జవాబు చెప్పలేరు. గోదావరి జిల్లాలకు చెందిన ఆళ్ళ నాని ఈ శాఖను చూస్తున్న సంగతి వారి జిల్లాకే తెలియదు అన్నట్లుగా ఆయన ఉంటారు. కరోనా విషయంలో కానీ దానికి



సంబంధించిన చర్యల మీద కానీ మాట్లాడాల్సిన అథారిటీ ఉన్న మంత్రి ఆళ్ళ అయితే ఆయన ఫుల్ సైలెంట్ గా ఉంటారు. మిగిలిన మంత్రులు జోక్యం చేసుకుంటారు. దాంతోనే వస్తోంది తంటా అంటున్నారు. ఇపుడు చంద్రబాబు మీద కేసు పెట్టి వైసీపీ కక్ష సాధింపులకు తెర తీసింది అన్న చెడ్డ పేరు తెచ్చుకుంది. అదే మాటలు అన్న తమ మంత్రి సీదరి అప్పలరాజు మీద కూడా కేసు పెడితేనే ఆ మచ్చ పోతుంది. మరి అన్నెం పున్నెం ఎరగని అప్పలరాజు మీద యాక్షన్ తీసుకుంటారా. ఇంతకాలం బాగా పని చేసి జగన్ వద్ద మంచి మార్కులు తెచ్చుకున్న అప్పలరాజు ఇలా నోరు చేసి బుక్ అయ్యారే అని అనుచరులు బాధపడుతున్నారు.

# బ్రిటీష్ రాజ్ ను తలపిస్తున్న సర్కార్

తాటి చెట్టు ఎందుకు ఎక్కావంటే దూడ గడ్డి కోసమని సమాధానం చెప్పాడట వెనకటికి ఒకాయన. తాగుబోతు తెలివితేటలు అలాగే ఉంటాయి. ఎవరు ఏమనుకుంటే నాకేమిటి? ఏదో ఒక సమాధానం చెప్పేస్తే చాలు అనుకుంటాడు. కేంద్ర ప్రభుత్వ వైఖరి అచ్చం ఆ మొరటు సామెతను తలపింపచేస్తోంది. వాక్సిన్లు, మెడికల్ ఆక్సిజన్, వైద్య ఉపకరణాలపై జీఎస్టీ రద్దు చేయమని డిమాండ్లు వస్తున్నాయి. చాలా రాష్ట్రప్రభుత్వాలు ఈ విషయంలో కేంద్రానికి విజ్ఞప్తి చేస్తున్నాయి. జీఎస్టీ రద్దు చేస్తే వినియోగదారులపైన భారం పడుతుందంటూ కేంద్రం వితండవాదం మొదలు పెట్టింది. పైపెచ్చు మేము విధించే జీఎస్టీలో సగం మీకు కూడా ఇస్తున్నాం కదా.. అంటూ రాష్ట్రాలను మచ్చిక చేసే ప్రయత్నమూ చేస్తోంది. తోలు వలచి ప్రజలపై విధించే పన్నులను మనమూ మనమూ పంచుకుందామంటూ రాష్ట్రాలను బులిపిస్తోంది. ఒకవేళ జీఎస్టీ రద్దు చేస్తే తయారీ దారులు ముడి పదార్థాలు, సేవలకు చెల్లించిన పన్నులను రాబట్టుకోలేక ధరలు పెంచేస్తారనే సాకు చెబుతోంది. ధరలను అదుపులో ఉంచేందుకే వాటిపై జీఎస్టీ విధిస్తున్నామంటూ కొత్త వాదన ముందుకు తెస్తోంది. ఇవన్నీ కట్టుకథలు, ఊహా జనితాలు అంటూ ఆర్థిక నిపుణులు పేర్కొంటున్నారు. ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా తయారీదారులకు పరిహారం కేంద్రం చెల్లించవచ్చని , కావాలనే జీఎస్టీని రద్దు చేయడం లేదని స్పష్టంగా చెబుతున్నారు. ప్రజాప్రభుత్వానికి ఉండాల్సిన సున్నితత్వాన్ని కేంద్రం కోల్పోయింది. మెడికల్ ఉపకరణాలు, మందులపై జీఎస్టీ తీసేయమని రాష్ట్రాలే డిమాండ్ చేస్తున్నాయి. అందువల్ల వాటికీ కొంత నష్టం వాటిల్లుతుంది. దానిని భరించేందుకు సిద్ధంగా ఉన్నాయి. అయినప్పటికీ కేంద్రం తన వాటా పన్నును వదులుకోవడానికి సిద్ధంగా లేదు. అందుకే పన్నులు కొనసాగిస్తోంది. పైపెచ్చు ఈ కొత్త పద్ధతిని అమలు చేస్తే భవిష్యత్తులో మరిన్ని డిమాండ్లు రావచ్చునే భయమూ కారణం కావచ్చు. తమకు మంచి చేస్తాయని ప్రభుత్వాలను ప్రజలు ఎన్నుకుంటారు. ముక్కుపిండి పన్నులు రాబట్టుకోవడమే ధ్యేయంగా పనిచేస్తారని కలలో కూడా ఊహించరు. మమతా బెనర్జీ లేఖకు కేంద్ర ఆర్థిక మంత్రి ఇచ్చిన సమాధానంతో ఒక విషయం స్పష్టమైపోయింది. కేంద్ర ప్రభుత్వానికి ప్రజలతో సంబంధాలు తెగిపోయాయి. ప్రజలు ఏమనుకుంటున్నారో, ఎలా స్పందిస్తున్నారో కూడా ఆలోచించేందుకు సిద్ధపడటం లేదు. మమతా బెనర్జీ ప్రజలతో మమైకమై తిరిగే మాస్ లీడర్. ప్రజలకు కావాల్సింది ఏమిటో ఆమెకు బాగా తెలుసు. దానిని స్వీకరించేందుకు సిద్ధంగా లేకపోవడం కేంద్ర ప్రభుత్వ మూర్ఖత్వం.పూర్వకాలంలో రాజులు, ఆ తర్వాత బ్రిటిష్ పాలకులు దేశ ప్రజలతో సంబంధాలు లేకుండా ఇష్టారాజ్యంగా పన్నులు విధించేవారు. గడ్డం పెంచుకుంటే పన్ను, తీర్థయాత్రకు వెళితే పన్ను, ఉప్పుపై పన్ను ఇలా నానారకాలుగా వేధించేవారు. ఆ తీరును నయా పాలకులు తలపింపచేస్తున్నారు. దేశం విలవిలలాడిపోతోంది. రెండు నెలలపాటు ఎన్నికల పుణ్యమా అంటూ పెట్రోలియం ఉత్పత్తుల ధరలు పెంచకుండా ఉంచారు. తాజాగా నాలుగు రోజుల నుంచి వరసగా పెరుగుతున్నాయి. ప్రజల ఆదాయం పడిపోయింది. ఉపాధి కోల్పోతున్నారు. నిత్యావసరాల ధరలు కొండెక్కి కూర్చున్నాయి. బ్యాంకుల్లో ఖాతా ఉంటే చాలు జీఎస్టీ రూపంలో నెలవారీ కొంత మొత్తం వసూలు చేస్తున్నారు. గతంలో ఎన్నడూ లేని పన్ను ఇది. ఈ ఎన్డీఏ ప్రభుత్వంలోనే ప్రవేశపెట్టారు. అంతకుముందు తమ కాతాదారులకు బ్యాంకులు ఉచితంగాఈ సేవలను అందించేవి. చట్టబద్ధమైన దోపిడీగా ప్రజల నుంచి పన్నులు రాబడుతున్నారు. మతం కార్డు, భావోద్వేగాలు ఎల్లకాలం పని చేయవు. మరోసారి అధికారంలోకి రాకపోయినా ఫర్వాలేదనుకుంటున్న నాయకులకు ప్రజలే సకాలంలో బుద్ధి చెబుతారు. తెలుగు రాష్ట్రాలది విచిత్రమైన పోకడ. మమత బెనర్జీ, అరవింద్ కేజ్రీవాల్, నవీన్ పట్నాయక్ వంటి ముఖ్యమంత్రులు తమ ప్రజలకోసం డిమాండ్లు పెడుతూ కేంద్రాన్ని నిలదీసే ప్రయత్నం చేస్తున్నారు. మన రాష్ట్రాల్లో కక్ష సాధింపు రాజకీయాలకే పెద్ద పీట. ఈటల రాజేందర్ టార్గెట్ గా ఐఏఎస్ ల బృందాల నియామకాన్ని హైకోర్టు తప్పు పట్టింది. ఇప్పుడున్న పరిస్థితులు ఏమిటి? ప్రభుత్వ వైఖరి ఏమిటంటూ నిరసన వ్యక్తం చేసింది. అటు ఆంధ్రప్రదేశ్ లో చంద్రబాబు నాయుడిపై కేసు పెట్టి సవాల్ విసురుతోంది ప్రభుత్వం. దానిపై కొందరు టీడీపీ సానుభూతిపరులు రాష్ట్ర మంత్రిపై కేసు పెట్టారు. మొత్తమ్మీద ఈ రెండు రాష్ట్రాలు కేంద్రం తరహాలోనే వింత పోకడలతో ప్రవర్తిస్తున్నాయి. వ్యవస్థలను దుర్వినియోగం చేసే తెగింపు, తమకు చెప్పేవారెవరన్న అహంకార ధోరణి ప్రబలిపోతున్నాయి. తాత్కాలికంగా సంతృప్తి కలిగించినా పాలకులకు దీర్ఘకాలంలో ఇటువంటి నిర్ణయాల వల్ల కీడే జరుగుతుంది.



## సూపర్ స్టార్ పూర్తి చేశాడు..!



సూపర్ స్టార్ రజనీకాంత్ హీరోగా నటిస్తున్న తాజా చిత్రం "అన్నాత్తే". డైరెక్టర్ సిరుతై శివ ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు. సన్ పిక్చర్స్ బ్యానర్ పై కళానిధి మారన్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. కోవిడ్ పరిస్థితుల్లో కూడా గత నెల రోజులుగా హైదరాబాద్ లోని రామోజీ ఫిల్మ్ సిటీలో చిత్రీకరణ జరుపుతున్నారు. అయితే సోమవారంతో రజనీకాంత్ కు సంబంధించిన సన్నివేశాల చిత్రీకరణ పూర్తయిందని తెలుస్తోంది. నెల రోజులుగా నిర్విరామంగా షూటింగ్ చేసిన రజనీ.. తన పోర్షన్ షూట్ కంప్లీట్ అవడంతో చెన్నై కు బయలు దేరి వెళ్లారు. నిజానికి మహమ్మారి వైరస్ కి భయపడి యువ హీరోలే షూటింగ్ నిలిపివేస్తే.. వయసు మీద పడిన రజనీ చిత్రీకరణలో పాల్గొనడం ఏంటని అందరూ ఆశ్చర్యపోయారు. ఇలాంటి పరిస్థితుల్లో రజినీ రిస్క్ చేయడం అవసరమా అని కామెంట్స్ చేసిన వారు కూడా ఉన్నారు. అయినా సరే కోవిడ్ జాగ్రత్తలు తీసుకుంటూ సీనియర్ సూపర్ స్టార్ చిత్రీకరణ పూర్తి చేశారు. ఈ షెడ్యూల్ లో రజినీ తో పాటుగా ప్రధాన తారాగణం పాల్గొనే కీలక సన్నివేశాలు తీసినట్లు తెలుస్తోంది. హీరోయిన్ నయనతార ఇప్పటికే తన పాత్రకు సంబంధించిన షూటింగ్ పూర్తి చేశారు. రజనీకాంత్ ఓ వారం విశ్రాంతి తీసుకుని 'అన్నాతే' సినిమా డబ్బింగ్ కార్యక్రమాలు మొదలు పెట్టనున్నారని సమాచారం. ఇది అయిన కెరీర్ లో వస్తున్న 168వ సినిమా. ఈ చిత్రంలో కీర్తి సురేష్ – మీనా – ఖుష్బు – ప్రకాష్ రాజ్ – జగపతిబాబు తదితరులు ఇతర ప్రధాన పాత్రలు పోషిస్తున్నారు. డి ఇమ్మాన్ సంగీతం సమకూరుస్తున్నారు. దీపావళి కానుకగా 'అణ్ణాత్తే' చిత్రాన్ని ప్రేక్షకుల ముందుకు తీసుకురావడానికి సన్నాహాలు మేకర్స్ సన్నాహాలు చేస్తున్నారు.

## తగ్గేదే లే..! వార్ లో గెలిచి కిడ్స్ తో బన్ని సెలబ్రేషన్!!




చైనా నాటిన విత్తనం కరోనా .. పలు అంతర్జాతీయ జర్నల్స్ దీనికి ప్రూఫ్ లు చూపిస్తున్నాయి. ఇది ప్రపంచ దేశాల్ని ఒణికిస్తోంది. ముఖ్యంగా దాయాది దేశం నుంచి వచ్చిన కరోనా భారతదేశంలో అమాయక ప్రజల జీవితాల్ని అల్లకల్లోలం చేస్తోంది. ఈ వైరస్ తెలుగు రాష్ట్రాల్లోనూ అన్నిచోట్లా విస్తరించింది. ముఖ్యంగా హైదరాబాద్ లో వీధివీధినా ప్రవేశించింది. అక్కడ సామాన్య ప్రజలతో పాటు సెలబ్రిటీల్ని వెంటాడుతోంది. వేలాది కార్మికులు ఆధారపడి జీవిస్తున్న వినోదరంగాన్ని పెద్ద దెబ్బ కొట్టింది. వైరస్ ని తరిమికొట్టాలన్న కసి ప్రజల్లో అంతకంతకు పెరుగుతోంది. ఎవరికి వారు వారియర్స్ లా ధైర్యంగా ఎదుర్కొంటున్నారు. సినీరంగం వరకూ చూస్తే.. ఒక్క మెగా కాంపౌండ్ లోనే ఆరుగురికి సోకింది ఈ వైరస్. మెగాస్టార్ చిరంజీవి– రామ్ చరణ్ –నాగబాబు– కళ్యాణ్ దేవ్– పవన్ కల్యాణ్ ఇప్పటికే ఈ వైరస్ ను ఎదుర్కొని వార్ లో గెలిచారు. ఇప్పుడు స్టైలిష్ స్టార్ అల్లు అర్జున్ కూడా వైరస్ నుంచి సురక్షితంగా బయటపడ్డారు. 15 రోజుల క్వారంటైన్ తర్వాత బన్ని పూర్తిగా కోవిడ్ నుంచి కోలుకున్నారు. అతడు నిర్భంధంలో ఉన్నప్పుడు దోసెలు స్వయంగా వండి తినిపించిన అర్హ ప్రేమను ఎవరూ మర్చిపోలేదు. ఇదిగో ఇలా డాడీ పూర్తిగా కోలుకుని తన గదిలోంచి బయటకు రాగానే తనను హగ్ చేసుకుని కుమారుడు అయాన్.. కుమార్తె అర్హ ఎంతో సెలబ్రేట్ చేసుకున్నారు. వార్ లో గెలిచిన వారియర్ లా బన్ని ఆనందం చూస్తున్నారు కదా.. నిజానికి ఇది ఎందరికో స్ఫూర్తి నిచ్చే వీడియో. దాయాది దేశంపై గెలిచినంత ఆనందం ఆ ముగ్గురిలో కనిపిస్తోంది మరి! నిజానికి కరోనా వల్ల 5–8 శాతం మంది మాత్రమే తీవ్ర ఇబ్బంది పడేది. 92 శాతం మందికి ఎలాంటి సమస్యా లేదు.. కొద్ది పాటి నీరసం ఎదుర్కొని తర్వాత కోలుకుంటున్నారు. బన్నీ మైల్డ్ లక్షణాల నుంచి వెంటనే కోలుకోగలిగారు. ఇక మళ్లీ పుష్ప షూటింగ్ గురించి ఆలోచిస్తారు. సుక్కూ ఇప్పటికే తగ్గేదే లే..! అని బన్నీకి క్లియర్ కట్ గా చెప్పారట. అదీ సంగతి..!

# క్రికెట్ కోచ్ గా మహేష్ ప్రయోగం?

సూపర్ స్టార్ మహేష్ బాబు– అనీల్ రావిపూడి కాంబినేషన్ మరో సినిమాకి సన్నాహకాల్లో ఉన్న సంగతి తెలిసిందే. సర్కార్ వారి పాట– ఎఫ్ –3 చిత్రీకరణలు పూర్తికాగానే ఈ జోడీ సెట్స్ కు వెళ్లనున్నారని గుసగుసలు వినిపిస్తున్నాయి. రఫ్ కాంపిటీషన్ ఉన్నా.. మరోసారి మహేష్ ని లాక్ చేసేందుకు అనీల్ రావిపూడి ఏ ఒక్క అవకాశాన్ని విడిచి పెట్టడం లేదని గుసగుసలు వినిపిస్తున్నాయి. అంతేకాదు.. ఈసారి మహేష్ కోసం అనీల్ ఎంచుకున్న పాత్ర పైనా లీక్స్ అందాయి. సరిలేరులో మహేష్ ని ఆర్మీ ఆఫీసర్ గా చూపించిన అనీల్.. తదుపరి సినిమాలో ఆసక్తికర పాత్రలో చూపిస్తారట. ఇందులో మహేష్ క్రికెట్ కోచ్ గా కనిపించనున్నాడని క్రీడా నేపథ్య చిత్రమిదని సోర్సెస్ చెబుతున్నాయి. క్రికెట్ శిక్షకుడి పాత్ర మహేష్ కి నచ్చిందని లీకులందుతున్నాయి. అలాగే అనీల్ మార్క్ ఎంటర్ టైన్ మెంట్ ఇందులో మిస్ కాకుండా జాగ్రత్త పడుతున్నారట. సరిలేరు నీకెవ్వరు లో మహేష్ ఆర్మీ ఆఫీసర్ అనగానే సీరియస్ యాక్షన్ స్టోరీ అనుకున్నారు. కానీ ఆ తర్వాత బయటకొచ్చిన ప్రచార చిత్రాల్ని బట్టి అనీల్ మార్క్ వినోదాత్మక చిత్రమిదని అర్థమైంది. సంక్రాంతి బరిలో సరిలేరు నీకెవ్వరు బ్లాక్ బస్టర్ వసూళ్లను సాధించింది. అందుకే ఈ జోడీ రిపీటవుతోందనగానే అందరిలో ఆసక్తి నెలకొంది.



అయితే ఈ సినిమాకి సంబంధించి అధికారిక ప్రకటన రావాల్సి ఉంది. ప్రస్తుతం కరోనా సెకెండ్ వేవ్ కారణంగా షూటింగ్ లు అన్ని నిలిచిపోయిన సంగతి తెలిసిందే. సర్కార్ వారి పాటకు మహేష్.. ఎఫ్ 3కి రావిపూడి బ్రేక్ ఇచ్చారు.

## రాధే బ్యూటీకి నోరా డ్యాన్స్ పాఠాలు నేర్పారా?

వరుసగా స్పెషల్ నంబర్లతో పాపులరైన నోరా ఫతేహి.. శిష్యుల జాబితాలో లోఫర్ బ్యూటీ దిశా చేరింది. డ్యాన్స్ ల విషయంలో దిశ పటానీకి నోరా ఫతేహి మాత్రం ఓ టీచర్ లా కినిపిస్తుందిట. దిశా పటానీకి డాన్సుల్లో మెళకువలు తెలిసినా నోరా తనకన్నా గొప్ప డ్యాన్సర్ అని నోరా దగ్గర నుంచి ఎన్నో తెలియని విషయాలు..డాన్స్ మూవ్ మెంట్స్...సిగ్నేచర్ స్టెప్పులు నేర్చుకున్నట్లు దిశా తెలిపింది. ఇద్దరం స్నేహితులం కావొచ్చు..ఒకరి గురించి ఒకరు చెప్పుకోవచ్చు. కానీ నాకు మాత్రం డాన్సు గురూ అంటూ నోరాకి ప్రత్యేకమైన స్థానాన్ని కట్టబెట్టింది దిశా పటానీ. హాట్ హాట్ ఫోజుల్లో సైతం నోరాని అప్పుడప్పుడు అనుకరిస్తానని తెలిపింది. మొత్తానికి సమకాలీకులైనా.. స్నేహితురాలే అయినా నోరాకి దిశా ఇచ్చిన స్థానం మాత్రం గొప్పదే. అయితే ఇద్దరి మధ్య వయసు వ్యత్యాసం మాత్రం నాలుగేళ్లు ఉంది. లోఫర్ సినిమాతో టాలీవుడ్ కు పరిచయమైన దిశా పటాని తర్వాత పూర్తిగా బాలీవుడ్ లో బిజీ అయిన సంగతి తెలిసిందే. లోఫర్ ఫెయిలయ్యాక తెలుగులో సరైన అవకాశాలు రాలేదు. దీంతో అమ్మడు ముంబైలోనే మకాం వేసింది. ఇక నోరా ఫతేహి టెంపర్ లో ఐటమ్ భామగా కనిపించిన సంగతి తెలిసిందే. బాహుబలి మనోహరి పాటతో అద్భుత ఫాలోయింగ్ పెంచుకుంది. కిక్–2– షేర్ తదితర చిత్రాల్లో సైతం ఐటం పాటల్లో నటించింది. బాలీవుడ్ లో ఓ సాకీ సాకీ పాటతో మరింత పాపులారిటీ పెంచుకుంది. దిశా నటించిన రాధే మే 14న రిలీజవుతున్న సంగతి తెలిసిందే. ఈ సందర్భంగా నోరాతో త్రోబ్యాక్ ఫోటోలను దిశా షేర్ చేసింది.



## మెగాస్టార్ తో ఎలాంటి సంచనాలు క్రియేట్ చేస్తాడో..!



మెగాస్టార్ చిరంజీవితో – సెన్సేషనల్ డైరెక్టర్ సందీప్ రెడ్డి వంగా కాంబోలో ఓ మూవీ సెట్ అయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయని గత కొన్ని రోజులుగా వార్తలు వస్తున్నాయి. ఈ క్రమంలో ఇదే కనుక నిజమైతే చిరు తో సందీప్ ఎలాంటి సినిమా తీస్తాడనే దాని గురించి అభిమానులు చర్చించుకుంటున్నారు. 'అర్జున్ రెడ్డి' 'కబీర్ సింగ్' సినిమాలతో దేశవ్యాప్తంగా గుర్తింపు తెచ్చుకున్న సందీప్ వంగా.. ప్రస్తుతం హిందీలో రణ్ బీర్ కపూర్ హీరోగా 'యానిమల్' అనే సినిమా తెరకెక్కిస్తున్నాడు. దీని తర్వాత మెగాస్టార్ తో నే సందీప్ సినిమా ఉంటుందని టాక్ వినిపిస్తోంది. ఇప్పటికే చిరు బాడీ లాంగ్వేజ్ కు తగ్గట్టుగా ఓ కథ రెడీ చేసుకున్న సందీప్.. త్వరలోనే ఆయనకు చెప్పడానికి సిద్ధంగా ఉన్నాడని అంటున్నారు. చిరంజీవి సినిమాల్లోకి రీ ఎంట్రీ ఇచ్చిన తర్వాత తన ఇమేజ్ ని వయసుని దృష్టిలో పెట్టుకొని కమర్షియల్ కథలను.. దానికి తగ్గట్టు పాత్రలను ఎంచుకుంటున్నారు. అయితే యంగ్ డైరెక్టర్ సందీప్ చేసిన రెండు సినిమాలు రా అండ్ రస్టిక్ గా రూపొందాయి. ప్రస్తుతం చేస్తున్న 'యానిమల్' సినిమా కూడా గ్యాంగ్ స్టర్ కథాంశంతో రూపొందే ఓ క్రైమ్ డ్రామా అని తెలుస్తోంది. ఒకవేళ చిరు – సందీప్ వంగా కాంబినేషన్ నిజమే అనుకుంటే సినీ అభిమానులు కచ్చితంగా మరో వైవిధ్యమైన చిత్రాన్ని ఎక్సపెక్ట్ చేస్తారు. దీనికి తగ్గట్టే మెగా ఫ్యాన్స్ కూడా సందీప్ కి మెగాస్టార్ తో వర్క్ చేసే ఛాన్స్ వస్తే మాత్రం సరికొత్త రికార్డ్స్ క్రియేట్ చేయడం ఖాయమని అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. మరి రాబోయే రోజుల్లో వీరి కలయికలో విభిన్నమైన సినిమాని చూసే అవకాశం దక్కుతుందేమో. ఇకపోతే మెగాస్టార్ చిరంజీవి ప్రస్తుతం కొరటాల శివ దర్శకత్వంలో 'ఆచార్య' సినిమా చేస్తున్నాడు. ఇందులో తనయుడు రామ్ చరణ్ తో కలిసి స్క్రీన్ షేర్ చేసుకోబోతున్నాడు. దీని తర్వాత మోహన్ రాజా దర్శకత్వంలో 'లూసిఫర్' తెలుగు రీమేక్ లో నటించనున్నాడు. ఇదే క్రమంలో మెహర్ రమేష్ తో 'వేదళమ్' రీమేక్ చేయనున్నారు. అలానే బాబీ దర్శకత్వంలో ఓ సినిమాకు చిరంజీవి గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు.

# నితిన్ చెక్ ఓటీటీలో క్లిక్కవుతుందా?

యూత్ స్టార్ నితిన్ నటించిన రెండు సినిమాలు ఓటీటీలో స్ట్రీమింగుకి సిద్ధమవుతున్నాయి. రంగ్ దే.. చెక్ సినిమాల రిలీజ్ తేదీలు లాక్ అయ్యాయి. ఇక నితిన్ కథానాయకుడిగా చంద్ర శేఖర్ ఏలేటి తెరకెక్కించిన చెక్ ఫిబ్రవరి 26న విడుదలైంది. మరణశిక్షను ఎదుర్కొంటున్న ఖైదీ ఆదిత్య పాత్రలో నితిన్ నటించారు. చెక్ నిజ సంఘటనల ఆధారంగా రాసుకున్న స్క్రిప్ట్. జైలు శిక్ష సమయంలో చెస్ ఆడిన ఒక అమెరికన్ ఖైదీ కథ అని దర్శకుడు వెల్లడించారు. జైలు నేపథ్యంలో ప్రయోగాత్మక చిత్రమిది. ప్రయోగాలు చేయడంలో.. టెక్నికల్ గా ఉన్నతంగా సినిమాలు తీయడంలో ఏలేటి చాలా అనుభవజ్ఞుడు కాబట్టి ఈ సినిమా చేస్తున్నానని నితిన్ తెలిపారు. ఈ చిత్రంలో రకుల్ ప్రీత్ సింగ్ లాయర్ పాత్రలో నటించగా.. రెండవ కథానాయికగా ప్రియా ప్రకాష్ వారియర్ నటించింది. కల్యాణ్ మాలిక్ సంగీతం సమకూర్చారు. కానీ ఈ సినిమా ప్రేక్షకుల అంచనాల్ని అందుకోవడంలో దారుణంగా విఫలమైంది. నితిన్ కెరీర్ లోనే డిజాస్టర్ గా నిలిచింది. ఇప్పుడు ఈ సినిమాని ఓటీటీలో రిలీజ్ చేస్తున్నారు. మే 14 నుంచి సన్ నెక్ట్స్ లో స్ట్రీమింగ్ కానుంది. థియేటర్లలో ఆదరించలేదు. కనీసం ఓటీటీల్లో అయినా చెక్ హిట్టవుతుందేమో చూడాలి. అలాగే నితిన్ – కీర్తి సురేష్ జంటగా వెంకీ అట్లూరి తెరకెక్కించిన రంగ్ దే పెద్ద తెరపై చక్కని వసూళ్లను




దక్కించుకుంది. ఈ సినిమా మే 21 నుంచి జీ5లో స్ట్రీమింగ్ కానుంది. రంగ్ దే ఓటీటీ ఆదరణ ఎలా ఉండనుందో వేచి చూడాలి. ఇటీవల వైల్డ్ డాగ్.. జాతిరత్నాలు .. ఉప్పెన.. వకీల్ సాబ్ వంటి చిత్రాలు ఓటీటీల్లో విశేష ఆదరణను దక్కించుకున్న సంగతి తెలిసిందే.

## యాప్ లో ఉచిత సినిమాలు చూపిస్తున్న కుర్ర బ్యూటీ

కరోనా లాక్ డౌన్ తమ పొట్ట కొట్టిందని వాపోతున్న నవతరం నటీమణులెందరో. లాక్ డౌన్ లో ఇల్లు కొని అప్పు తీర్చలేక బుక్కయ్యానని శ్రుతిహాసన్ అంత పెద్ద స్టార్ హీరోయినే వాపోయింది. ఇక నేటితరంలో మన్నారా చోప్రా తన కెరీర్ ని పెద్దగా ప్లాన్ చేస్కుంటున్న క్రమంలో కరోనా అన్నిటికీ రెయిన్ చెక్ పెట్టేసిందని పలు ప్రాజెక్టులు పెండింగ్ లో పడిపోయాయని కూడా వాపోయింది. మొదటిసారి లాక్ డౌన్ వల్ల హైదరాబాద్ లో ఓ స్టార్ హోటల్లోనే ఐదారు నెలల పాటు లాక్ అయిపోవాల్సి వచ్చిందని వెల్లడించారు. తన శరీరంలోకి కరోనా ప్రవేశించి దానంతట అదే వెళ్లిపోయిందని అప్పటికి ఇంకా మందులు కూడా రాలేదని చెప్పి షాకిచ్చింది ఈ బ్యూటీ. ప్రస్తుతం సెకండ్ వేవ్ సమయంలో మాత్రం ఎన్నో



జాగ్రత్తలు తీసుకుని కొన్ని ప్రాజెక్టులు పూర్తి చేస్తోంది. వరుసగా సోషల్ మీడియా ఫోటోషూట్లను షేర్ చేస్తూ అభిమానుల్ని పెంచుకుంటున్న మన్నారా.. గత కొంతకాలంగా ప్రముఖ గేమింగ్ యాప్ లు .. లఘు చిత్రాల యాప్ లకు ప్రచారం చేస్తోంది. తాజాగా లూడో గేమ్ సరికొత్త ట్రీట్ తో యాప్ లో అందుబాటులో ఉందని వెల్లడించిన మన్నారా.. తాను నటించిన %––%హాలే దిల్%––% అనే షార్ట్ ఫిలిం ఫలానా యాప్ లో ఉందని ప్రచారం మొదలు పెట్టింది. మరోవైపు ఎవ్వర్ లేటెస్ట్ భంగిమలతో గ్రీన్ టాప్ లో బ్యాక్ లెస్ ఫోజులను షేర్ చేయగా అవి వైరల్ గా మారాయి.




Printed,Published & Owned by: Sajja Dhananjaya Sarath, Printing at :SEHASAI PRINTERS, D. 3-88, CHANRA TEATRE, GOSALA MAIN ROAD PENAMALURU MANDAL, DIST KRISHNA , ANDHRAPRADESH.,Published at H.No. 5+-61-3,Rajendra Nagar,Seetham peta, Visakha patnam-16,Andhrapradesh,India. Editor: Sajja Dhananjaya Sarath. RNI:APTEL/2008/25531,Permitted for posting under concession rates of postage, Postal Registration No. VJ/189/2017-19,Email.editor.prajapalana@gmail.com